ANDHRA PRADESH

LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

CONTENTS

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

OFFICIAL REPORT.

Twenty-first day of the First Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 28th June, 1962.

The House met at Half Past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

POSSESSION OF GOVERNMENT BUILDING BY THE VILLAGE OFFICERS OF DUDI VENKATAPURAM.

181—

*12 Q —*Sri A Ramachandra Reddy (Bhongir)* and *Smt. A Kamala Devi* (Alair) Will the hon Minister for Revenue be pleased to state.

(*a*) whether it is a fact that Sri Guda Gopal Reddy, Village Officer and landlord of Dudi Venkatapuram Aleru Block, Nalgonda district, had taken possession of a Government building in that village one year ago;

(*b*) whether it is also a fact that the Collector of Nalgonda district directed the Tahsildar of Bhuvanagiri to take possession of the said building and hand it over to the Public Works Department;

(*c*) whether the Revenue Divisional Officer Bhuvanagiri, issued orders removing the said Village Officer from the three posts of Pollice Patel, Mali Patel and Patwari for the non-compliance of the above orders by the said Village Officer,

(d) The reason why the said Sri Gopala Reddy is still exercising the powers of the said three posts in spite of the fact that he has been removed from service three months ago , and

(e) the action taken by the District Collector and Deputy Collector, Nalgonda, on the orders of the Chief Minister and the Deputy Chief Minister to take immediate possession of the Government buildings at Dudi Venkatapuram ?

[The Minister for Law and Information deputised the Minister for Revenue and answered the questions]

The Minister for Law and Information (*Sri P. V. Narasimha Rao*) (*a*) and (*b*) The answer is in the affirmative;

(*c*) No.

(*d*) Does not arise;

(*e*) The Revenue Divisional Officer has completed his enquiry and submitted a report to the Collector, and the matter is now pending before the Collector The Collector has promised to dispose it of soon.

(శ్రీ ఎ రామచంద్రారెడ్డి.—1952లో పి. డబ్ల్యు. డి. వారు ఆ బిల్డింగును స్వాధీనపరచుకొని, దానిని మెయిన్‌టెయిన్ చేయడానికి బోలెడు డబ్బు ఖర్చు పెట్టడం జరిగింది. అయితే మంత్రిగారు తమ జవాబులో 'No' అన్నారు. 1952 లో ప్రభుత్వమువారు ఆ బిల్డింగును స్వాధీనపరచుకోవడం వాస్తవమా, కాదా?

(శ్రీ పి వి. నరసింహారావు:—అదే విషయం యిప్పుడు పరిశీలనలోవుంది. ఆర్. డి. ఒ. తన ఎంక్వయిరీ పూర్తి చేసి కలెక్టరుకు ఆర్డర్సు పంపించారు. కలెక్టరు పీలైనంత త్వరలో దానిని డిస్‌పోజ్ ఆఫ్ చేస్తామని టెలిగ్రాం ద్వారా తెలిపారు. వారి డెసిషన్ వచ్చేలోపల ఎవరి స్వాధీనములో వున్నది, ఎవరు మెయిన్‌టెయిన్ చేస్తున్నారు, పి. డబ్ల్యు డి వారి మాట నిజమా, గోపాలరెడ్డి గారి మాట నిజమా అనే విషయాలు ఖచ్చితంగా తీర్పు చెప్పలేము.

(శ్రీ ఎ రామచంద్రారెడ్డి —ఇదివరలో ముఖ్యమంత్రి (శ్రీ సంజీవయ్య గారు, ఉపముఖ్యమంత్రి (శ్రీ కె. వి. రంగారెడ్డిగారు యీ కేసును సమగ్రంగా విచారించి వెంటనే ఆ బిల్డింగును స్వాధీన పరచుకొనవలసిందిగా స్పష్టమైన ఆర్డర్సు యిచ్చారు ఆ విధంగా యిదివరకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తీర్పు యిచ్చినప్పుడు మరల ఆర్. డి ఒ ఎలా ఎంక్వయిరీ జరుపుతారు? జాగీర్ అబాలిషన్ ఆక్టులోని ఏ సెక్షన్ ప్రకారం వారు యీ ఎంక్వయిరీ జరుపుతున్నారు? అసలు మంత్రిగారు దీనికి సంబంధించిన ఫైలు చూసి జవాబు చెబుతున్నారా?

(శ్రీ పి వి. నరసింహారావు —ఒకసారికాదు, చాలాసార్లు చూసిన మీదటనే జవాబు చెబుతున్నాను. గోపాలరెడ్డిగారు ఏమంటున్నారంటే—నేను జాగీర్దార్ యొక్క స్వంత యిల్లు అయిన యీ యింటిని రిజిస్టర్డ్ సేల్‌డీడ్ ద్వారా కొన్నాను దానికి గవర్నమెంటుతో ఏమీ సంబంధంలేదు. దేనిని మేము మెయిన్‌టెయిన్ చేస్తున్నామని పి డబ్ల్యు. డి వారు చెబుతున్నారో అది యీ బిల్డింగు కాదు. కనుక దీనిని రెవిన్యూ అథారిటీస్ చాలా జాగ్రత్తగా పరిశీలించవలసి వుంటుంది. ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు మెరిట్స్‌పై యీ కేసును డిసైడ్ చేయవలసిందిగా వ్రాశారు. దానిపై స్టే ఆర్డర్ యివ్వడం జరిగింది.

They said that on merits the matter may be decided The matter is being enquired into and the R D.O., has completed his enquiry and has submitted a report, and the Collector has sent a telegram on the 28th May, *i e*, just one month back, to the effect that on representation a chance may be given to Srimati Kamala Devi to put forth objection. Final orders will be passed in due course. This is the telegram received from the Collector Nothing can be added to this information at the moment.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —ప్రశ్నలో 'ఉ'కు సమాధానం ఏమిటి? ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు ఆ బిల్డింగును స్వాధీన పరచుకొనమని తీర్పు యిచ్చిన తరువాత...

మిస్టర్ స్పీకర్ —దయచేసి మంత్రిగారు చెప్పింది వినండి వారేమి చెబుతున్నారంటే- మొదట స్టే ఆర్డర్ యిచ్చినమాట వాస్తవమే ఆ కేసుయొక్క మెరిట్స్‌పైన దానిని డిసైడ్ చేయవలసినదని ఫైనల్‌గా ఆర్డర్ యిచ్చారని వారు చెబుతున్నారు. ఇప్పుడు విచారణ జరుగుతున్నది త్వరలో ఆర్డర్స్ పాస్ చేస్తామంటున్నారు.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి —ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు తీర్పు యిచ్చారు. ఆ తరువాత, జాగీరు అబాలిషన్ ఆక్టులోని ఏ సెక్షను క్రింద యిప్పుడు ఆర్. డి. ఒ గారు ఎంక్వయిరీ జరుపుతున్నారని నేను అడుగుతున్నాను

శ్రీ పి. వి. నరసింహారావు —నేను మనవి జేశాను. ముఖ్యమంత్రిగాని, ఉపముఖ్యమంత్రిగారు గాని తీర్పు యివ్వరు, ఆ కేసుయొక్క మెరిట్స్ గమనించి దానిపై తీర్పు యివ్వవలసిందని- వారు పంపించారు, స్టే యిచ్చారు తరువాత, కమలాదేవిగారి పెటిషన్‌పై స్టే అవసరం లేదని మెరిట్స్‌పై దానిని నిర్ణయించవలసినదిగా చెప్పారు. ఇప్పుడు అదే జరుగుతున్నది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) — పి. డబ్ల్యు. డి వారు ఆ బిల్డింగుపై కొంత ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ఆయన పి. డబ్ల్యు డి వారు చెబుతున్న బిల్డింగు యిది కాదంటున్నారు. ప్రభుత్వం పి డబ్ల్యు డి వారిని పిలిపించి అసలు వారు ఖర్చు పెట్టించి యీ బిల్డింగు మీద అవునో, కాదో కనుక్కున్నారా?

శ్రీ పి. వి. నరసింహారావు — అదే పరిశీలనలో వుందని చెబుతున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —ఏ బిల్డింగుపై ఖర్చు పెట్టామనే రికార్డులుకూడా ప్రభుత్వం వద్ద లేవా, ఊరికే బజారులో ఖర్చు పెట్టారా?

మిస్టర్ స్పీకర్:—ఆర్. డి. ఒ విచారణ జరిపారు, దానిపై కలెక్టరు పరిశీలన చేస్తున్నారని వారు చెప్పారు. అది గవర్నమెంటు బిల్డింగు అయినప్పుడు దానినెప్పుడూ గవర్నమెంటువారు పోగొట్టుకోరు. ఆర్. డి ఒ రిపోర్టు అందినదా?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఆర్. డి. ఒ రిపోర్టు యిప్పుడే అందినట్లుగా కలెక్టరుగారు చెప్పారు. కలెక్టరుగారు ఫైనల్ ఆర్డర్సు పాస్ చేస్తారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —ఇందులో రెండు విషయాలున్నాయి. మొదటిది- ఆ భూస్వామి ఆ జాగీర్‌దార్ నుండి ఆ బిల్డింగు కొన్నాడా, లేదా అనేది. కొంటే దాని టైటిల్ డీడ్ వుందా, లేదా అనేది. పి డబ్ల్యు. డి వారు కొంత ఖర్చు పెట్టామంటున్నారు ఆ విధంగా ఖర్చు పెట్టడానికి వారు చెండర్లు పిలిచి వుండాలి. ఆ ప్రకారంగా వారు ఏ బిల్డింగుపై ఖర్చు పెట్టిందీ తెలుసుకుంటే సరిపోతుంది. ఈ రెండు విషయాలపై ఆర్. డి. ఒ విచారణ జరిపారా?

Sri. P V. Narasimha Rao:—The information is with me. Both points concern the same issue, whether the Public Works Department have been incurring expenditure or in the alternative whether the other party has purchased it from a person having the legal title. Both these points will have to be decided together, they cannot be decided separately. That is being done. The Revenue Divisional Officer has also asked the other party to produce the registered document which is said to be in his possession and also produce all evidence to show that it belongs to him by way of purchase He is also asked to prove that the person who is said to have sold the property also had a legal right as otherwise he would not get a legal right. Both these points are being enquired into by the Revenue Divisional Officer. He has completed his enquiry and has submitted his report to the Collector In a few days, the Collector will take a fin l decision.

(శ్రీ) కె. యల్. నరసింహారావు (ఎల్లెందు)—ఆ ఊళ్ళో యీ రెడ్డిగారికి జాగీర్‌దారు ఇల్లు అమ్మిన మాట నిజమే. అయితే జాగీర్‌దార్‌కి ఆ ఊళ్ళో యీ ఒక్క యిల్లే కాదు, యింకా చాలా యిళ్లున్నాయి. జాగీర్ అబాలిషన్ ఆక్టుప్రకారం పరిపాలనకు సంబంధించిన ఆ బిల్డింగు అమ్ముకునే అధికారం జాగీర్‌దార్‌కు లేదు. అతని స్వంత బిల్డింగు అమ్మాడు. ఇప్పుడు ఆ సేల్ డీడ్‌ను ఆధారంగా చేసుకొని దాని నాక్రమించుకొనడానికి ఆ భూస్వామి ప్రయత్నిస్తున్నాడు. దానిని తిరిగి లాక్కొనపలసిన అవసరమున్నది. అందుకు ప్రభుత్వం కృషి చేస్తుందా ?

Sri P. V. Narasimha Rao:—I am glad that the supplementary has itself provided that the matter is camplicated. It is a question of determining which of the houses was actually sold. That is exactly what the Revenue Divisionul Officer is doing.

Jaggery Prices.

182—

* 106 Q.—*Sri P Rajagopal Naidu* [*Put by Sri C. D Naidu*] (Chittor) – Will the hon Minister for Revenue be pleased to state.

(*a*) whether the Government is aware that there is a steep fall in jaggery prices during 1961-62 in the State; and

(*b*) if so, whether the Government is considering to give remission to additional cess on sugarcane for 1961-62 ?

Sri P. V. Narasimha Rao.—

(*a*) Yes, Sir;

(*b*) The answer is in the negative

(శ్రీ) సి. డి. నాయుడు.—రైతులు పండించిన బెల్లాన్ని బస్తీలకు తీసుకెడుతున్నప్పుడు నలువైపులా చెక్‌పోస్టు నేర్పాటుచేసి అనేక నిర్బంధాలను కలుగ జేస్తున్నారు. వాటిని తీసివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

శ్రీ పి. వి. నరసింహారావు:—ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు. దానికి పత్యేక ప్రశ్న వేస్తే జవాబు వస్తుంది.

(శ్రీ) యం వీరరాఘవరావు —సాధారణంగా రైతు చెరకు పంటను బెల్లంగా మార్చే సీజను డిసెంబరునుండి ప్రారంభమవుతుంది. అది ఏప్రిల్ నెలా ఖరువరకు కొనసాగుతుంది అయితే రైతు అమ్ముకునే సమయంలో బెల్లానికి సరియైన ధర వుండడంలేదు అందువలన బెల్లానికి కనీస ధరను నిర్ణయించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—రెమిషన్‌కు సంబంధించి స్పెషల్ అసెస్‌మెంటు ఆక్టులో ఒక ప్రొవిజన్ వుంది. ఒక ప్రాంతములోని ఒక భాగములో ధర చాలా పడిపోయిందని రెమిషన్ యివ్వడం సమంజసం అని ప్రభుత్వం అనుకున్నట్లయితే యివ్వవచ్చును అని వున్నది ఒక జిల్లాను యూనిట్‌గా తీసుకొని ఆ విధంగా నిర్ణయిస్తారు. ఇది చిత్తూరు జిల్లాకు సంబంధించిన ప్రశ్న అయితే చిత్తూరు జిల్లాయొక్క కలెక్టరునుండిగాని, యితర అథారిటీస్‌నుండిగాని ఆ విధమయిన రిపోర్టు రాలేదు. కనుక రూల్సు ప్రకారం రెమిషన్ యిచ్చే ప్రశ్న ఉద్భవించదు.

Sri E Ayyapu Reddy (Midthur) —Will the hon Minister accept the fact that there was a fall or a steep fall; if so, how steep was the fall in the prices?

Sri P V Narasimha Rao :—There was a fall. That there was a fall is accepted by the Government It was rather steep This also was accepted by the Government. Whether the fall was a district-wide fall or whether it amounted to 40 per cent so as to invoke section 4 (2) of the Act is the question The Government are not satisfied that there has been so steep or widespread fall; so the Government has decided that no remission need be given

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం —ఇది స్టేటు అంతటికీ సంబంధించిన ప్రశ్న. ఎంత price కు తగ్గితే రెమిషన్ యిస్తారు?

(శ్రీ) పి. వి. నరసింహారావు:—రూల్సు ఉన్నాయి. ఒక unit తీసుకొని ఆ జిల్లాలో ప్రతి సంవత్సరం ఎంత పండుతుందో వాటి ధరలు చూచి, ఆ ధరలలో ఒక percentage కి తగ్గిపోతే యిస్తాము అన్నారు.

(శ్రీ) తెన్నేటి విశ్వనాధం:—ఆ percentage ఎంత?

(శ్రీ) పి. వి నరసింహారావు:—40 %

(శ్రీ) ఎం. వీరరాఘవరావు —ప్రభుత్వంవారు బెల్లానికి కనీస ధర నిర్ణయించకపోతే రైతు తక్కువ ధర కమ్మి నష్టపోతున్నాడు. కనీస ధరలు నిర్ణయించినట్లయితే రైతులకు ప్రోత్సాహకరంగా వుంటుంది. ఆ విధంగా చేస్తారా?

(శ్రీ) పి. వి. నరసింహారావు —బెల్లం ధరలు నిర్ణయించడంలో యెన్నో చిక్కులున్నాయి. చెరకు ధరకు, బెల్లం ధరకు పోలిక వుండుటలేదు. Market లో artificial scarcity create చేయడమో వ్యాపారస్తులు stocks ఎక్కువగా కొనిపెట్టుకోవడమో జరిగి fluctuations ఎక్కువగా ఉంటున్నాయి. కాబట్టి కనీస ధరలు నిర్ణయించడం యిబ్బందితో కూడినటువంటిది. అప్పుడేమీ

regulation లేదు. గౌ॥ సభ్యులు చెబుతున్నారు కనుక కనీస ధరలు నిర్ణయించడానికి, యీ పరిస్థితులలో, ఆలోచించడానికి అభ్యంతరం లేదు.

Collection of Land Revenue by the Village Officers in the Former Vizianagaram Estate

183—

*134 Q—*Sarvasri B Sreeramamurthy* (*Vijoyanagaram*) and *G Suryanarayana* —Will the hon Minister for Revenue be pleased to state.

(*a*) whether it is fact that the Village Officers in the former Vizianagaram Estate area have been entrusted with the task of collecting the land revenue in their villages for seven years after the abolition of the estate,

(*b*) whether it is also a fact that during the said period, they were not paid the scale of pay due to the Village Officers in the ryotwari areas;

(*c*) what was the scale of pay during the said period paid to these Village Officers and what was the scale of pay of the Village Officers in the ryotwari areas during that period,

(*d*) whether the Government have been requested to pay the arrears of difference of pay to the Village Officers; and

(*e*) what action was finally taken in this regard?

Sri P. V Narasimha Rao.—(*a*) The estate was taken over on 7th September 1949 and the Village Officers have been attending to their duties including collection of land revenue since that date,

(*b*) and (*c*) the Village Officers are being paid ryotwari scales of pay with effect from 1st July 1956. Prior to that date, they were paid the following rates:

Karnam ..	..	Rs. 12 + D.A. of Rs. 5.
Village Munsiff	..	Rs 11 + D.A. of Rs. 3.
Village Servant	..	Rs. 9 + D.A. of Rs. 7.

The ryotwari scales of pay in force during the said period were as shown below, *viz.*,

Karnam ..	..	Rs. 18 + D.A. of Rs. 5.
Village Munsiff	..	Rs. 17 + D.A. of Rs. 3.
Village Servant	..	Rs. 11 + D.A. of Rs. 7.

(*d*) and (*e*) Representations have been received to the effect that the Village Officers of the taken over estate villages should be paid ryotwari scales of pay with effect from the date of taking over of an estate instead of from 1st July 1956. The matter is now engaging the attention of the Government.

(శ్రీ వి. శ్రీరామమూర్తి —State తీసుకుని చాలా సంవత్సరాలు అయినా యింకా ఆలోచనలోనే వుంటోంది. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోడానికి ప్రత్యేకించి ఏమైనా చేస్తుందా?

(శ్రీ) పి. వి. నరసింహారావు :—ఇదివరకొకసారి పరిశీలన జరిగిన తరువాత 1-7-1956 నుంచి రైత్వారీ సేక్‌లు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇప్పుడు మళ్ళీ representations వచ్చాయి కనుక పునఃపరిశీలన జరపాలనుకొన్నాము. అందులో financial implications చాలా వున్నాయి. The financial commitment is rather heavy. They are being examined now and I hope we will reach a decision as soon as possible.

(శ్రీ) బి. (శ్రీ)రామమూర్తి — Financial implications heavy గానే వుంటాయి. సందేహం లేదు అదనంగా యిచ్చే work దృష్ట్యా ఆలోచించి నట్లయితే యివ్వాలని మరుక్షణమే తట్టుతుంది కాబట్టి ప్రభుత్వం అంగీకరిస్తుందా ?

Sri P. V. Narasimha Rao —All the arguments for and against are being examined.

(శ్రీ) యం. పిచ్చయ్య :— ఏ మాసాలలో పూర్తి చేయడానికి అవకాశం వున్నదా ?

Sri P. V. Narasimha Rao :— It is not possible to fix a time-limit, Sir.

IMPLEMENTATION OF THE CONSOLIDATION OF HOLDINGS.

184—

* 182 Q —*Sri P Rajagopal Naidu* [*Put by Sri C. D. Naidu*) : Will the hon Minsiter for Revenue be pleased to state :

(*a*) the number of officers appointed till 31st March 1962, in the Revenue Department for the implementation of the consolidation of holdings ;

(*b*) the taluks selected in the State for consolidation of holdings during 1962-63 ,

(*c*) the number of acres proposed to be consolidated during the period ;

(*d*) whether the cost of consolidation of holdings is to be borne by the peasants ;

(*e*) if so, the cost to be borne per acre ; and

(*f*) whether the cost of consolidation of holdings is being collected from the peasants having only one plot ?

Sri P. V. Narasimha Rao : (*a*) A statement showing the particulars is placed on the Table of the House ,

(*b*) Nirmal, Chinnur, Kamareddy and Siddipet ,

(*c*) 1 50 lakh acres.

(*d*) only a small portion of the cost of consolidation is to be borne by the peasants ;

(*e*) one rupee per acre of land actually exchanged ;

(*f*) No,

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

STATEMENT SHOWING THE PARTICULARS OF STAFF ENGAGED IN CONSOLIDATION WORK DURING 1962-63.

Sl No	Name of the post.	No. of the posts.
	Gazetted	
1.	Director .	1
2	P A. to Director . . .	1
3	Consolidation Officers of the rank of Deputy Collectors.	4
4	Assistant Consolidation Officers of the rank of Tahsildars	6
	Non-Gazetted	
1.	Superintendent . . .	1
2.	Upper Division Clerks . .	10
3.	Steno-typist . .	1
4	Lower Division Clerks	20
5.	Typists	2
6.	Inspectors	22
7.	Consolidators	80
8.	Deputy Consolidators	32
	Class IV.	
1.	Jeep Drivers	7
2.	Peons	48
3.	Watchmen	2
4.	Sweepers	6
5.	Chainmen	24

Sri Ramachandra Rao Despande :— What is the cost that is borne by the peasant ?

Sri P. V. Narasimha Rao — The peasant is not expected to pay more than Re. 1. But the cost of consolidation is expected to be higher although at the moment it has not been worked out meticulously. But it is expected to be much higher than what is being realized from the ryot. The ryot is actually paying Re. 1 which is more or less nominal.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — Consolidation అంటే చిన్న పొలాలుగలవారినికూడ పెద్దవారితో కలిపేస్తారా ?

(శ్రీ) పి. వి. నరసింహారావు.—Consolidation చేయడానికి కొన్ని రూల్సు వున్నాయి. పెద్దవారిని చిన్నవారితో కలపడమో, చిన్నవారిని పెద్దవారితో కలపడమో situation బట్టి వుంటుంది. Geographical position బట్టి చేస్తారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :—చిన్న holdings వున్న వారిని పెద్దవారితో కలిపేస్తే compensation యిస్తారా ? Pro rata భాగం యిస్తారా ?

Sri P. V Narasimha Rao —It is a separate question which does not arise from the question which is before the House. If the hon. Member wants that information, it can be given.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి — Consolidation చాల slow గా జరుగు తోంది ప్రతి సంవత్సరం రెండోమూడో తాలూకాలలో చేస్తున్నారు. ఇది ఎప్పటికి పూర్తి అవుతుందో ప్రభుత్వానికి ఒక స్కీము వున్నదా ? తృతీయ పంచవర్ష ప్రణాళికా, చతుర్థ ప్రణాళికా—ఎప్పటికి ?

మిస్టర్ స్పీకర్ — తృతీయమో, చతుర్థమో—అవన్నీ ఎందుకు ? Unwarranted observations or remarks, I do not like. It is against good taste

Sri P V. Narasimha Rao —No final date-line has been fixed for the completion of this work because in the Andhra area the Act is not yet in force It was introduced to be extended to the Andhra area last year, but because of the dissolution of the Assembly it has lapsed. So, a major portion of the State cannot be covered at the moment until legislation is again brought before the Assembly and passed

EXPERIMENTAL FISH FARMS.

185—

* 148 Q —*Sri P Rajagopal Naidu* [*Put by Sri Ramachandra Rao Desapande*) (Narayankhed)] —Will the hon. Minister for Forests, Fisheries and Animal Husbandry be pleased to state :

(*a*) the number of experimental fish farms in the State ; and

(*b*) the work done by them during 1961-62 ?

The Minister for Forests and Fisheries and Animal Husbandry (*Sri M. Pallam Raju*) :—(*a*) Sixteen.

(*b*) The work done by the fish farms are .

(1) Fish seed stocked in ponds . .	16,23,991.
(2) Fingerlings produced out of the fry ..	1,28,016.
(3) Fish sold . ..	. 24,445 lbe.
(4) Pituitory injections conducted and hatchlings obtained.	4,13,000 hatchlings obtained and 4,840 fingerlings.

(ఎ) 16 (బి) 1623 వేలు distribute చేయడం జరిగింది. 125 వేల fingerlings 24,445 టన్నుల చేప అమ్మడం జరిగింది 413 వేల hafchlings అమ్మడం జరిగింది.

(శ్రీ) సి. డి. నాయుడు .— ఈ స్కీము వలన proportional retu ఎంత ?

(శ్రీ) ఎమ్ పళ్ళంరాజు — Experimental Farm కాబట్టి proportion return అంతగా ఉండదు. About 40% ఉంటుంది.

(శ్రీ) ఎస్ వేమయ్య — పదహారు అక్కడక్కడ పని చేస్తున్నాయి వాటిలో కొన్నింటిని close చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంతవరకు నిజం ?

(శ్రీ) ఎమ్ పళ్ళంరాజు — Close చేయాలని అనుకోవడంలేదు నెల్లూరులోను, కడపలోను, వరంగల్లులోను, కరీంనగర్ లోను, మహబూబ్‌నగర్ లోను కృష్ణాలోను ఒక్కొక్క ఫారం ఉన్నది చిత్తూరులో రెండున్నాయి రాష్ట్రమొత్తంపై పదహారున్నాయి.

(శ్రీ) ఇ అయ్యపరెడ్డి —మంత్రిగారు చదివినదానినిబట్టి కర్నూలులో ఫీడీ లేనట్లు తెలుస్తోంది. Farm locate చేయడానికి ఏవి అవసరం, పెద్ద చెరువులు కావాలా, పారే నదులు కావాలా, కుంటలైనా చాలునా అనే విషయాలు తెలియచేసి ప్రతి జిల్లాకు విస్తరింపచేసే ఏర్పాట్లు చేస్తారా ?

(శ్రీ) ఎమ్. పళ్ళంరాజు — చిన్న కుంటలైనా చాలును. కాని అక్కడ అవకాశాలనుబట్టి అక్కడ దొరికే చేపలను బట్టి fingerlings పెంచడానికి అవకాశం బట్టి perennial water బట్టి నిర్ణయం చేయడం జరిగింది.

(శ్రీ) ఎమ్ పిచ్చయ్య (పాయకరావుపేట) —ఈ ప్రయోగాత్మక శాలలలో ఏ రకం చేపలు లాభసాటిగా ఉన్నాయి.

(శ్రీ) ఎమ్. పళ్ళంరాజు .— హాంకాంగ్ నుంచి బొచ్చు చేప అని ఒకటి వచ్చింది. అది అయిదు మాసాలలోనే చాలా బరువు పెరుగుతుంది.

(శ్రీ) ఇ అయ్యపరెడ్డి — అక్కడ చిక్కే చేపలనుబట్టి ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు అక్కడ చిక్కే చేపలనేకాక చిక్కని చేపలనుకూడా అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయడం లేదా ?

(శ్రీ) ఎమ్. పళ్ళంరాజు — అనేక fingerlings ను తీసుకువచ్చి పెంచి తరువాత రైతాంగానికి అభివృద్ధి చేయడానికి distribute చేయడం జరుగుతోంది.

(శ్రీ) జి. చినవెంకన్న (ఉరవకొండ) — పంచాయితీ సమితులకు సప్లై చేసినవాటిలో ఎక్కువ భాగం చేపలు distribution లోనే చచ్చిపోతున్నాయి చచ్చినవాటికికూడా ఖరీదు కట్టవలసిన అవసరం ఏర్పడుతోంది. చావకుండా distribute చేయడానికి ఆలోచిస్తారా ?

(శ్రీ) ఎమ్ పళ్ళంరాజు .— ప్రయత్నం చేస్తున్నారు. జాగ్రత్తగా వేరే డబ్బాలలోవేసి ice వేసి distribute చేస్తున్నారు. పెంచడంలో నూటికి 40 వరకే బ్రతుకుతాయి అన్నీ బ్రతకవు.

M.L As as Members in Zilla Parishads and Panchayat Samithis

86—

*291 Q.—*Sri S Vemayya (Buchireddipalem)*:—Will the hon. Minister for Planning be pleased to state:

whether there are proposals with the Government now to bring legislation to the effect that the M.L As should not be Members in Zilla Parishads and Panchayat Samithis in the State?

[The Minister for Labour and Transport deputised the Minister for Planning and answered the questions]

The Minister for Labour and Transport (Sri B.V. Gurumurthy) — The question is still under the consideration of Government.

(శ్రీ ఎస్. వేమయ్య.—జిల్లా పరిషత్తు సభ్యులుగా ఉండకూడదని లోచిస్తున్నారా? వాటి చేర్మెన్‌గా ఉండకూడదని ఆలోచిస్తున్నారా?

(శ్రీ బి. వి. గురుమూర్తి —పంచాయతీలలోను టవున్ కమిటీలలోను శాసనసభ్యులు సభ్యులుగా ఉండడానికి నిషేధంలేదు శాసనసభ్యులకు పార్లమెంటు భ్యులకు సమితులలో participate చేయడానికే అధికారం ఇచ్చారు కాని టు అధికారం ఇవ్వలేదు. జిల్లా పరిషత్తులలో మాత్రం full fledged embers గా ఉండవచ్చును. అధ్యక్షులుగా ఉండడానికి కూడా వీలున్నది. న్ని కమిటీలలోను కాన్‌ఫరెన్సులలోను ప్రమిసిఫార్సు చేసారంటే associate embers గా ఉండాలి కాని full fledged member గా ఉండకూడదన్నారు. ప్లేజిలోనే జరిగింది కాని ప్రభుత్వం ఇదమిద్ధమని నిర్ణయం తీసుకోలేదు

(శ్రీ వి. విశ్వేశ్వరరావు —పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు జిల్లా షత్తు చైర్మెనులుగా ఉండడం వలన జిల్లాలలో పరిషత్తుకు సంబంధించిన పనులు టు పడుతున్నాయి కాబట్టి అలాకాకుండా పంచాయతీ సమితినుంచి వచ్చిన ్యులే అధ్యక్షులుగా ఉండేటట్లు బిల్లుతెస్తారా?

Mr. Speaker.—It is still under consideration

Sri B. V. Gurumurthy: -Yes, Sir.

(శ్రీ ఎమ్. వి. రాఘవరావు (పత్తిపాడు).—శాసనసభ్యులు పంచాయతీ మితులలోను జిల్లా పరిషత్తులలోను సభ్యులుగా ఉండరాదని చట్టానికి సవరణ ంచి ఆలోచిస్తున్నారని మంత్రిగారు చెప్పారు శాసనసభ్యులు తమ మోజక వర్గంలోని ప్రజలకు సౌకర్యాలు కలిగించాలంటే సమితులలోను జిల్లా షత్తులలోను full fledged members గా ఉండడం అవసరం. అందువలన ్గాన్ని మార్చకుండా ఉండడం అవసరమని అనుకుంటున్నాను. దానికి ఏమి టారు.

Mr. Speaker.—That is our opinion.

(శ్రీ) ఇ అయ్యపురెడ్డి —శాసనసభ్యులు జిల్లా పరిషత్తు చైర్మనులుగా ఉండే జిల్లాలలోకంటే శాసనసభ్యులు అధ్యక్షులుకాని సమితులలోను పరిషత్తుల లోను కార్యక్రమం చురుకుగా సాగుతోందని ప్రభుత్వానికి ఏమైనా రిపోర్టు వచ్చిందా ?

(శ్రీ) బి వి. గురుమూర్తి —అటువంటి రిపోర్టులేవీరాలేదు. కమిటీ స్టేజిలోను, కాన్‌ఫరెన్సు స్టేజిలోను అనేక సిఫార్సులు చేయబడ్డాయని మనవిచేసాను. ప్రభుత్వం ఎట్టినిర్ణయానికి రాలేదని ప్రభుత్వ పరిశీలనలో మాత్రం ఉన్నదని మనవిచేసాను.

(శ్రీ) జి చినవెంకన్న —వికేంద్రీకరణ అని చెప్పుకుంటున్నాము. శాసన సభ్యులుగా ఇక్కడవుండి చట్టాలు పాస్ చేస్తూ మరల అక్కడ జిల్లా పరిషత్తుల లో అధ్యక్షులుగా వుండి అమలు చేయడం కేంద్రీకరణ అవుతుందో, వికేంద్రీ కరణ అవుతుందో మనవిచేస్తారా ?

(శ్రీ) బి. వి. గురుమూర్తి —కేంద్రీకరణ, వికేంద్రీకరణ అనే విషయం ఇపుడు చర్చకు రానవసరం లేదనుకుంటాను. జిల్లా పరిషత్తుకు associate member గా వుంటూ వారి సలహా సంపత్తి కావాలనడంలో ఒక contradiction ఉంది. ఇవన్నీ కూలంకషంగా చర్చిస్తున్నారని మనవిచేస్తున్నాను

Expenditure Incurred on Nagarjunasagar Project

187—

* 2 Q —*Sri P. Koteswara Rao* (*Potlakakani*) . Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) the total amount of expenditure incurred so far towards the construction of the Nagarjunasagar Project ;

(*b*) whether the two phases of the said construction have been sanctioned by the Central Government ;

(*c*) the amount allotted in the Third Five-Year Plan ; and

(*d*) the estimated extent of the land to which water will be supplied by the end of the Third Five-Year Plan ?

[The Minister for Agriculture deputised the Minister for Irrigation and Power and answered the questions.]

The Minister for Agriculture (*Sri A. Balarami Reddy*) : —

a) Rs. 4,916.15 lakhs (to end of March 1962) ;

(*b*) only the 1st phase of the project has been sanctioned ,

(*c*) Rs. 4,500 00 lakhs ;

(*d*) 7.03 lakh acres including 3.50 lakh acres of Second Crop Wet) under Krishna Delta.

(శ్రీ) పి. కోటేశ్వరరావు —దయచేసి వివరంగా తెలుగులో చెబుతారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —(ఎ) 4916.15 లక్షలు, (బి) మొదటి ఫేజ్ మాత్రం శాంక్షను చేయబడినది, (సి) 4500 లక్షలు, (డి) 7 03 లక్షల ఎకరాలు దీనిలో 3 5 లక్షలు కృష్ణా డెల్టాక్రింద wet crop ఉన్నది.

శ్రీ పి. కోటేశ్వరరావు —రెండవదశ ఎందుకు మంజూరు చేయలేదు.

శ్రీ ఎ బలరామిరెడ్డి —అది పరిశీలనలో ఉన్నది. అంతకంటే దానికి నేను ఏమీ యిప్పుడు చెప్పలేను.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) —ఇప్పుడు మొదటిదశ 91 కోట్లనుంచి 137 కోట్లకు పెరిగిందన్నారు. ఈ పద్ధతిలో ప్రాజెక్టు పూర్తయేది ఎన్నాళ్లకో మంత్రిగారు స్పష్టంగా చెప్పగలుగుతారా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి —కంట్రోలు వస్తువులైన సిమెంటు, యినుము ధరలు జాస్తి కావడంవల్ల రివైజు చేసినారు దానివల్ల కాస్త పెరిగింది.

శ్రీ వి. శ్రీకృష్ణ —మే ఒకటవ తేదీన ఒక ప్రకటన వచ్చింది. సిమెంటు, ఇనుము విషయంలో నాగార్జునసాగరుకు వచ్చిన యిబ్బంది గురించి ప్రభుత్వం పరిశీలిస్తోందని. ఇప్పటికి ఏమయినా పరిశీలన పూర్తయినదా ?

శ్రీ ఎ బలరామిరెడ్డి — అది పరిశీలనలో ఉన్నది. ప్రస్తుతం దానిని గురించి ఎక్కువ చెప్పలేను.

శ్రీ పి కోటేశ్వరరావు —ఇప్పటికి ఏ దశలో ఉందో చెప్పగలుగుతారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి —అది వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటుకి two phases గాని మన గవర్నమెంటుకి ఒకటే phase కనుక ఒకటే phase గా work చేస్తున్నారా, రెండు phases గా work చేస్తున్నారా?

శ్రీ ఎ బలరామిరెడ్డి :—ప్రథమదశే శాంక్షనయిందని మొదటే చెప్పాను కదా.

ESTIMATES FOR RAMIREDDI KALWA AT VEMAVARAM VILLAGE.

188—

*7 Q —*Sri P. Koteswara Rao* —Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether the survey and estimates have been completed for the construction of Ramireddi Kalwa at Vemavaram village, Palnadu taluk, Guntur district ,

(*b*) if so, the estimated expenditure therefor ,

(*c*) when the construction work will be taken up ?

(*d*) when it will be completed , and

(*e*) the acreage of land that will be brought under cultivation?

Sri A Balarami Reddy:—(a) Yes, Sir,

(*b*) the estimated cost of the scheme is about Rs 2 40 lakhs including direct and indirect charges,

(*c*) the construction work will be taken up after the estimate is sanctioned;

(*d*) this does not arise;

(*e*) the proposed ayacut that can be brought under irrigation is about 650 acres.

(శ్రీ పి. కోటేశ్వరరావు —ఎన్నాళ్లలో ప్రారంభం చేస్తారో చెప్పగలరా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఇంకా ఎస్టిమేటు శాంక్షను కాలేదు. పరిశీలనలో ఉన్నది. ఎస్టిమేటు కావాలి, దానికి డబ్బు కావాలి. అది ఎప్పుడు ప్రారంభం చేస్తారో యిప్పుడు చెప్పడానికి వీలులేదు.

(శ్రీ పి. కోటేశ్వరరావు:— దీనికి ఆరు నెలలనాడు ప్రారంభోత్సవం చేశారు. ఎప్పుడు ప్రారంభిస్తారో చెప్పలేమంటున్నారు. కనీసం యిప్పుడు ఏ దశలో ఉందో, ఎంతవరకు పూర్తయినదో చెప్పగలుగుతారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి — మొట్టమొదట 2.4 లక్షలకు ఎస్టిమేటు వేసినారు దానిలో కొన్ని పొరపాట్లున్నాయని వాటిని సవరించడానికి తిరిగి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకి పంపబడినది. వారు పరిశీలన చేస్తున్నారు.

Thotavaripalem Canal Scheme

89—

* 122-G. Q.—*Sri J. L N Chowdary* (*Chirala*) —Will the hon. Minister for Irrigation and Power be pleased to state.

whether the Thotavaripalem Canal Scheme of Guntur district is pending final sanction before the Government, and if so, whether steps will be taken up for execution early before the monsoon sets in?

Sri A Balarami Reddy:—There is a Scheme known as Thotavaripalem Pumping Scheme but not Thotavaripalem Canal Scheme in Guntur district mentioned by the Member. The Thotavaripalem Pumping Scheme has been already sanctioned and completed

(శ్రీ జె ఎల్. ఎన్. చౌదరి —అధ్యక్షా, రెండు సంవత్సరాల క్రితమే పూర్తయినది. కాని pump sets తీసుకురావడానికి ఆలస్యం ఎందుకు జరుగుతోంది?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఈస్కీము క్రింద కాలువలు మాత్రం త్రవ్వడినవి. నిజమే. కాని కుందేరు aqueduct క్రింద ఆయకట్టు అంతా ఉండి, క్కడ పంటకాలవలన్నీ రైతులే త్రవ్వుకుంటారని వాగ్దానం చేసినారు. కాని యిప్పుడు వారు వెనుకకుపోయారు. మరల ఆ కాలువలకు ఎంతకావాలనే స్టిమేటు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఇంకా ఎస్టిమేటు శాంక్షనుచేసి కాలువలు వ్వేలోపల pump sets వచ్చి లాభంలేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ జె ఎల్. ఎన్. చౌదరి —ఆ కాలువలకు స్కీములకు సంబంధం కుండానే పంపుసెట్టులు బిగిస్తే రైతులే బోదెలు వేసుకునే పద్ధతిలో వేయరాలు సాగవుతుంది. వెంటనే బిగించడానికి ఆలోచిస్తారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి —రైతులు ముందుకురాని కారణంచేతనే యిది ఆలస్యం అయినదని మనవిచేస్తున్నాను.

(శ్రీ జె. ఎల్. ఎన్. చౌదరి.—ఇంజన్లు బిగిస్తే వారు సొంతంగా బోరెలు త్రవ్వుకొని వేయి ఎకరాలు సాగుచేసుకొనడానికి అవకాశం ఉన్నది. దానిని గురించి వెంటనే తగుచర్య తీసుకుని పంపుసెట్లు బిగిస్తారా?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి —వెంటనే అవి ఉపయోగపడేటట్లు ఉంటే దానికి తగిన చర్య తీసుకుంటాము.

ELECTRICITY SUB-STATION AT PORUMAMILLA

190—

* 124 Q.—*Sri P Narayana Reddy (Nirmal)*.—Will the hon Minister for Irrigation and Power be pleased to state.

(*a*) whether there is any proposal to construct a Sub-station (Electricity) at Porumamilla, Badvel taluk, Cuddapah district; and

(*b*) if so, when it will be taken up?

Sri A Balarami Reddy —(*a*) Yes, Sir;

(*b*) During the Third Five-Year Plan period

(శ్రీ సిహెచ్ బాలిరెడ్డి (పులివెందల) —కడప జిల్లాలో పులివెందల దగ్గర సబ్ స్టేషన్ కట్టే ఆలోచన ఉన్నదా.

(శ్రీ ఎ బలరామిరెడ్డి —అది వేరే ప్రశ్న వేయమనండి

(శ్రీ పి నారాయణరెడ్డి —అధ్యక్షా, పోరు మామిళ్ళ దగ్గర కట్టబోయే కేంద్రానికి ఎంత ఖర్చవుతుందో తెల విస్తారా?

(శ్రీ ఎ బలరామిరెడ్డి —అది ప్రస్తుతం నేను చెప్పలేను. ఎస్టిమేటు వేస్తారు. ఎస్టిమేటు శాంక్షను కాగానే పని ప్రారంభిస్తారు.

(శ్రీ పి. నారాయణరెడ్డి —సర్వే ఏమయినా పూర్తయినదా?

(శ్రీ ఎ బలరామిరెడ్డి —సర్వే పూర్తవుతూంది.

ESTIMATES FOR THE BREACHED TANK IN PEDDADINNE VILLAGE

191—

*221 Q.—*Sri D Murlidhara Reddy (Alampur)*.— Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(*a*) whether survey has been done and estimates prepared recently to the tank breached thirty-five years ago in the village of Peddadinne of Alampur taluk, Mahabubnagar district ;

(*b*) if so, the estimated amount therefor ;

(*c*) the reasons for not taking up the work ; and

(*d*) when it will be taken up?

Sri A. Balarami Reddy :—(*a*) Yes, Sir

(*b*) About Rs. 1,34,866 00,

(*c*) The Collector's opinion is awaited ;

(*d*) After the estimate is sanctioned.

ELECTRIC POWER SUPPLY TO THE AGRICULTURAL PUMP SETS AT NARAYANKHED VILLAGE.

192—

*327 Q *Sri Ramachandra Rao Deshpande* (Narayanakhed) —Will the hon Minister for Irrigation and Power be pleased to state

The reasons for not extending electric power for agricultural pump sets at Narayankhed village (taluk headquarter) of Medak district, although power for domestic use has been supplied as early as in 1959, and in spite of repeated applications by the agricultural consumers ?

Sir A Balarami Reddy :–The matter relates to the State Electricity Board. As ascertained from them, the reply is as follows

The Department received only three applications out of which one has been sanctioned, and the remaining two applications have been asked to apply after completing the required formalities.

SUGARCANE RESEARCH STATION IN CHITTOOR DISTRICT.

193—

*157 Q —*Sri P Rajagopal Naidu* [*Put by Sri G. Latchanna*] (Sompet) :—Will the hon Minister for Agriculture be pleased to state .

(*a*) whether a sugarcane research station is going to be established in Chittoor district during 1962-63 ; and

(*b*) if so, its location ?

Sri A Balrami Reddy —(*a*) Yes, Sir

(*b*) The question of its location is under the active consideration of Government

SOIL SURVEY UNIT UNDER NAGARJUNASAGAR PROJECT.

194—

*158 Q.—*Sri P Rajagopal Naidu* [Put by Sri Ramachandra Rao Deshpande] –Will the hon. Minister for Agriculture be pleased to state:

(*a*) whether soil survey unit was eastblished under Nagarjunasagar Project ;

(*b*) if so, the work done by the unit during 1961-62 , and

(*c*) whether there is any proposal to start a similar unit under Tungabhadra Project ?

Sri A. Balarami Reddy —(*a*) Yes There are four soil Survey Units working,under N S. P ,

(*b*) During 1961-62 Soil Survey of 3 36 lakhs of acres has been under taken ,

(*c*) Yes. The Proposals are under consideration,

195—

*197 Q —*Sarvasri V Srikrishna and J L N Chowdary*:—Will the hon Minister for Agriculture be pleased to state :

(*a*) whether it has been brought to the notice of the Government that the tobacco purchasers and businessmen are refusing to purchase the Virginia tobacco grown in some parts of Guntur district ;

(*b*) whether the Government are also aware of the fact that famous companies like I L T D and Indian Tobacco Association have declared through hand bills that in future they will not purchase tobacco produced in the said areas ;

(*c*) whether the Government are aware of the reasons for the refusal to purchase the same ; and

(*d*) the action so far taken by the Government thereon ; and

(*e*) the action proposed to be taken in future ?

Sri A Balarami Reddy (*a*) Yes, sir.

(*b*) The Indian Leaf Tobacco Development Company put up notices in the past at their depots warning farmers against growing of F. C V Tobaccos on undesirable soils and paddy lands and rejection of tobacco bundles in which any admixture of undesirable tobacco is discernible. Distribution of hand bills by the above firm in this regard has not, however, come to notice.

(*c*) Yes, sir F C. V. tobacco grown in unsuitable soils will be of poor burning quality and will degrade in colour in storage

(*d*) and (*e*) The ryots are educated to avoid cultivation of F. C V. tobacco in unsuitable soils and the Tobacco Extension staff is giving wide publicity to the disadvantages of producing unwanted tobaccos. Further, as a sequal to the discussions held by the tobacco authorised packers with the Agricultural Marketing Adviser to the Government of India, Nagpur, at the conference of Agmark Packers and Marketing Officers of the State and Central Organisation held at Guntur in August 1961, a committee of action with the Senior Marketing Officer (Grading), Government of India, Guntur, as Chairman has been set up for the purpose of eliminating undersirable tobaccos from productions as well as from marketing. It is expected that there may not be any difficulty in the disposal of the current year's stocks of all grades F. C V. Tobacco if the anticipated orders from foreign countries like United Kingdom, Union of Soviet Socialist Republic, etc., materialise.

శ్రీ వి. శ్రీకృష్ణ.—1960వ సంవత్సరం అక్టోబరులో గుంటూరులో కేంద్ర ఉద్యోగస్థులు, మంత్రులు, రాష్ట్ర ఉద్యోగస్థులు, మంత్రులతో ఒక సెమినార్ జరిగింది. దానిలో మన రెవిన్యూ శాఖ మంత్రిగారు "రైతులు money-lenders యొక్క clutches లో ఉన్నారు cheap rate of interest లో credit యిస్తాం. అలాగే long term agreement బదేశాలతో చేసుకొని కొంతరిలీఫ్ కల్గిస్తాం. Soil Survey Units పెట్టి ఎక్కడ పొగాకు వేస్తే సక్రమంగా పండుతుందని సర్వే

చేయించే ప్రయత్నం చేస్తాం" అని రెవిన్యూ మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెప్పారు ఆ మూడు అంశాలను గురించి ప్రభుత్వం ఎంత వరకు ఆలోచన చేయగలిగిందో చెప్పగలరా ?

(శ్రీ) ఎ బలరామిరెడ్డి —ఈ సంవత్సరం ఏ రకమైన పొగాకుకి కూడా మంచి ధరే వచ్చింది కాబట్టి వాటిని గురించి ఆలోచన ఏమీ లేదు.

(శ్రీ) వి శ్రీ కృష్ణ —ఈ సంవత్సరం వచ్చిన మాట వాస్తవమే, క్రొత్తగా తూర్పు జర్మనీ, హంగరీ, యుగోస్లావియా దేశాలు మార్కెట్టులోకి వచ్చాయి. అది పర్మనెంటు మార్కెట్టుగా ఉంటుందని రిలీఫ్ ఉంటుందని అనుకోడానికి ఆస్కారం లేదు. ఉంటే ఉండవచ్చు, లేక పోతే లేదు. అందుచేత అధికారుల తోను అనధికారులతోను కూడిన హైపవరు కమిటీని వేసి యితర దేశాలలో పెర్మనెంటు మార్కెట్టును పరిశీలింప చేస్తే ఎక్కువ ఉపయోగం ఉంటుంది. ఈ సంవత్సరం ధర వచ్చింది కదా అని complacent గా ఉంటే నష్టపడతాము. ఈ సూచనలను పాటిస్తారా?

(శ్రీ) ఎ బలరామిరెడ్డి.—ఇతరదేశాలలో ప్రచారం కోసం hand bills వేస్తున్నాం. బ్రోచర్సు వేస్తున్నాం. ఇతర దేశాలలో ఎగ్జిబిషన్సు పెట్టి samples పంపించి అక్కడ మన పొగాకు popular కావడానికి ప్రయత్నిస్తున్నాం.

(శ్రీ) ఎన్. వెంకటస్వామి —అక్కడ పండిన పొగాకు పనికిరాదని ప్రభుత్వము వారు అంగీకరించినట్లు తెలుస్తోంది దాని analysis ప్రభుత్వం దగ్గర ఉందా?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి —Analysis లేదు. రంగు storage లో సరిగా లేదని కాల్పు తక్కువగా ఉంటోందనీ యితర దేశాలు అభిప్రాయ పడుతున్నాయి. ఈ సంవత్సరం దానికి డిమాండు వచ్చింది. అంతమాత్రం చేత ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం cultivate చేయండి అని ప్రభుత్వం encourage చేయడానికి వీలులేదు. 37వేల ఎకరాలలో సాగుచేసేవారు. దానిని తగ్గించడానికి ప్రయత్నం చేసినాము. ఈ సంవత్సరం 12 వేల ఎకరాలు తగ్గింది. అంతా discourage చేయాలని ప్రభుత్వ ఉద్దేశ్యం.

(శ్రీ) పి కోటేశ్వరరావు — అధ్యక్షా, ఈ సంవత్సరం కూడా పొగాకు అమ్ముడు పోయింది. కాని పనికి రాని భూములకు రైతులు పెట్టిన ఖర్చులు వచ్చి ఒడ్డున పడ్డారు అంతేకాని మిగులు అనేది ఏమీ లేదు. చాల కాలంనుంచి ఈ భూములలో పండే పొగాకును కంపెనీలు కొంటూనే వచ్చాయి. గత సంవత్సరం నుంచి పనికిరాదని చెబుతూవచ్చారు. ఆ భూములలో ఏమైనా మార్పువచ్చిందేమో వ్యవసాయ శాఖవారి చేత పరిశీలన చేయించి ఆ భూములలో పండే పొగాకు నాణ్యత పెరిగే వైపున ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి —ప్రభుత్వం అప్పుడే పరిశీలన చేసినది, గౌరవ సభ్యులు సూచించినట్లు మార్పుచేయడానికి వీలులేదని ఒక నిర్ణయానికి వచ్చినారు ఇప్పుడు దానిని ప్రత్యేకంగా పునఃపరిశీలన చేయవలసిన అవసరం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీకృష్ణ — అధ్యక్షా, ఈ భూములు సర్వేచేసి ఇవి పనికి రావని రైతులకు advice చేస్తామని చెబుతున్నారు. అంత మాత్రముచేత ప్రభుత్వ బాధ్యత తీరలేదు Conducive to the better extraction of Richer fugus fertilizer content by the plant అని చెప్పి ఆ soil గురించి కొన్ని రిపోర్టులు వున్నవి. Research station రాజమండ్రిలోను, Sub station గుంటూరులోను వున్నవి సక్రమమైన సర్వే లేకుండా ఇటువంటి నిర్ణయాలకువచ్చి రైతులపై వేయవద్దని ప్రచారంచేస్తే ప్రభుత్వముయొక్క బాధ్యత తీరుతుందా ? కాబట్టి దీనిని తిరిగి పరిశీలించడానికి ప్రయత్నము చేస్తారా ?

శ్రీ ఏ. బలరామిరెడ్డి — అక్కడ research station వున్నది. వారు పరిశీలన చేస్తూనేవున్నారు. కాని grade మార్చేదానికి సాధ్యము కావడములేదనిప ఇదివరకే మనవిచేశాను

SUGARCANE UTILISED IN SEETHANAGARAM SUGAR FACTORY

196—

*255 Q —*Sri P. Gunnayya :(Kotturu)*. Will the hon Minister for Agriculture be pleased to state :

(*a*) the quantity (in tons) of sugarcane being utilised in the Seethanagaram Sugar Factory in Srikakulam district ,

(*b*) the number of villges in Parvathipuram taluk in which the ryots had produced sugarcane depending on the said sugar factory during 1961 and the acreage in which they grew it ;

(*c*) the quantity of sugarcane (in tons) that Seethanagaram Sugar Factory purchased by the end of April 1962 , and

(*d*) the quantity of sugarcane that would be left out with the ryots ?

Sri A. Balarami Reddy —(*a*) A quantity of 47,557 tons of sugarcane was purchased by the Seethanagaram Sugar Factory upto the end of April, 1962 and a further quantity of 856 tons is available for crushing in the factory. Thus, a total quantity of 48,413 tons of cane would be utilised in the factory.

(*b*) 29 villages and 1094 acres respectively

(*c*) 45,557 tons.

(*d*) The factory is still continuing its crushing operations and is likely to crush the extire Cane available in the factory zone

(ఎ) 47,557 టన్నులు సీతానగరం షుగర్ ఫ్యాక్టరీలో ఏప్రిల్ 1962 వరకు కొనడం జరిగింది. 856 టన్నులు ఇంకా crush చేయవలసినది వుండి పోయినది. అందువల్ల 48,413 టన్నులు చెరుకును ఫ్యాక్టరీ crush చేసినదని చెప్పవచ్చు

(బి) 29 గ్రామాలు అక్కడ వున్నవి. 1094 ఎకరాలలో చెరుకు సాగు అవుతోంది.

(సి) 45,557 టన్నులు.

(డ) దీనిపైన సీలింగు ఏదీ లేదు అందువల్ల అది crush చేస్తూనేవుంది. అక్కడ పండించిన చెరుకు నిలబడి పోతుందనే భయం ఎవ్వరూ పడనక్కరలేదు. ఈ పాటికి అది crush చేసే వుంటుందని నా అభిప్రాయం ఎందుకంటే ఇది 2 నెలలముందు సేకరించిన information .

(శ్రీ పి. గున్నయ్య — అధ్యక్షా, మంత్రిగారుచెప్పినట్లు చెరుకును అంతా ఆ ఫ్యాక్టరీ crush చేసినది కాని రైతులు చాల నష్టపోయారు ఈ ఏడాది టన్ను చెరుకు అవడానికి బదులు పావుటన్ను చెరుకు అయినది. ఒక్కొక్క రైతు ఇంత చెరుకు వేయాలి అనే బిల్లును తీసుకొని రావాలనే పరిశీలన ఇదివరకు జరిగినది ఆ ఫ్యాక్టరీ ఎంత చెరుకును crush చేస్తుందో అంతచెరుకునే పండించాలని ఒక నిర్దిష్టమైన చట్టాన్ని ప్రభుత్వమువారు ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి — అధ్యక్షా, దీనిలో రెండు భాగాలు. ఫ్యాక్టరీ చిన్నదయినందువల్ల ఎక్కువ కాలము crush చేయబడింది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ సంవత్సరంయొక్క అనుభవాన్నిబట్టి దానిని రైతులు మార్చుకొంటే బాగుంటుంది ప్రభుత్వము చేయాలంటే దానికి వేరే సిబ్బంది, ఖర్చులు మొదలైన చిక్కులన్నీ వున్నవి. అక్కడున్న గౌరవసభ్యులు అక్కడి రైతులందరికి చెప్పి ఆ పంటను తగ్గించవలసినదిగా కోరుతున్నాను.

(శ్రీ పి. గున్నయ్య — అధ్యక్షా, అక్కడ సీతారామ ప్రాజెక్టు కట్టారు. నీరు బాగా వస్తోంది. ఒక్కొక్క రైతు 100 ఎకరాలలో చెరుకు వేస్తున్నాడు. కొంతమంది కొద్దిగానే వేస్తున్నారు కొద్దిగా వేసేవారికి సరియైన సౌకర్యం జరగడములేదు. కాబట్టి ఆ ఫ్యాక్టరీ ఎంత crush చేయగలదో అంత చెరుకునే వేయాలని Agricultural Department ద్వారాగాని, సమితుల ద్వారాగాని ప్రచారము జరిపించి, ఒక చట్టము ఏర్పాటు చేసినట్లయితే రైతులకు ఏలాంటి నష్టము కలుగదని మనవిచేస్తున్నాను. ఆ విధముగా చేస్తారా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి — ప్రచారము చేయడానికి గవర్నమెంటుకు ఆక్షేపణలేదు. Agricultural Department వారు పోయిచెబుతారు. కాని చట్టము చేసేదానికి సాధ్యము కాదని మనవిచేస్తున్నాను.

(శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు చట్టము చేయడములో కొన్ని ఇబ్బందులు వుండవచ్చు. రైతులు 1, 2 సంవత్సరాలు నష్టపోయిన తరువాత ఆ పైరును మాని, వారికి లాభదాయకమైన పైరులను వేసుకోడానికి తయారు కావచ్చు. ప్రతి గ్రామములోవున్న చిన్న రైతులు, పెద్ద రైతులు అందరికి వారి దామాషాను బట్టి permits issue చేసినట్లయితే ఈ చిక్కులు తీరుతాయనే విషయము ప్రభుత్వము గమనించినదా ?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి —అలాంటిది ఆలోచించే దానికి ప్రభుత్వానికి ఆక్షేపణలేదు.

(శ్రీ) కె. యల్. నరసింహారావు —ఇతర ఫ్యాక్టరీల లాగ 4,5 సంవత్సరాల అయివేజు తీసుకొని వారే చెరుకునుకొట్టే ఏర్పాటుచేస్తే బాగుంటుందేమో ఆలోచిస్తారా ?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి —సభ్యులు సైజాము ఘగర్ ఫ్యాక్టరీలో జరుగు తున్న పద్ధతి చెపుతున్నారు ఆ పద్ధతి ఇక్కడకూడ పెడితే మంచిది. దానివల్ల రైతులకు లాభమువుంటుంది. ఆ ప్రయత్నము చేస్తామని మనవి చేస్తున్నాను.

SUGARCANE CESS COLLECTED FROM EACH SUGAR FACTORY IN VISAKHAPATNAM DISTRICT.

197—

*339 Q —*Sri P V Ramana (KondaKarla)* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(*a*) the total sugarcane cess collected from each sugar factory in Visakhapatnam district from 1959 to 1962 up-to-date ; and

(*b*) the total amount sanctioned for the development of roads in each factory area for 1959-60, 1960-61 and 1961-62 from the Sugarcane cess Fund ?

Sri A Balarami Reddy : (*a*) and (*b*) The answer is placed on the Table of the House

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

S No.	Name of the factory	Total cess collected from 1959-62 (upto 26-5-1962)	Remarks.
(1)	(2)	(3)	(4)
		Rs	
1	(*i*) Messrs. V S R. Limited, Thumpala	1,16,580	The factory of Messrs V. S. R Limited, Thumpala a private management, was purchased by the Anakapalli Co-operative Agricultural & Industrial Society Limited, Anakapplli, during 1959-60.
	(*ii*) The Anakapalli Cooperative Agricultural and Industrial Society Limited, Anakapalli.	1,98,153	
2.	The Etikoppaka Co-operative, Agricultural and Industrial Society Limited, Etikoppaka	8,44,032	

(*b*) There is no such separate fund as the sugarcane cess fund as all the amounts collected by way of cess from sugar factories are credited to the general revenues of the State. Amounts are sanctioned

from the general revenues of the State for the development of roads in the sugar factory areas. The particulars of amounts sanctioned for the development of roads are furnished below

Name of the factory area.	Amounts sanctioned for the development of roads.		Remarks.
	1959-60	1960-61	
	Rs	Rs.	
1. Anakapalli Co-operative Agricultural Industrial Society Limited, area.	2,01,392	1,51,638	Separate flugres in respect of the two factory areas are not readily available Hence total for the two factory areas is furnished
2 Etikoppaka Co-operative Agricultural and Industrial Society Limitd, area			

Factorywise figures in respect of the amounts spent for the development of roads during 1961-62 are not available. A total sum of Rs. 47,049 00 has however, been spent during 1961-62, towards development of roads in the sugarfactory areas of Visakhapatnam District.

(శ్రీ) పి. వి రమణ:—దానిని జనరల్ రెవిన్యూ పద్దులో కలుపకుండా ప్రత్యేకమైన పద్దు క్రింద ఆ ఫండ్‌ను వుంచటానికి ఆలోచిస్తారా?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి —1958–59 సంవత్సరానికి ముందు ప్రత్యేక పద్దుగా వుండేది. ఆ తరువాత దానిని జనరల్ రెవిన్యూలో కలపటం జరిగింది. ఇప్పుడు మళ్లీ తిరిగి ప్రత్యేకించాలనే ఆలోచనలేదు.

(శ్రీ) కె గోవిందరావు (అనకాపల్లి) —ఎడ్యుకేషనల్ సెస్ మొదలైనవి కొన్ని ప్రత్యేక కారణాలవల్ల వసూలుచేసి ఎలాగైతే ప్రత్యేకంగా వుంచుతున్నారో ఆలాగే షుగర్ కేన్ డెవలప్‌మెంట్ కోసం వసూలు చేస్తున్న సెస్‌ను దానికోసమే ఖర్చు పెట్టాలనే పద్ధతిని తీసివేసి జనరల్ రెవెన్యూలో కలుపవలసిన అవసరం ఏమి కల్గింది?

(శ్రీ) ఎ. బలరామిరెడ్డి:—1958–59 కి పూర్వం గౌరవ సభ్యులు చెప్పినట్లు వుండేది. కాని ఇది మంచిదని ఈ విధంగా మార్చటం జరిగింది. ఇక తిరిగి వెనుకటి పద్ధతికి తీసుకు వెళ్లాలనే ఆలోచనలేదు.

(శ్రీ) జి. లచ్చన్న:—క్రిందటి సంవత్సరం ఎసంబ్లీలో ప్రశ్న అడిగినప్పుడు చెఅకు ఉత్పత్తి దారులకు, రైతుల అభివృద్ధికి, రోడ్ల అభివృద్ధికి ఆ డబ్బును వినియోగిస్తామని అప్పటి అగ్రికల్చర్ మినిష్టర్‌గారు మీమీ ఇచ్చినట్లు నాకు జ్ఞాపకం. ఇప్పుడు దానిని పునరాలోచిస్తారా? ఆ విధంగా పునరాలోచించటానికి అభ్యంతరం ఏమి వుంటుంది?

(శ్రీ ఎ. బలరామిరెడ్డి.—పునరాలోచన అవసరం లేదనుకొంటున్నాను. ఆ ప్రాంతంలోని రోడ్ల అభివృద్ధికి, రైతుల అభివృద్ధికి ప్రభుత్వము ఇప్పుడు ఖర్చు పెడుతూ నే వున్నది. ఈ సంవత్సరం కూడా ఖర్చు పెడుతున్నది

(శ్రీ కె. గోవిందరావు —విశాఖపట్టణం జిల్లాలో మొత్తం వసూలు చేసిన ఘగర్ కేన్ సెస్ 11,00,000 రూపాయలు అయితే దానిలో ఎలాట్ చేసింది 3 లక్షలు అయితే ఖర్చు అయింది 47 వేల రూపాయలు మాత్రమే, అని సమాధానంలో వుంది కనుక తక్కువ ఖర్చు అవుతున్నదని కన్పిస్తున్నది అందుచేత దీనిని తప్పకుండా ప్రత్యేకించవలసిన అవసరం వుంది కనుక దానిని తిరిగి పరిశీలన చేయిస్తారా ?

(శ్రీ ఎ. ఒలరామిరెడ్డి —ఒక్క సంవత్సరములో ఖర్చు పెట్టింది 47 వేల రూపాయలు. మిగిలినది ఖర్చు పెట్టబడుతుంది.

IMPLEMENTATION OF THE AGRICULTURAL LABOUR MINIMUM WAGES ACT, 198—

*425 Q —*Sri G Rama Rao* :—(*Gudivada*) Will the hon Minister for Labour and Transport be pleased to state ·

(*a*) the number of villages in each district in which the Agricultural Labour Minimum Wages Act is being implemented , and

(*b*) the methods adopted by Government to implement the Act ?

Sri B V Gurumurthy —(*a*) The Government in their Order No 1685 Home, dated 26th August, 1961 fixed minimum rates of wages in res-, pect of the entire State

(*b*) The Officers of the Revenue Department have been notified as Inspectors under the Act A proposal to entrust the implementation of the Act to the Municipal Boards and Panchayat Samithies, in areas falling under their jurisdiction, is under examination of Government.

(శ్రీ జి. రామారావు —ఇతర చట్టాలను అమలు పరచటానికి ప్రత్యేక సిబ్బంది వున్నప్పుడే ఈ చట్టాన్ని కూడా అమలు పరచటానికి ప్రత్యేక సిబ్బందిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందా ?

(శ్రీ బి వి. గురుమూర్తి —రెవెన్యూ డిపార్టుమెంటు అధికారులు దీనిని అమలు పెట్టాలని ఒక నోటిఫికేషన్ జారీ అయినది. రెవిన్యూ డిపార్టుమెంటు వారు డిప్యూటీ కలెక్టరు అధికారిగా ప్రతిజిల్లాకు వుండాలని, వారి క్రింద నాన్ గెజిటెడ్ స్టాఫ్ వుండాలని, చప్రాసీలు వుండాలని సూచిస్తే ప్రభుత్వానికి ఈ మెషినరీని క్రియేట్ చేయాలంటే ఎక్కువ ఖర్చు అవుతుందనే ఆలోచన వుంది. అందువల్ల మునిసిపల్ బాడీస్‌కు, పంచాయితీ సమితులకు ఈ అధికారం ఇవ్వాలని, వారి ద్వారా అమలులో పెట్టించాలనే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో వుంది. ప్లానింగ్ డిపార్టుమెంటు, మునిసిపల్ అథారిటీస్, పంచాయితీ రాజ్ కమీషనర్ లతో సమాలోచనలు జరిపిన తరువాత ఒక నిర్ణయానికి రావటానికి అవకాశం వుంటుంది. ఇంతవరకు ఎటువంటి నిర్ణయము తీసుకొనలేదు.

(శ్రీ) టి. నాగిరెడ్డి (పుట్లూర్) —ఈ మినిమమ్ వేజ్‌స్ అమలు జరుగు తున్నాయా లేదా అనేది ప్రభుత్వానికి ఎవరు రిపోర్టు పంపుతారు? అమలు జరుపకపోతే జరిపించే బాధ్యత ఎవరిది?

(శ్రీ) బి. వి. గురుమూర్తి:—ఇంతవరకూ అమలు జరుపలేదు. ఏ మిషనరీ ద్వారా జరిపించాలనే స్టేజ్‌లోనే ఈ విషయం వుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) జి. రామారావు:—ఈ చట్టంలో పొందుపరచబడిన కనీస వేతనాలు ప్రస్తుతం అమలులో వున్న వాటికంటె అధ్వాన్నంగా వున్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసా?

(శ్రీ) బి. వి. గురుమూర్తి:—ప్రత్యేకంగా ప్రశ్న వేస్తే చెబుతాను. పస్తుతం ఆ భోగట్టా నా వద్దలేదు

EMPLOYMENT EXCHANGE FOR THE HANDICAPPED

199—

*628 Q —*Sri P. Rajagopal Naidu [Put by Sri Ramachandra Rao Desapande]*:—Will the hon Minister for Labour and Transport be pleased to state :

(*a*) whether an Employment Exchange for handicapped was established by the Government ;

(*b*) if so, where and when ; and

(*c*) the number of registrations for placements made by the handicapped during 1961-62 ?

Sri B V. Gurumurty:—(*a*) No, Sir.

(*b*) & (*c*) Do not arise

(శ్రీ) జి. లచ్చన్న —ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదా?

(శ్రీ) బి. వి. గురుమూర్తి - కేంద్రప్రభుత్వం వారు ఈమధ్యనే మనకువ్రాశారు. ప్రత్యేకమైన ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజ్ వికలాంగులకొరకు అయ్యే మొత్తం ఖర్చు మేము భరిస్తూ ఇస్తాము, మీరు ప్రపోజల్స్ పంపించండి అని ఈ ప్రభుత్వాన్ని అడిగారు. డిపార్టుమెంటు ఈ మధ్యనే proposals పంపింది. ఇంకా ఏమీ నిర్ణయం కాలేదని మనవి చేస్తున్నాను

(శ్రీ) ఉప్పలమల్యూర్ (సూర్యాపేట) —ఎక్కడ నిర్మించాలని ప్రపోజల్స్ పంపించారు?

(శ్రీ) బి. వి. గురుమూర్తి:—హైదరాబాదులో

(శ్రీ) జి. లచ్చన్న.—హైదరాబాదులో పెట్టే దానిలో మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న వికలాంగులందరిని వుంచాలనా లేక ఎక్స్‌పెరిమెంటల్‌గా కొందరిని పెట్టాలనా?

(శ్రీ) బి. వి. గురుమూర్తి:—పూర్తి డిటైల్స్ లేవు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —పెట్టది పెట్టేలోపున ఇప్పుడు వున్న దానినే అందరికీ ఉపయోగపడేటట్లుగా ఆలోచిస్తారా?

(శ్రీ) బి వి గురుమూర్తి —ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

INTEGRATION OF SHOPS AND ESTABLISHMENT ACT

200—

*791 Q —*Sarvasri Vavilala Gopala Krishnayya and G C Kondaiah*: Will the hon Minister for Labour and Transport be pleased to state—

(*a*) at what stage the integration of the Shops and Establishment Act stands, and

(*b*) whether it will be introduced in the next meeting of the Assembly ?

Sri B V Gurumurthy (*a*) It is under the scrutiny of the Labour Department

(*b*) Every effort is being made to introduce the Bill int his Session itself, if possible

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — 'If possible' అనటంతో మొదటి దానికి ఫలితం పోయింది ఒకసారి బిల్లు సర్క్యులేట్ చేశారు తిరిగి ఎందుకు వెనక్కు తీసుకొన్నారో తెలియదు. అసలు వస్తుందా, రాదా?

(శ్రీ) బి. వి. గురుమూర్తి —ఈ శాసనాన్ని సమన్వయపరచి మళ్లీ ప్రవేశ పెట్టాలనే ఉద్దేశ్యంలో ప్రభుత్వం వున్నది లా డిపార్టుమెంటువారు క్లాజులకు పెట్టిన ఎమెండ్ మెంట్స్ ఒరిజినల్ క్లాజుల కంటె ఎక్కువ సంఖ్యలో వున్నాయి, అదే విధంగా ప్రవేశపెడితే అతుకుల బొంతగా తయారవుతుంది కనుక మేము కన్సాలిడేట్ బిల్లు తయారు చేసి ఇస్తాము, కొత్త శాసనం రూపొందిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు ప్రభుత్వం ఆ సలహాను ఒప్పుకొన్నది. లా డిపార్టుమెంటు అన్ని aspects దృష్టిలో పెట్టుకొని సాఫీగా, చక్కగా వుండే బిల్లును తయారు చేస్తున్నారు దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా concurrence తీసుకొని స్పీకర్ అనుమతితో ఇదే సమావేశంలో ప్రవేశ పెట్టటానికి ప్రయత్నిస్తాము

(శ్రీ) తెన్నేటి విశ్వనాథం.—పాపులలో వుండే గుమాస్తాలకు వీక్లీ హాలిడె ఇవ్వాలి. గుమాస్తాలు లేకపోతే అక్కరలేదని ఒక నిబంధన చేశారు. దీనివల్ల ఒక్క గుమాస్తాయే వున్న పాపులలో అనేక మందిని తీసివేయడం తటస్థిస్తున్నది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? అటువంటి ఇబ్బందిని తొలగించటానికి త్వరగా బిల్లు తీసుకువస్తారా?

(శ్రీ) బి వి. గురుమూర్తి.—గుమాస్తాలు లేని పాపులకు ఇది వర్తించదన్నారు. ఆ శాసనం అమలు పరిస్తే గుమాస్తాలకు ఎక్కువ జీతాలు ఇవ్వవలసి వస్తుంది. వారిని తీసివేస్తే గుమాస్తాలకు యాక్టులో వున్న ప్రకారం గ్రాట్యుయిటి, ఇంకా ఇతర ఫెసిలిటీస్ కలుగ చేయాలి. అది far fetched argument అని మనవి చేస్తున్నాను ఆ బిల్లును తొందరలో ప్రవేశ పెట్టటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం — నేనేమి argument చేయలేదు. జరుగు తున్నటువంటిది తమ దృష్టికి తీసుకొని వచ్చాను Weekly holidays ఎగవేయ డానికని ఒక ఉన్ని పాపులోను, ఎన్నోచోట్ల ఆ గుమాస్తాను తీసి పారేస్తున్నారు. వాళ్లు shops ఏమో run చేసుకొంటున్నారు. అందుచేత unfair trade practices (వాణిజ్యంలో దుష్టప్రమాణాలు) కూడా పెరిగిపోతున్నాయి. కాబట్టి అది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను అది కొంచెము గమనిస్తారా అని అడగుతున్నాను.

శ్రీ బి. వి. గురుమూర్తి —ప్రత్యేక ప్రశ్న వేస్తే దానికి కావలసినటు వంటి సమాచారం సేకరించి చెపుతాను.

BUSINESS OF THE HOUSE

శ్రీ ఎ రామచంద్రారెడ్డి (భువనగిరి) —అధ్యక్షా, నేనొక ముఖ్య మైన విషయాన్ని తమదృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు బడ్జెట్‌పైన general discussion కు అయిదు రోజులు కేటాయించారు. నిన్న, మొన్న ఈ వైపున, ఆ వైపున ఉన్నటువంటి గౌరవసభ్యులు, ప్రభుత్వములోని వివిధ departments కు సంబందించి, వాటిలోఉన్న లోపాలు గురించి, corruption గురించి చాలా గాటుగా విమర్శలు చేశారు అలాంటప్పుడు cabinet లో ఉండేటటువంటి ప్రతి మంత్రి ఆ విమర్శలను విని ఆయా శాఖలలోఉన్న లోపాలను సవరించ డానికి తోడ్పడవలసిన అవసరం ఉన్నది కాని ఈ session లో మంత్రులు సరిగా ఇక్కడ ఉండడం లేదు ముఖ్యంగా ప్రధానమైన port folios అయిన రివెన్యూకు Planning కు P W D. కి సంబంధించిన మంత్రులు ఈ నాడు ఇక్కడ లేకపోవడం చాలా విచారకరము నిన్న, మొన్న కూడా వారు ఏదో వస్తున్నారు, పోతున్నారు గాని ఇక్కడ ఉండి ఉపన్యాసాలు వినడం లేదు హైదరాబాదు అసెంబ్లీలో మంత్రులు ఇక్కడ ఉండి సభ్యులు చెప్పేటటువంటిది సావధానముగా వినేటటువంటి సాంప్రదాయము ఉండేది. కనీసం genera discussion జరిగినపుడైనా మంత్రులు సభలో ఉండాలి. కనుక అధ్యక్షులవారు మంత్రివర్గానికి ఆ విధంగా సలహా ఇస్తారని ఆశిస్తున్నాను మంత్రులెవరైన urgent పనిమీద బయటికి వెళ్లవలసివస్తే, తమకు చెప్పి తమ permission తో వెళ్లితే బాగుంటుంది ఆ లాంటి సలహా అధ్యక్షులవారు మంత్రివర్గానికి ఇవ్వా లని కోరుతున్నాను.

Mr Speaker — I expect not only every Minister but every Member of this House to realise their responsibilities I am sure that they will realise their responsibilities.

ANNOUNCEMENT

RE GARDING ELECTION OF THE DEPEUTY SEPEAKER

Mr Speaker I am to announce to the House that under Rule 8 of the Andhra Pradesh Legislative Assemby Rules the election of the Deputy Speaker will be held on 7th July, 1962

The nomination paper for the lection of the Deputy Speaker shall be delivered to the Secretary before 12 noon on 6th July, 1962 and such paper shall be delivered to the Secretary *in person* either by the prodoser or the seconder or the candidate nominated.

PAPERS LAID ON THE TABLE OFTHEHOUSE

RULES MADE UNDER THE PREVENTION OF FOOD ADULTURATION ACT, 1954

1 *The Minister for Medical and Health (Sri S R. Y Sivarama Prasad)*—I beg to lay on the Table a copy of the Rules made under section 24 of the Prevention of Food Adulteration Act, 1954 (Central Act 37 of 1954)

Mr. Speaker — Papers laid on the Table,

NOTIFICATIONS ISSUED UNDER THE ANDHRA PRADESH (ANDHRA AREA) MOTOR VEHICLES TAXATION ACT, 9131

G O. Ms. No 746, Home (Tr.-II) Department, dated 16th April 1962-

2 *The Minister for Labour and Transport (Sri B V Gurumurthy)* I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued with G O Ms No 647, Home (Tr II) Department, dated 16th April 1962 and published in Part I of the *Andhra Pradesh Gazette*, at page 1154, dated 3rd May 1962.

Mr. Speaker '— Papers laid on the Table '

G. O Ms. No. 747 Home (Tr II) Department, dated 16th April 1962

3. *Sri B. V Gurumurthy* '—I beg to lay on the Table under sub-section (2) of section 11 of the Andhra Pradesh (Andhra Area) Motor Vehicles Taxation Act, 1931 (Act III of 1931) a copy of the Notification issued with G.O Ms No 747, Home (Tr II) Department, dated 16th April 1962 under section 11 (1) of the said Act and published at page 1154 of Part I of the *Andhra Pradesh Gazette*, dated 3rd May 1962

Mr. Speaker.—Papers laid on the Table.

GENERAL DISCUSSION ON THE ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR 1962-63

(Sri K Punnaiah in the Chair)

*(శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాదుగుల) —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు తాము ఇచ్చినటువంటి ఉపన్యాసములో మొదట్లోనె, "As usual the Budget has been framed against the background of economic situation" అని వ్రాశారు, తరువాత మూడవ paragraph లో economic situation యొక్క వివరము కూడా చెప్పారు— 'There was a fall in acreage as well as in production in almost all the principal agricultural commodities'' అని ఏ రాష్ట్రానికైనా economy యొక్క backbone అంతా agriculture. మిగిలినటువంటి prosperity అంతా agriculture చుట్టూనె వృద్ధి పొందుతుంది. అయితే మనకు "There was a fall in acreage as well as in production in almost all the principal agricultural commodities" అనేది ఉన్నప్పటికికూడా and revenue మాత్రం 1960-61 వ సంవత్సరంలో 9 కోట్లు 30 లక్షలు

ఉన్నట్లయితే, ఇప్పుడు revised estimation లో మాత్రం 11 కోట్ల, 35 లక్షలు అని వ్రాసి ఉన్నది. అందుచేత agricultural commodities అన్నిటిలో కూడా fall in acreage అయినప్పటికి కూడా, పంట తగ్గిపోయినప్పటికిని అది తగ్గే కొద్దీ పన్నులు మాత్రం అధికం చేయాలనే టటువంటిది ప్రధానమైనటువంటి feature గా కనిపిస్తున్నది. ఇదేగాక, మనయొక్క situation ఇంకా చెడడానికి కారణాలు వున్నాయి. మనకు Planning Commission కు ఉన్నటువంటి సంబంధ బాంధవ్యాలు చూస్తే, వారు మనపైన కొంతవరకు శీతకన్ను వేస్తున్నట్లు కన్పడుతున్నది. మామూలుగా plan అంటూ రేగాని, ఇదంత చూచినట్లయితే, plan ప్రకారంగా ఏదీ జరగడం లేదు Plan లో చేసినాము అనేటటువంటిది ఏదీకూడా target reach కావడం లేదు. ఒక్క corruption లో మాత్రం target reach అవుతున్నది "Keeping in view the demand, adequate installed capacity was planned during the second plan period, but the intended benefits could not be realised only on account of technical clearance." అంటే plan యొక్క లక్షణం కోసం అని నేను మనవి చేస్తున్నాను మన గవర్నమెంటు చాలా జాగరూకతతో ఉంటే తప్ప ప్రయోజనం లేదు. రెండవ ప్రణాళిక period అయిపోయినప్పటికి కూడా, మనకు ఇంకా technical clearances రాలేదని చెప్పుతున్నారు. ఈ రీతిగా అయితే, మనం చాలా వెనుకపడి పోతామని నేను వేరే చెప్పనక్కర లేదు. అందుచేత మనం జాగరూకతతో ఉండాలి. ఎందుచేత నంటే Central Water and Power Commission మనకు technical clearance ఇవ్వలేదట మనము ఒక agent ను కూడా పెట్టాము. అయినప్పటికి second plan period లో వేసుకొన్నడానికి ఈ బడ్జెటు వచ్చేవరకు technical clearances రాలేదు. అంతేకాదు అసలు plan ప్రకారం foreign exchange ఇవ్వాలి. గవర్నమెంటు sanction ఇచ్చినట్లయితే దానికి తగినటువంటి foreign exchange provide చేయాలి చూడండి ఆ next sentence లోనే " and non-release of the foreign exchange for import of the necessary machinery " అని ఉన్నది ఇదంతా చూస్తే, Central Government కు మనం చిన్న పిల్లల మోస్తరుగా కన్పడుతున్నామో లేక poor relation మోస్తరుగా కన్పడుతున్నామో అనిపిస్తున్నది. అందుచేత మన ప్రభుత్వము వారు కొంచు జాగరూకత వహించవలెనని నేను మనవి చేస్తున్నాను. లేక పోతే మనం ప్రతి దానిలోకూడా వెనుక పడిపోతున్నాము శ్రీ నాగిరెడ్డిగారు కూడా ఈ విషయం గురించి చెప్పారు. మనం దేనిలో first గా ఉన్నమంటే, tobacco లో first గా ఉన్నాము, అంటే tobacco పిల్చడంలో, తరువాత మన ఆంధ్ర దేశము dry chillies production లో first గా ఉన్నది. Andhra chillies అంటే ఆ నేతు హిమాలయ పర్యంతం కూడా తెలుసు. ఆమిదంలో కూడా మనం first గా ఉన్నాము. అయితే ఆమిదంలో ఉన్నటుపంటి పట్టుదల లక్షణం మనకు ఉన్నట్లు లేదు ఆ పట్టుదల కూడా ఉన్నట్లయితే, మనం తొందర పడడానికి వీలు అవుతుంది. అంతే కాదు. Upper Sileru Hydro Electric Scheme కూడా due to delay in settling certain inter-state problems ఆగిపోయింది. Planning Commission ఏమి చేస్తున్నది ? ఒక్కొక్కక్క దానికి

రెండు మూడేళ్లు ఆలస్యం చేస్తూ ఉంటే, ఏమి జరుగుతుంది? Plan, Plan అని plan ప్రకారం చేయాలని, పన్నులు పెంచు చేయాలని మంత్రివర్గము చెప్పుతున్నట్లయితే, నాలాంటి వారికి అర్థం అవడం కష్టంగా యున్నది. Planning Commission వారు తాము చేయవలసినటువంటి పని సవ్యంగా చేస్తున్నట్లయితే, తరువాత మంత్రులు తాము చేసేటటువంటి పనులకు పన్నులు అడగవచ్చును. ప్రజలుకూడా దానికి ఆమోదము ఇవ్వవచ్చును అందులోఏమి కష్టము ఉండదు. Planning Commission వారు తమ యొక్క పని ఏమీ సరిగా నిర్వహించడం లేదు అని నేను మనవి చేస్తున్నాను. Capital out lay అని చెప్పి 22 వ page లో మన స్కీములన్నీ లెక్క వేశారు అందులో 9 స్కీములు లెక్క వేశారు అందులో ముఖ్యమైనటువంటివి నాగార్జునసాగర్, తుంగభద్ర హైలెవల్ కెనాల్, పొచెంపాడు, వంశధార ఉన్నాయి ఇందులో ఏవీ జరగటానికి ఇబ్బందిగా ఉన్నది. నాగార్జునసాగర్ first stage శాంక్షన్ చేస్తున్నాము గాని మిగిలినది శాంక్షన్ చేయలేదని గుల్జారీ కమీషన్ వారు తంటా తెస్తున్నారు సిమెంట్ అందటం ఆలస్యం అవుతోంది, అందువల్ల పనులు ఆలస్యం అవుతున్నాయి ఇదికూడ planning యొక్క లోపమే వీటితో బాటు సెంట్రల్ గవర్నమెంటు Excise duties పెంచు చేస్తారు, ఇనుము ఖరీదు పెంచు చేస్తారు, అందుచేత 122 కోట్లు అనుకున్న ప్రాజెక్టు 146, 156, కోట్లు అవుతోంది తుంగభద్ర హైలెవల్ కెనాల్ పైవారు అడ్డేశారు, మహారాష్ట్ర, మైసూరు అడ్డుటవలన ఈ స్కీమ్సు అన్నీ పోయాయి పోచంపాడు ప్రాజెక్టును అడ్డేశారు, శ్రీశైలం ప్రాజెక్టును అడ్డేశారు. అటు ఒరిస్సా గవర్నమెంటు అప్పర్ సీలేరును అడ్డేశారు మేమేనా వెనక పడిందని ప్లానింగ్ కమీషన్ వారు తాండవ ప్రాజెక్టును అడ్డేశారు. ప్రతివారు అడ్డేస్తున్నారు. తెలంగాణా హైడ్రో థర్మల్ స్కీము Foreign Exchange లేక, technical clerrance లేక, అదికూడ ఆగిపోయినట్లు ఇందులో వ్రాశారు. ప్లానింగ్ కమీషన్‌కు మనకు ఉన్న సంబంధ బాంధవ్యాలు కొంచెం గట్టిగా గమనించి, మనం వెనుక పడుతున్న విషయం గమనించి వారిని తొందర పెట్టి ఏర్పాట్లు చేయాలని మంత్రి వర్గాన్ని ప్రార్థిస్తున్నాను. సెంట్రల్ గవర్నమెంటుపై వత్తడి తెచ్చుటలో ప్రజలు, ప్రతిపక్షాలు ప్రభుత్వానికి తగినంత బలం యిస్తారు ప్రతిపక్షంలో ప్రతి సభ్యుడు యిస్తాడు ప్రభుత్వం జాప్యం చేస్తోందని మాత్రమే ప్రజలు, ప్రతిపక్షం యొక్క Complaint జాప్యం చేయటలేదని మంత్రులు అంటారు. గోదావరి, కృష్ణ, నదీ తగాదా ఎప్పుడు మన గవర్నమెంటు దృష్టికి వచ్చింది? మహారాష్ట్ర గవర్నమెంటు వారు ఇప్పుడు చెప్పే ఆర్గ్యుమెంట్సు అన్నీ ఎప్పుడో 1959 జూలైలోనే సెంట్రల్ గవర్నమెంటుకు పెద్ద ఉత్తరం వ్రాశారు. మనకు అక్కడ ఏజెంటు ఉన్నాడు మనం జాగ్రత్తగా ఉండి సెంట్రల్ గవర్నమెంటుకు వారు వ్రాసిన విషయాలు తెలుసుకునే అగత్యం లేదా? తరువాత 1960 సెప్టెంబరులో జరిగిన Inter States Conference లో మన మంత్రిగారు ఏమి చెప్పవలసి వచ్చింది అంటే, "I was completely taken by surprise by those arguments" అన్నారు. అది మనకు జాగ్రత్త లేకపోవ

డం వల్ల అని మనవి చేస్తున్నాను ఇది కేవలం విమర్శించుటకు గాని, నింద మోపుటకు గాని చెప్పుటలేదు మనం ఎప్పటికప్పుడు జాగ్రత్తగా ఉండకపోతే వెనక పడిపోతాం. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు ఏమి జరుగుతున్నాయో వాటిని Table of the House మీద పెట్టమని అడిగితే ముఖ్యమంత్రి గారు అపారం చేసుకొన్నారు ఎప్పుడైతే వాటిని Table మీద పెట్టే అగత్యం వచ్చిందో అప్పుడు మంత్రి వర్గానికి జాగ్రత్త, చురుకు తనం వస్తుంది. ఇందులో జాప్యం అయితే తొందరగా చేద్దామనే ఉద్దేశం వచ్చి తప్పకుండ సెంట్రల్ గవర్నమెంటుతో సరైన ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతారని, నేను ఆ కాగితాలు Table మీద పెట్టమన్నాను "అందులో ఏమీలేదు, ఏమి ఉన్నది?" అంటే ఏమీ లేకపోతే మనం వెనక పడిపోతామని మనవి చేస్తున్నాను.

నిన్నమొన్న మాట్లాడిన సభ్యులు, చాల మంది, ప్రభుత్వ పక్షం నుంచి మాట్లాడిన సభ్యులు కూడ దేశంలో purest and impartial administration నడుపుటకు ముఖ్యమంత్రి గారు మాట యిచ్చారని, ఆ ప్రకారం ఆశించాము గాని మామూలు పద్ధతిలోనే జరుగుతున్నదని చెప్పారు కొంతవరకు క్రొత్త దృక్పథంతో మంత్రి వర్గం వ్యవహరిస్తే చాల వరకు Corruption తగ్గుతుందని మనవి చేస్తున్నాను. దానిని పూర్తిగా root out చేయటం కష్టమే. మానవ దేహంలో జబ్బు వున్నట్లు సంఘంలో corruption వుండటం మామూలు, గాని ఉన్నత స్థాయిలో ఉన్నవారి చోట గాని, వారి సంబంధాలు ఉన్నచోట గాని corruption తగ్గించటం చాలసులభం.నాలుగయిదు సంవత్సరాలు ఉన్నతస్థాయిలోఉన్నటువంటి వీరు చాల మంది తక్కువ ఉంటారు వారు దీటుగా ఉంటే ఇతర స్థాయిల్లో కూడ corruption తగ్గుతుంది. నాకు తోచిన రెండు మూడు మార్గాలు చెబుతాను, మంత్రి వర్గం ఆలోచించాలని మనవి చేస్తున్నాను-ఏ రూలు చేసినా (అది మంచిది అనండి, చెడ్డది అనండి) ప్రభుత్వానికి discretionary power ఉంటుంది, రూలుకు exception వ్రాసుకొంటారు Every rule has an exception అది వప్పుకొంటాను. Exception లేని రూలు వ్రాయుటం దుస్సాధ్యం. అయితే practice లో exception ను rule క్రింద చేయటం అలవాటయిపోయింది-ప్రభుత్వంలో. రూలు ననుసరించి exception అనేది ఎప్పుడో సంవత్సరానికి ఒక కేసు కన్న ఎక్కువ వాడము-అనీ దీటులో ఉంటే అందరు రూలు ప్రకారం పోతారు. అప్పుడు ఏ విధమైన political pressure గాని, group pressure గాని, party pressure గాని, రాదు. Exception అనేది చాల exception గా వాడితే చాలమట్టుకు political influence pressure పోయి, out of the way గా పనులు చేయటం చాల వరకు తగ్గుతుంది లేకపోతే exception అనేది మొదట ఒకటేఅయి, తరువాత 10, 100, లక్ష అయి అన్నిస్థాయిలలో పెరుగుతుంటుంది, అనేకచోట్ల rules కు exception వాడితే చాల వరకు public standard of life పడి పోతాయి. Co-operative societies రెండవ సారి nomination అంటే, power ఉన్నదా, లేదా, అంటే, ఎన్నాళ్లు nominate చేయాలని అంటే ఎటువంటి వారిని nominate చేయాలి, అనే ప్రశ్నలు వచ్చి ఇందులో

కొన్ని హైకోర్టు వరకు వెళ్ళిన ప్రశ్నలు ఉన్నవి. నామినేషన్ కూడ ఒక పార్టీ బేసిస్ పైన గాక, పర్సనల్ బేసిస్ పైన గాక, merits పైన నామినేట్ చేస్తే, గవర్నమెంటులో ఎవరు ఉన్నప్పటికి ఇబ్బంది లేదు. మేము ప్రతిపక్షంలో ఉన్నాము కదా అని ప్రతి పక్షం వారిని నామినేట్ చేయవలసినదని గాని, గ్రూప్ బేసిస్ పైన నామినేట్ చేయవలసినదని గాని, అంతా ప్రభుత్వ పక్షం వారే ఉన్నారు కొంత మందిని ఇటునుంచి కూడ వేయాలని నేను చెప్పుట లేదు. ఏ సంస్థకై నా నామినేషన్ చేసేటప్పుడు తగినవారు వున్నారా, లేదా అనే బాధ్యతతో పూచీతో వ్యవహారం చేసేటప్పుడు, పార్టీలో ఉన్న మెంబర్సుకు లిష్టు తెచ్చి ఈ లిష్టు ప్రకారం చేయండి — అని ఎవరుగారు పార్టీ మెంబర్సు గాని ఇతరులకు నామినేషన్స్ లిస్టు తెచ్చి—ఇలా చేయాలని చెప్పే చనువే కలుగ చేయకూడదు. శత్రు భావం వహించాలని కాదు, ప్రముఖ్యం తెచ్చుకోవాలని కాదు, మెరిట్స్ పైన ఆలోచించి చేయాలని మనవి చేస్తున్నాను రూలు ఉన్నప్పుడు రూలు ప్రకారం చేయాలని మనవి చేస్తున్నాను కొన్నాళ్ళ క్రిందట, బ్రహ్మాండమైన కేసు, కోర్టులో నడుస్తున్నటువంటిది గవర్నమెంటు withdraw చేశారని పత్రికలలో వచ్చింది అదే నిజం అయితే, సగం నడిచిన కేసు గవర్నమెంటు withdraw చేయటం మంచిది కాదు. మొట్టమొదటనే ఆలోచించుకోవాలి — ఈ కేసులో కోర్టుకు పోవటమా, మానటమా అని అన్యాయమని తోచినప్పుడు, ఆ ఆసామి (accused) బాధ పడ్డాడు, నిర్దోషి అని కోర్టు వారు చెప్పినప్పుడు సంఘం అంతా కూడ నిర్దోషి అంటుంది. కాని కేసు మధ్యలో గవర్నమెంటు withdraw చేస్తే నిర్దోషి అని భావించదు సరికదా. దానికి తోడు ఆ దోషములో భాగం కలిపి పుచ్చుకొన్న మోస్తరుగా ప్రజలకు తోచటంలో తప్పు లేదు. అందువలన public standard పెచ్చు అవాలంటే అటువంటివాటిని ఏపి ముఖ్య మంత్రిగారు ఆమోదించకూడదని వినయ పూర్వకముగా మనవి చేస్తున్నాను. ఒకవేళ పత్రికల్లో పడినటువంటి కేసు అబద్ధమయినట్లయితే నాకు చాలా సంతోషము లేక, విత్ డ్రా చేసినట్లయితే—ఇప్పుడు నేనేమీ చేయలేనుగాని—ఇటుపైనమాత్రం ఎన్నడూ అటువంటివి చేయవద్దని నేను మనవిచేస్తున్నాను. నిన్న వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రతి ఆఫీసులోను లంచం పుచ్చుకొంటున్నారంటే— ఆ "ప్రతి" అంటే ("ఎవ్వెరి ఇండివిడ్యువల్ ఆఫీస్) every individual office" అన్న అర్థంతీసి బ్రహ్మానంద రెడ్డిగారు (ఆయన సాధారణంగా సౌమ్యుడు; పెచ్చుగా కోపం అదీ తెచ్చుకోడు) నిన్న కోపంతో లేచి—ఇదంతాకూడ తప్పు అనిచెప్పారు. మంత్రులుగా ఇంత పెద్ద శాసనసభలో కూర్చుని "ఎక్కడాకూడ ఇటువంటివి జరగలేదని" గట్టిగా చెప్పినట్లయితే ఇది ఆక్కడ లంచాలు పుచ్చుకొనే అభ్యాసంగల ఆఫీసర్స్‌కు మేగ్నాకార్టా ఇచ్చిన మోస్తరుగా అవుతుందని నేను మనవిచేస్తున్నాను. మంత్రిగారుకూడ ప్రజల్లోనుండి వచ్చినవారే.

* ముఖ్యమంత్రి (శ్రీ ఎన్ సంజీవరెడ్డి) — విశ్వనాథంగారు చెప్పింది సంపూర్ణంగా నిజం. అందరూ ఆనెస్ట్‌గా ఉన్నారని ప్రభుత్వం చెబితే లంచ

గొండులకు బలం ఇచ్చినట్లు అవుతుంది అన్నారు. నిజమే కాని లంచం అందరూ పుచ్చుకొంటున్నారు అంటే మంచివాళ్లకు ఎంత మనసు నొప్పి కలుగుతుందో కూడ ఆలోచించాలని నేను ప్రార్థిస్తున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం — ఎప్పుడైతే వారు ప్రతి ఆఫీసులోనూ లంచగొండితనం ఉన్నది అన్నారో, అప్పుడు మంత్రిగారు అపార్థం చేసుకొన్నారని నేను మొట్టమొదటనే చెప్పాను ప్రతి ఆఫీసులో అంటే, ప్రతి ఆఫీసులో ప్రతి ఉద్యోగస్థుడు అని అర్థం కాదు అది భాషయొక్క లక్షణం. "ఆఫీసులలో లంచం పుచ్చుకొంటున్నారు"అంటే ఒక ఆఫీసులో 800 మంది ఉంటే, ఆ 800 మంది లంచం పుచ్చుకొన్నారని అర్థం చేస్తారా? వాదనకోసం మంత్రిగారు ఆ విధంగా అంటే బాగానే ఉంటుంది గాని, గోపాలకృష్ణయ్యగారి భావం అదికాదు, నా భావం అదికాదు. ఎవ్వరూ లంచం పుచ్చుకోవటంలేదని నిజానికి మంత్రులు కూడ తమ మనసులో అనుకొంటున్నారా? కాని మంత్రులయొక్క నోట్లోంచి, యీ శాసనసభలో ఎవరూ లంచం పుచ్చుకోవటం లేదనే మాట వచ్చినట్లయితే, లంచగొండితనం ఇంకా జోరుగా పెరిగిపోతుంది. మనమింకా జోరుగా లంచం తీసుకోవచ్చును అని లంచం తీసుకొనేవారు అనుకొనేదానికి అవకాశం ఉన్నది. "అనెస్ట్ అండ్ క్లీన్ ఎడ్మినిస్ట్రేషన్ వాగ్దానం చేస్తున్నాను" అని ముఖ్యమంత్రి గారు రెండునెలలక్రిందట చెప్పినపుడు, ఒక పదిహేను రోజులు ప్రతి ఆఫీసులోను భయం పుట్టినటువంటిమాట వాస్తవము. పది, పదిహేను రోజులు చాలా జాగ్రత్తగానే ఉన్నారు తర్వాత అంతా తిరిగి మామూలు అయినది. ముఖ్యమంత్రిగారి వాగ్దానం మామూలు వాగ్దానమేనని వారు అనుకొన్నారు, వారి భయం తగ్గిపోయింది గవర్నమెంట్ ఫ్లోట్ చేసే లోన్స్ వసూలు చేయటానికి గవర్నమెంట్ ఆఫీసర్స్‌ను ఉపయోగించినన్నాళ్లు కరప్షన్ హెచ్చు అవుతుందిగాని తగ్గదు అని నేను మనవిచేస్తున్నాను. 1952 లో మనం కాంపోజిట్ మద్రాసుస్టేటులో ఉండగానే— ఉద్యోగస్థులను లోన్స్ వసూళ్లు చేయటంకోసం ఉపయోగించటమనేది ఆరంభమయింది అప్పుడే మేము అప్పుడున్న ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాము అప్పుడు రెండో, మూడో కేసులే తెలిశాయిగాని— ఇప్పుడు అది పరిపాటి అయిపోయింది ప్రభుత్వలోన్స్ వసూలు చేసుకోటానికి గవర్నమెంట్ ఏ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్‌ను ఉపయోగించటంలేదు? ప్రజాపరాలు తీర్చే శాఖలు ఏవైతే ఉన్నాయో, ఆ శాఖల ఉద్యోగస్థులందర్నీ ఇందుకు వాడుతున్నారు ఎగ్రికల్చరల్ డిమాన్స్ట్రేటర్స్‌ను వాడుతున్నారు; బ్లాక్ ఆఫీసర్స్‌ను వాడుతున్నారు, సబ్ రిజిస్ట్రార్స్‌ను వాడుతున్నారు పూర్తిగా సేల్స్‌టాక్స్ డిపార్ట్‌మెంట్‌ను వాడుతున్నారు మంత్రులు లేదని చెబితే కాదు. ప్రభుత్వం లోన్స్ ఫ్లోట్ చేసిన తర్వాత గవర్నమెంట్ కారు వదలి మంత్రులు నాతో రండి మనం దుకాణాలవద్దకు వెడదాం. బెజవాడ దుకాణంలో నేను అడిగితే—నిన్న మొన్న 10 లక్షలు మాచోట వసూలయిందని చెప్పారు. "ఎందుకయ్యా వసూలు అయినది? మీరు చందాలు ఇవ్వరా?" అని అడిగితే చందాలు మేమెక్కడ ఇవ్వగలం అంటున్నారు. అందుచేత ఏమి

చేస్తారు? మా దగ్గర కమీషన్ అనిచెప్పి పుచ్చుకొంటారు. ఆ కమీషన్‌లో కొంతభాగం ఏ పెద్ద పెట్టుబడిదారుకో ఇచ్చి, అతనిచేత ఆ చందా కొనిపించి, వారి కోటా పూర్తిచేస్తారు. ఇందులో కొంత లెక్క లేకుండా పోతుంది. ఈ పుచ్చుకొన్నటువంటి కమీషన్‌లకు రశీదులేమైనా ఉన్నాయా అంటే ఎక్కడా రశీదులుండవు మీరు రశీదు అడగరా అని నేను ఒకరిని అడిగాను "మేము రశీదు గట్టిగా అడిగితే ఇస్తారు. అయితే మొన్నాడు (మరునాడు) మా ఎకౌంట్లన్నీ వారింటికి వెళ్లిపోతాయి సీల్ చేసి పోతారు. ఇక మా వ్యవహారం ఎలా నడుస్తుంది? అని అన్నారు. గవర్నమెంట్ భయం ఎప్పుడైతే వీరికి ఉన్నదో, గవర్నమెంట్ ఉద్యోగస్థులు ఎప్పుడైతే యీ వసూళ్లుచేయటానికి అలవాటైపోయారో అప్పుడు కరప్షన్ పెచ్చు అవుతుంది. డబ్బు ఇవ్వకపోతే— హెరాస్‌మెంట్ అవుతుంది దాంతోపాటు గవర్నమెంట్‌నుండి సర్క్యులర్స్ వస్తాయి— నీ కింత కోటావేశాను, ఆ కోటాప్రకారం నీవు వసూలు చేశావా లేదా అని అప్పుడు వసూలుచేయటానికి ఆయన తొందరపడతాడు ఏదో నయానో, భయానో—మంచో, చెడో చేసి— వసూలుచేస్తారు. దీనిని ఎవరు బయలుపెడతారు? దీనికి ఎవరు సాక్ష్యం ఇస్తారు? వర్తకుడుగాని, వ్యవసాయదారుడుగాని వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినట్లయితే తరువాత వాడి పని ఏమవుతుంది? వ్యవసాయదారుని దగ్గరకు ఎగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటర్‌ను పంపిస్తారు. వ్యాపారస్థుల దగ్గరకు సేల్స్‌టాక్స్ ఆఫీసర్సును పంపిస్తారు. ఎవరైనా డాక్యుమెంట్స్ రిజిస్ట్రేషన్‌కు వెడితే, అక్కడ సబ్‌రిజిస్ట్రార్‌ను వాడతారు. వారందరూ తిరిగి సాక్ష్యం ఇస్తారా? ఇస్తే తర్వాత వారి పనులు జరుగుతాయా? ఆ భయంకొద్దీ వారు సాక్ష్యం ఇవ్వరు. నేను దైవసాక్షిగా చెబుతున్నాను. నేను నమ్మి చెబుతున్నాను ఇది నాకు తెలిసినటువంటి విషయము కాదనకండి కాదనకుండా, దీనికి తగినటువంటి చర్యలు చేయండి తప్పు చేసినవారిని శిక్షిస్తామనడం కన్నా ప్రభుత్వం ముందుగానే గవర్నమెంట్ ఉద్యోగస్థులను యీ చందాలు వసూలుచేయటానికి, గవర్నమెంట్ లోన్స్ వసూలుచేయటానికి ఎంతమాత్రం ఉపయోగించకండి. అప్పుడు యీ కంప్లయింట్స్ చాలామటుకు తగ్గిపోతాయి. వారుకూడ తమ కార్యకలాపాలు సరిగా, సక్రమంగా నిర్వహించుకొంటారు. అప్పుడే వారికి ప్రజలకు మధ్య ఉన్న సంబంధాలు మంచి హెల్తీ స్టాండర్డ్స్‌లోకి వస్తాయని మనవిచేస్తున్నాను.

పి. డబ్ల్యు. డి. విషయం చూస్తే— లోయస్ట్ టెండర్ అన్నది—ఆచి మంచిది అనుకొనే రోజుల్లో ఆ పద్ధతి ప్రవేశపెట్టబడింది. మంచి కంట్రాక్టర్స్, పని చేతనైనటువంటివాళ్లు మన పనికి పనికివచ్చే వాళ్లు వచ్చినపుడు, అందులో లోయస్ట్ టెండర్ పెట్టినవారిని తీసుకొనవలసినదనే ఉద్దేశ్యంతో యీ లోయస్ట్ టెండర్ కాంట్రాక్ట్ అన్నటువంటిది వచ్చింది ఈ రోజున కంట్రాక్టర్స్ అందరూ పొలిటికల్ కంట్రాక్టర్స్ అయిపోయారు పంచాయితీ లెవెల్ దగ్గరనుండి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెవెల్ వరకు ఉన్నటువంటి కంట్రాక్టర్స్ అందరూ పొలిటికల్ కంట్రాక్టర్స్‌గానే ఉన్నారు. వారు పొలిటికల్ కంట్రాక్టర్స్

అవటంవల్ల, వారు గవర్నమెంట్ సహాయమో, ఇంజనీర్స్ సహాయమో, మంత్రివర్గం సహాయమో, ఎం ఎల్ ఏల సహాయమో ఏమాత్రం ఉన్నప్పటికీ ఇంపాజిబుల్‌గా లోయస్ట్ టెండర్స్ వేసేస్తున్నారు వారావిధంగా వేస్తే గవర్నమెంట్ యాక్సెప్ట్ చేయటం, తర్వాత తిరిగి డిజైన్స్ మార్చేయటం జరుగుతున్నది అది తిరిగి గవర్నమెంట్‌చేత ఎప్రూవ్ చేయించుకోవటమో, లేకపోతే పనంతా శుభ్రంగా తప్పించేయటమో జరుగుతున్నది ఒక ఉదంతం చెబుతాను ఒకచోట 500 ఇళ్లు కట్టించారు. అక్కడ స్పెసిఫికేషన్‌కన్నా తక్కువైన తిక్‌నెస్‌తో తలుపులన్నీ చేశారు "మన స్పెసిఫికేషన్ ప్రకారం తలుపుల తిక్‌నెస్ ఇంత ఉండాలి. కాని అది లేదు, నేను ఏమి చేయాలి" అని అక్కడి సూపర్‌వైజర్ వ్రాశాడు. దానికి ఏమి అన్నారంటే— అతని కాంట్రాక్ట్ కేన్సిల్ చేయాలనిగాని, అవి తిరిగి రిప్లేస్ చేయాలనిగాని చెప్పలేదు వారేమన్నారంటే "మరేమి చేస్తాము? దానికి దానికి డిఫరెన్స్ ఇన్ ప్రయిస్ ఎంత అవుతుందో లెక్కకట్టి, ఆ మొత్తం అతనికివ్వవలసిన బిల్లులోనుండి తగ్గించ వలసింది" అని అన్నారు అంటే దానివల్ల ఏమయింది? ఏ ఉద్దేశ్యంతో మొట్టమొదట ఇంజనీర్ ఒక స్పెజ్ ఫిక్సప్ చేశారో, ఆ ఉద్దేశ్యం అంతాకూడ పోయింది దీనికంతటికీ ఆ కాంట్రాక్టర్స్ పొలిటికల్ కాంట్రాక్టర్స్ అవటమే కారణము ఇక దానికి సంబంధించిన వ్యవహారం నేను ఇక్కడ చెప్పను. ఎందుచేతనంటే ఆ కాంట్రాక్టర్స్‌కు మిత్రులు మన శాసనసభలోకూడ చాలామంది ఉండవచ్చును వారి మనసుకు కష్టం కలుగజేయటం నాకు ఇష్టంలేదు. మనం కాంట్రాక్ట్స్‌కు ఇచ్చేటప్పుడు— వారి మెరిట్ చూసి— వారు తగినటువంటి కంట్రాక్టర్స్ అవునా? కాదా? వాళ్లు ఆ పని చేయగలరా? లేదా? వారికి ఆ టెక్నికల్ నాలెడ్జి, టెక్నికల్ హెల్ప్ ఉన్నదా? లేదా? వారికి ఆర్థికస్థోమత ఉన్నదా? లేదా? అన్నది పరిశీలించి, సరిఅయినవారికే ఇస్తే, ఆ కంట్రాక్టర్స్ కూడ సక్రమంగా మన కంట్రాక్ట్స్‌ను అమలుపరిస్తే ఎటువంటి ఇబ్బందులూ రావు. ఒక కంట్రాక్టర్‌కు ప్రభుత్వానికి మధ్య తగాదా వచ్చిన విషయం అందరికీ తెలుసును. గోదావరి బ్రిడ్జి—అలమూరు బ్రిడ్జి—ఉన్నది చాలా కాలం నుండి వింటున్నాము అక్కడ స్థంభాలు ఉన్నవి. మా మీద బ్రిడ్జి ఎప్పుడు పడుతుందాఅని రెండేళ్లనుండి అవి ఆకాశాన్ని చూస్తున్నవి అక్కడ ఏమివచ్చింది? ఆ కంట్రాక్టర్‌కు ఏనకు మధ్య ఉన్న తగాదా ఏమిటి? తర్వాత ఆ కాంట్రాక్టర్‌తో రాజీ ఏమిటి? అనేక విషయాలు అక్కడ చెప్పుకొంటూ ఉన్నారు. దానికి సంబంధించి కొంతమంది ఇక్కడ ప్రశ్నలు పంపించినట్లు ఉన్నది దానికి ఇంకా జవాబులు ఏమిచెబుతారో తెలియదు. కంట్రాక్ట్స్ తెలివైనటువంటి వాడికి, స్థోమతు ఉన్నవాడికి ఇవ్వాలి విశాఖపట్నం హార్బర్‌లో ఫోర్ బెర్త్ స్కీము అని ఒకటి పెట్టారు దానిని 25 లక్షల రూపాయలు కేపిటల్ ఉన్న కంట్రాక్టర్‌కు ఇవ్వాలని మొదట అనుకొన్నారు. కాని, ఏమాత్రం కేపిటల్ లేనటువంటివారికి ఇచ్చారు దానివల్ల అక్కడ పనంతా ఆలస్యం అయిపోతున్నది. స్థోమత లేనటువంటి కాంట్రాక్టర్స్‌కు కాంట్రాక్ట్ ఇవ్వటం— వాళ్లు సవ్యం చేయక పోవటం— మనం తిరిగి కంట్రాక్టర్స్‌ను మార్చటం— దానివల్ల మనకు కేపిటల్

లాస్ కావటం- అన్నది మంచిది కాదు, కాబట్టి, చేతనైనవారికే కాంట్రాక్ట్స్‌ను ఇవ్వాలి ఖచ్చితంగా కాంట్రాక్ట్ టరమ్స్ మనం ఎన్‌ఫోర్స్ చేస్తామన్న భయం ఉన్నట్లయితే—చాలామటుకు యీ పొలిటికల్ కాంట్రాక్టర్స్, యీ పొలిటికల్ కాంటాక్ట్స్ అన్నీ తగ్గి మనమందరం ముందుకు వెళ్లటానికి, మనం పెట్టిన డబ్బు సద్వినియోగం అవటానికి అవకాశం ఉంటుంది అప్పుడే మన తర్వాత వచ్చే ప్రజలకు "ఇవిగో— మా తాతలు తండ్రులు రాజ్యం చేస్తున్నప్పుడు కట్టిన రోడ్లు, బ్రిడ్జిలు, భవనాలు, కట్టడాలు"అని సగర్వంగా చెప్పుకొనేదానికి అవకాశం వస్తుంది.

ప్రభుత్వం యాక్ట్స్‌లోను, రూల్సులోను చాలా డిస్క్రిషనరీ పవర్స్ తీసుకొంటున్నారు డిస్క్రిషన్ ఉపయోగించుకోకుండా ప్రభుత్వం నడిపించటం కష్టసాధ్యమని నేను ఒప్పుకొంటున్నాను ఫీల్డ్ ఆఫ్ డిస్క్రిషన్ యొక్క పరిమితి ఎంత narrow down చేస్తే అంత మన public standards, standard of administration అభివృద్ధి అవుతాయి. కాని, డిస్క్రిషనరీ పవర్స్ ఎంత విస్తృతం చేసుకొందామనేదే యీ పది సంవత్సరాలనుండి మన పరిపాలకుల యొక్క దృక్పథం అయిఉన్నది. డిస్క్రిషన్ యొక్క ఫీల్డ్‌ను narrow down చేస్తే, rule by rules-rule by law వచ్చి, personal rule పోయి, public standards పెంచు అవటానికి వీలవుతుంది, కరప్షన్ తగ్గటానికి వీలవుతుంది, నలుగురూ "ఏ పార్టీ అయితేనేమిరా! శుభ్రంగా రాజ్యం చేస్తున్నారు" —అని అనుకొనే అవకాశం వస్తుందని నేను మనవిచేస్తున్నాను.

(*Mr. Speaker in the Chair*)

Work చేయడంలోకూడ జాప్యం అయ్యేచోట wasteful expenditure అయ్యేచోట జాగ్రత్తగా ఉండాలి అని మనవి చేస్తున్నాను వడ్డాది అనే గ్రామం ఉన్నది నా constituency లో. ఆ గ్రామం ప్రక్కన, వడ్డాది అని ఏరు ఉన్నది. దానిపైన ఒక బ్రిడ్జి కావాలని మేము చాలారోజులనుంచి agitate చేస్తే చివరికి causeway కడతాము అన్నారు కడుతూఉన్నారు సంకిలి నదిమీద ఏ design లో బ్రిడ్జి కడితే వర్ష ప్రవాహానికి కొట్టుకుపోయిందో అదే design లో వడ్డాదిలో కట్టారు 3 లక్షలు కానివ్వండి 3 కోట్లు కానివ్వండి ఏదైతే తప్పు design అయిపోయి ఒక ప్రవాహమునకుకూడ ఆగలేదో అటువంటిదానినే తిరిగి యిక్కడ కడుతున్నాము అంటే, అది మన ఇంజనీర్లయొక్క పొరపాటు అవుతుంది. ఆమోస్తరుగానే నడిపించడం అనేది గవర్నమెంటుయొక్క పొరపాటుకూడ అవుతుంది. ఇక్కడ 3 లక్షలు అవుతుంది. నాకు ఎదురుగుండా కంటికి కనిపించింది కంటికి కనుపించకుండా ఎన్ని అయ్యాయో? భాక్రానంగల్‌లో హోయిస్టు ఛాంబర్ పోయింది అంటే రు. 150 లక్షలు యిస్తే నేగాని బాగుచేసుకునేందుకుకూడ వీలు అయిఁదికాదు విజ్ఞాన భవనానికి Key Arch కడితే, కట్టిన రెండు సంవత్సరాలకే Key Arch లో నుంచి stones క్రిందికి రాలిపోయినాయి మన ఇండియాదేశంలో యిదంతా అప్పుతెచ్చి కట్టేటప్పుడు యిలా దుర్వ్యయం చేస్తే, మన తరువాత పిల్లలు యిదంతా తీర్చుకోవలసివస్తుంది. కాబట్టి ఆ పిల్లలపైన దయయుంచి

జాగ్రత్తగా చేయాలి వడ్డాది bridge సంగతి మనవిచేస్తాను కైజాన్స్ అని తొట్టెలుకట్టి అందు foundations కు wells వేయడం, అందు సిమెంటుతొట్టెలు కట్టి అవి క్రిందికి దించి దానిపైన bridge కడతారని తెలుస్తున్నది. దానియొక్క design ఆ కైజాన్‌యొక్క గోడ మీరు (Photo handed over to the Speaker) చూసినట్లయితే ఆ తొట్టె వంగిపోయింది అదిచూసి నేను అడిగితే, అక్కడ స్థానికంగా ఉండే ఇంజనీరు గట్టిగా జవాబు చెప్పలేడు కాబట్టి సరిచేసి యిస్తాము లెండి అన్నాడు. సిమెంటుది reinforced concrete wall water యొక్క pressure కు, sand యొక్క pressure కు 'V' shape లో వంగిపోతే దానిని సరి చేయడం ఎలాగ? తీసివేయాలి. ఇక్కడికి వచ్చి నేను Chief Engineer గారితో చెపితే సరిచేస్తాను అన్నారు ఎంతవరకు వంగిందో అంతవరకు తీసి, మిగిలింది దానికి three sides కలపమన్నారు సిమెంటుది ఒక side కి మూడు సైడ్సు ఎప్పుడూ కలవవు. Brick and mortar wall కే మూడు కలపడం కష్టం అవుతుంది. వాళ్ళు అలాగే చేస్తున్నారు. దానివల్ల చాల cracks ఏర్పడుతున్నాయి Cracks ఉన్నప్పటికి ఫరవాలేదు సర్దుకుపోతాయి అంటున్నారు. సర్దుకుపోతాయనడ మేమిటి క్రొత్తగా కడుతున్నప్పుడు? Cracks తో కట్టడమెందుకు? సర్దుకుపోతా యనడమెందుకు? ఇది సంకలిదగ్గర జరిగిపోయింది Chief Engineer గారితో ఈ మాట చెపితే "That soil was not suitable for the design" అన్నారు. మోటుసామెత ఒకటిఉన్నది మావైపు. "ఏమిరా సరిగా జుట్టు కత్తిరించలేదు అంటే నీ బుర్ర వంకర అని మంగలి" అన్నాడు అని, soil కు తగిన design చేస్తారా? That soil was not suitable for the design అంటారా? మళ్ళీ అదే design లో యిక్కడకూడ పని చేస్తున్నారు Cracks ఉన్నట్లయితే ఆ cracks లో నుంచి యిసుక దూరుతుంది. ఇసుక దూరి బ్రిడ్జి ఉన్నట్లుండి హారాత్తుగా పడి పోతుంది. ఇటువంటి పనులు ఎందుకు చేయాలి? Ministers లో జాగ్రత్త ఉన్న ట్లయితే ఇంజనీర్ లో జాగ్రత్త ఉంటుంది. ఇంజనీర్ లో జాగ్రత్త ఉన్నట్లయితే Junior Engineers లో జాగ్రత్త ఉంటుంది వాళ్ళలో జాగ్రత్త ఉంటే Contractor చచ్చినట్లు సరిగా పనిచేస్తాడు. Contractor వచ్చి యిది సరిపోతుంది అని report ప్రాసినట్లయితే మనకు డబ్బు పోతుంది. మన దేశం అంతా నాశనమైపోతుంది. చిన్న ఉదాహరణకోసమే దేశమంతా చెపుతారా అంటారేమో నాకంటికి కనబడ్డది ఒకటి చెపుతున్నాను ఇటువంటివి పెద్దపెద్దవి ఎన్ని జరుగుతున్నాయో మనకు తెలియదు. ప్రతిచోట మనం జాగ్రత్తగా ఉండాలి. ఏరవాలేదు దానికి కావలసిన డబ్బు మేము పెట్టిస్తాము అనేటట్లయితే bad work-man-ship కంతటికీ premium యిచ్చినవారం అవుతాము. ఇలాంటిది అంతా ఎందుకు జరుగుతున్నది అంటే— Contractors కు మనకు స్నేహం ఉండడంవల్ల ఈ యిబ్బంది అంతా వస్తున్నది. మనం ఒక దీక్షతో ఉండాలి మామూలుగా ఎంత స్నేహితులం ఐనప్పటికి గవర్నమెంటులో మంత్రులుగా ఉన్నంతకాలం ఆ స్నేహం యితర కార్యాలకు ఉపయోగించి సని వచ్చినప్పుడు "Render unto Ceaser what is due to Ceaser" అని చెప్పి ప్రజలయొక్క డబ్బు సరిగా ఉపయోగంచేసే విధంగా దీక్ష వహించవలసిందని

మనవిచేస్తున్నాను. Undeveloped areas లో Special attention pay చేయవలసిందని మనవి చేస్తున్నాను గోదావరి డెల్టా అనినా, కృష్ణా డెల్టా అనినా, శారదానది అనినా ఆ ప్రాంతం అంతా సస్యశ్యామలంతో తులతూగి పోతున్నదనే దురభిప్రాయంలో చాల మంది ఉన్నట్లు నాకు కన్పిస్తున్నది. శారదానదివల్ల జరిగే cultivation ఎంత; గోదావరి డెల్టాలోcultivated area ఎంత, uncultivated area ఎంత? అనేది చాలమంది గ్రహించినట్లు కన్పించదు. నాకు విశాఖపట్టణంతో సంబంధం ఉన్నది నా Constituency backward area. Backward areas అన్నిటికి priority యిచ్చినట్లయితే చాల సంతోషిస్తాను. అక్కడ ఉన్న చిన్న చిన్న గడ్డలకు అడ్డు కట్టలువేసి చెరువులన్నిటినీ మరమ్మతు చేసినట్లయితే చాల సంతోషిస్తాను.

Pay anomalies విషయమై points mention చేస్తాను N G. O's కే కమిటి వేస్తాను అన్నారు. N G O's anomalies కాకుండా Pay Commission revision లో ఎన్నో anomalies జరిగినాయి. అవన్నీ కూడ ఆ కమిటీకి అప్పజెప్పవలసిందిగా నేను ప్రార్థిస్తున్నాను Fertilisers scandals పెచ్చుగా ఉన్నది. ఈ పద్ధతే నాకు అర్థం కాలేదు. సిమెంటు ఖరీదు 7 రూపాయల చిల్లర అంటారు. విశాఖపట్టణంలో జిల్లా పరిషత్ వారు రు. 12-87 నపైసలకు సమితికి సిమెంటు అమ్ముతున్నారు మామూలుగా ప్రైవేటు వ్యక్తులు blackmarket చేస్తూ ఉంటారు ఇప్పుడు యిది జిల్లా పరిషత్ వరకు వెళ్లింది. ఎందుకు యిలా జరుగుతున్నదో ఆ ఉదంతం ఏమిటో కనుక్కోండి. ఎవరో ఇంజనీరు తెప్పించి చేస్తున్నాడు. ఆ ఇంజనీరును అడిగితే, ఎవరో contractor నాకు లారీలో బెజవాడ నుంచి తీసుకు వచ్చాడు అని చెప్పాడు ఏమిటి సంబంధం ఆ లారీకి ఇంజనీరుకు? 7 రూపాయలు చిల్లర controlled price. గవర్నమెంటు చేత ఏర్పాటు అయిన సమితికి controlled price కు సిమెంటు యివ్వలేకపోయినట్లయితే, గవర్నమెంటు ఉన్నది ఎందుకు? అని అడుగుతున్నాను. Junior Engineers కు 4 సంవత్సరములు అయి కూడ ఎక్కడా recruitment లేదుట Electricity Department లో 1959 వ సంవత్సరం నుంచి service లో ఉన్నవాడు 1962 లో pass అయిన వాడికి Junior అయిపోవడానికి అవకాశం ఉన్నది. కాబట్టి ఆ పద్ధతిని మార్చవలసిందని మనవి చేస్తున్నాను. Highways Employees, రోడ్డు మేస్త్రీలు, ఇంజన్ డ్రైవర్లకు ఏ కారణం చేతనైనా contractor ఒక రోజు పని మానివేస్తే ఆవేళ daily allowance యివ్వడం లేదు. ఆ Cleaner గాని, Driver గాని ఆ road roller తీసుకొని ఎక్కడకు వెడతాడు, రెండు రోజులు అయిన తరువాత మళ్ళీ పని ఆరంభం అవుతుంది ఆ రెండు రోజులు వాడు అక్కడ ఉండక తప్పదు, తిండి తినకతప్పదు Contractor పని ఆపేశాడు అనే కారణంతో వీళ్ళకు daily allowance యివ్వకుండా ఉండటం న్యాయం కాదు. వీళ్ళంతా 15 సంవత్సరాలనుంచి Work charged staff క్రింద పని చేస్తున్నారట. వీళ్ళందరిని permanent చేయవలసిందని మనవి చేస్తున్నాను.

year 1962-63.

Over budgeting అనేది చాల ఎక్కువై పోయింది. Minor irrigatio కోసం ఈ సంవత్సరం budget estimates లో రు 93 లక్షలు వేసి revise estimate లో రు. 55 లక్షలు వేశారు ఎందుకు ఈ మోస్తరుగా జరుగుతున్నది Minor irrigation చాల important అని Planning Commission వార పండిట్ నెహ్రూగారు కూడ గుర్తించారు. అలాంటి దానికి రు 93 లక్షల budget estimateలో వేసి revised estimate లో రు 55 లక్షలకు దిం నట్లయితే—వార చాల పెచ్చుగా ఉన్నది. ఇటువంటి estimates చేసినట్లయితే చాల అనర్థకాలు వస్తాయి. ఇది ఫావరిటిజమ్‌కు ప్రోత్స యిస్తున్నది Favourites అయిన వారికి pressure యిచ్చిన వారికి యిదంతా ఖర్చు పెట్టడం ఒక విధమైన corruption గా తేలుతుంది. వంశధారకు రు. 17 లక్షల వేశారు. Revised estimate లో రు. 3 లక్షలు వేశారు. వంశధార చేసుకున్న అన్యాయం ఏమిటి? Planning Commission వారు తగ్గించారు కాబట్టి మనం కూడ ఖర్చులు తగ్గిస్తాము అంటారా? Public Works establishmentలో ఒక పెద్ద column ఉన్నది కొన్ని పేజీలలో ఎక్కడా budget ఎస్టిమేట్స్ లేవు Revised estimates 2, 3 పేజీలలో వ్రాశారు అనకాపల్లి-మాడుగుల రోడ్డుకు లక్ష రూపాయలు వేశారు. Revised estimate లో 5 వేలక్ష తగ్గించారు. మిగతా డబ్బు ఏమి చేసినట్లు? ముందు over budgeting వేయడ మెందుకు, revised estimate లో తగ్గించడ మెందుకు? పని చేయలేమని ముందు తెలియదా? లేక ఈ సంవత్సరం పనిచేయదలచుకోలేదా? మిగిలిన డబ్బు ఏమి చేశారో అది కూడ కన్పించదు. ఇవి ఉదాహరణల క్రింద మనవి చేశాను. Over budgeting ఈ బడ్జెట్‌లో చాల ఉన్నది. Budget proposals లేని వాటికి పనులు ఆరంభం చేసినట్లయితే, ఒక విధంగా Public standards అన్ని తగ్గిపోయే పద్ధతిని మనం ఖర్చుపెట్టడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. నేనీ విషయాలు ఉదాహరణగా మాత్రమే మనవి జేస్తున్నాను. బడ్జెటులో ఒక విధంగాను రివైజ్డు బడ్జెటులో ఒక విధంగాను చూపడం వలన ప్రభుత్వం యొక్క స్టాండర్డు పడిపోయే ప్రమాదం వుంది అందువలన యీ విధమైన ఓవర్ బడ్జెట్ విధానాన్ని మానివేయండి. ఉస్మానియా మెడికల్ కాలేజీకి మొదట 20 లక్షలు ప్రొవైడ్ చేశారు. రివైజ్డ్ బడ్జెటులో దాని ఏడు లక్షలకు చూపిస్తున్నారు. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్సు కమిటీల నుండి అనేకమైన సూచనలు వస్తున్నవి వాటికి సరియైన గౌరవం యివ్వడంలేదని నిన్న ప్రశ్నోత్తరాల సమయములో తెలిసినది. సరియైన గౌరవాన్ని యివ్వవలసిందిగా మనవిజేస్తున్నాను. ఎప్పుడైనా యీ కమిటీలు తప్పు సూచన చేసినట్లయితే "The Government has not accepted" or "The Government see no reason to change their policy" అనడంకన్నా, దానిని జాగ్రత్తగా ప్రభుత్వం పరిశీలన చేయించి, తగిన కారణం చూపి వ్యవహరిస్తే బాగుంటుంది. డెమోక్రసీలో Government by discussion and Government by exchange of opinion... అవసరం కాబట్టి ఆ ప్రజాస్వామ్య సూత్రానికి సంబంధించిన విధంగా చేయవలసి వుంటుందని మనవి జేస్తున్నాను. మనం ఎక్కువగా పవర్

మైండెడ్ (power-minded) కంటే వర్క్ మైండెడ్ (work-minded) కావాలి. మన యొక్క ధ్యానమంతా ఎవరు పవర్ లో వున్నారు అనే వుంటున్నది ఆ ఋణంనుండి వారి నుండి అందునుండి తప్పించడానికే ప్రయత్నమంతా జరుగుతున్నది నేను దక్షిణ దేశం వెళ్ళాను అక్కడ ఒకసారి పవర్ లోనికి వెళ్ళిన తరువాత, యిక ఎవరు పవర్ లో వున్నారనే విషయం వారు పట్టించుకోరు వారికి కావలసినదంతా పని జరగడం. వెంటనే పని జరగాని లేకపోతే పని చేసే వారినే ఏర్పాటు చేసుకుంటాం అనే స్వభావం వారిది 'చెన్నపట్నానికి తెలుగు వాళ్లు నీరు యివ్వమంటున్నారు' అనుకోంగానే 'సరే. నీటికి సంబంధించిన పోర్టిపోలియో టమిల్ మంత్రికి రావాలి' అనుకున్నారు అలాగే తెచ్చుకున్నాడు తరువాత, ప్లానింగ్ కమిషన్ అడ్డు వస్తుందేమోనని వూహతో వైస్ చైర్మన్ను కూడా వారి వారినే తెచ్చుకున్నారు ఆ విధంగా వారు చాలా జాగ్రత్తగా వర్క్ మైండెడ్ గా వ్యవహరిస్తుంటే మనమిక్కడ ఏమి చేస్తున్నాం ? ఎవరు పవర్ లో వున్నారు; వారి నెప్పుడు దింపేద్దాం ? అనే విధంగా మనం వ్యవహరిస్తున్నాం ఇది అధికారంలో వున్న వారికి ఒక లక్షణం అయిపోయింది. గత పది సంవత్సరాలుగా మన ప్రభుత్వానికి యిది సర్వసామాన్యం అయిపోయింది ఆ పద్ధతిని మాని, మనం వర్క్ మైండెడ్ అయితే మనకు మంచి జరుగుతుందని మనవి చేస్తున్నాను

ఈ సమయంలో మరొక ప్రధానమైన విషయం చెప్పవలసి వుంది. ఫారిన్ ఎక్స్చేంజ్ విషయంగాక, రైల్వే సదుపాయాలు, పోస్టల్ సదుపాయాల విషయంలో కూడ మన ప్రభుత్వం అవి సెంట్రల్ సబ్జక్ట్స్, మాకేమీ పూచీ లేదనే నిర్లక్ష్యభావంతోను, లేక తటస్థభావంతోను వ్యవహరిస్తూ వుంటుంది. బాగా వత్తిడి చేసే ఆంధ్ర అనేసరికి సెంటర్ కు కోపం వస్తూ వుంటుంది ఇక్కడ నాలుగు డివిజన్స్ వున్నాయి ఒక డివిజన్ నుండి మరొక డివిజన్కు ఆరువేల మైళ్లు దూరము మధ్య వున్నది దీనిని నాలుగువేల మైళ్లు చేసి, అయిదు డివిజన్స్గా విభాగించి, సికింద్రాబాద్ను సెంట్రల్గా చేస్తే బాగుంటుంది కొంత భాగం నాగపూర్ నుండి, కొంత భాగం బొంబాయి నుండి, మరికొంత భాగం మద్రాసు నుండి కలిపి దేశమంతటికి సంబంధించి అయిదు డివిజన్స్చేస్తే బాగుంటుంది. దీనివలన కొంతవరకు యిందులో యిప్పుడున్న యిబ్బందులు తొలగడానికి అవకాశముంటుంది.

పోస్టల్ శాఖ విషయం కూడ అదేవిధముగా వున్నది. విజయవాడలో ఒక సెంటర్ వుంది సెంటర్ వుండడం వలన కలిగే సదుపాయాలేమీ కూడా మనం యీనాడు పొందలేకపోతున్నాం దానిని బైఫర్కేట్ చేసి, గుంటకల్లులో అందుకు మంచి అవకాశాలున్నప్పటికీ, సెకండ్ డివిజన్గా దానిని చెన్నపట్నం తీసుకుపోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లుగా తెలుస్తున్నది. ఇది మాకు సంబంధంలేదు. అని మంత్రివర్గం వూరుకొనడానికి వీల్లేదు. మనకూ దీనికే సంబంధంవుంది. ఆ రైళ్ళలోనే మనమూ వెడుతున్నాము ఆ శాఖ ద్వారా మనమూ ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారం జరుపుకుంటున్నాం. అందువలన దీనిలో మనకు సంబంధంలేదని వూరుకొనడానికి వీల్లేదు. ఈనాడు ఎన్నో సౌక

ర్యాలు లేకుండా మనం మన ప్రాంతంలో ప్రయాణాలు చేస్తున్నాం. ఎంతో బాధ పడుతున్నాం. ఇప్పుడు కలకత్తా-మద్రాసు ట్రెయిన్ వుంది అది 60 శాతం ఆల్ ఇండియా ట్రాఫిక్‌తో పోతున్నది సరియైన వాగన్ సప్లయ్ లేదు. అన్ని సౌకర్యాలు కల్పించుకొనవలసిన అవసరం మనకు వుంది అందుకు వీటిని నేను యింతకుముందు చెప్పినట్లుగా అయిదు డివిజన్స్‌గా ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. ఈ సందర్భములో డబ్లింగ్ ఆఫ్ ది లైన్ విషయంకూడ చెప్పవలసి వుంది గోదావరి బ్రిడ్జ్ డబుల్ చేయకపోతే యీ కార్యక్రమంతా నష్టమైపోతున్నది అక్కడంతా బాటిల్ నెక్ అయిపోతున్నది అందుచేత రాజమండ్రి వద్ద గోదావరి బ్రిడ్జి డబుల్ చేయడానికి ప్రభుత్వం వెంటనే పూనుకొనవలసినదిగా మనవి జేస్తున్నాను నేను కేవలం విమర్శ చేయవలయు ననే ఉద్దేశంతో యీ విషయాలను చెప్పడంలేదు. over-budgeting మానివేయాలి సేల్సుటాక్స్ విధానంలో వున్న లూప్‌హోల్స్‌ను అరికట్టాలి చందాలు వసూలు అనేది మానివేస్తే సేల్సుటాక్సు అధికారులకు పెచ్చు అధికారం వస్తుంది తద్వారా లూప్‌హోల్స్ తగ్గించవచ్చు ప్రొహిబిషన్ విషయంలో డబుల్ స్టాండర్స్ వున్నాయి ఆంధ్రలోను, తెలంగాణాలోను అవి వేరు వేరుగా వున్నాయి ప్రొహిబిషన్ కౌన్సిల్ చేయండి తద్వారా పన్నుల భారాన్ని తగ్గించండి ఎవరయితే 'వద్దు' అని అంటున్నారో వారు విలాసాల కొరకు ఏవిధంగా చేస్తున్నారో నేను రోజూ చూస్తునే వున్నాను. అందువలన యీ double standards లేకుండా చేయడానికి ప్రొహిబిషన్‌ను రద్దు చేయాలి rule by law అనే విధంగా వ్యవహరించండి. మనకు రావలసిన సదుపాయాల విషయంతో సెంట్రల్ గవర్నమెంటుతో సక్రమంగా మెలిగి, ప్రజల కృతజ్ఞతలు పొందండి లేకపోతే ప్రతిపక్షం వారు చెప్పిందే నిజమవుతుందని మనవి జేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ —గౌరవ సభ్యులకు ఒక మనవి. ఆయా పార్టీలకు చెందిన సభ్యులు తాము మాట్లాడదలచుకున్నప్పుడు తమ తమ పార్టీ విప్‌లద్వారా తమ పేర్లు పంపించవచ్చును ఇండిపెండెంట్ సభ్యులు తమ పేర్లను నాకు అందజేయవచ్చును. ఆ విధంగా చేస్తే బాగుంటుందని మనవి జేస్తున్నాను.

*శ్రీ జి రామస్వామి రెడ్డి (పెదకూరపాడు):-అధ్యక్షా, ఆర్థికమంత్రి గారు ప్రవేశ పెట్టిన బజ్జెటు డిమాండ్సును బలపరుస్తూ ప్రభుత్వ దృష్టికి కొన్ని విషయాలు తీసుకు రాదలచుకున్నాను. నిన్నటి రోజున చాలమంది గౌరవ సభ్యులు ప్రసంగించారు తమ ప్రసంగంలో వారు దేశంలో లంచగొండితనం విపరీతంగా పెరిగిపోయిందని ఆ పనులు కాలేదని, యీ పనులు కాలేదని, ప్రజలపై పన్ను పెరిగిపోయాయని చెప్పారు. అది వాస్తవమే అయితే అందుకు అవసరమైన నిర్మాణాత్మక మైన సూచనలు చేయవలసిన బాధ్యత మనమీద కూడ వున్నదని నేను మనవి జేస్తున్నాను. అంతేగాని, అనలు పన్నులు వేయకూడదని చెప్పడం భావ్యం కాదని చెబుతున్నాను. ఈ నాడు ఆంధ్ర దేశములో ముఖ్యంగా మధ్య తరగతి కైతాంగం ఎక్కువ పన్నుల భారానికి గురి అవుతున్నమాట వాస్తవమే.

అయితే యిందుకు మనం భయపడవలసిన అవసరంలేదు. ఈ పన్నుల బిల్లును మనం సెలెక్టు కమిటీకి రిఫర్ చేసుకుంటున్నాం. అక్కడ వారి అభిప్రాయాలను తీసుకుని, యిక్కడ శాసన సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలను తీసుకొని ప్రభుత్వం ఆ బిల్లును రైతాంగమునకు అనుకూలంగా వుండే విధంగా తయారు చేస్తుందనే విశ్వాసంతో నేను యీ సందర్భంలో కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. పన్నులు వసూలు చేసే ముందు రైతాంగానికి మనం కలుగజేయవలసిన సదుపాయాల గూర్చి మనం మరచిపోకూడదు వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు, ఎరువులు, సకాలంలో సరియైన పద్ధతి ద్వారా వారికి మనం అందించవలసి వుంది. గుంటూరు జిల్లా పొగాకు పంటకు ప్రసిద్ధి వహించినది. అది ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికే గాక, కేంద్ర ప్రభుత్వానికి కూడ లాభం వచ్చే పంట. కాని, అక్కడ రైతాంగం ఎన్నో యిబ్బందులకు యీ నాడు గురి అవుతున్నారు ముఖ్యంగా, బొగ్గు వ్యాపారస్తులు చేస్తున్న అన్యాయాలకు అంతూపొంతూ లేకుండా పోతున్నది. 20, 25 టన్నులు వుండే వాగన్‌లో నాలుగైదు టన్నులు తీసివేసి అమ్ముకొనడం, తూనికలు తక్కువ చేయడం, కమిషన్ అధికంగా తీసుకొనడం, ఆర్టిఫిషియల్ స్కార్సిటీని క్రియేట్ చేసి డిమాండును పెంచడం . . యీ విధంగా చేస్తున్నారు అందువలన యీ బొగ్గు సరఫరా విషయంలో నూటికి యాభై వంతులు సహకార సంఘాలకు యివ్వవలసిందని, తక్కిన యాభై వంతులు వ్యక్తులుగా నున్న డీలర్స్‌ను యివ్వవలసిందని చాలా మంది సభ్యులు సూచించడం జరిగింది ఇప్పుడున్న కమిషనుకూడ తగ్గించవలసినదని నేను రైతాంగం తరపున మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను బ్యారనులు కట్టించుకోవాలంటే బ్యారను లేకులు సకాలంలో రైతులకు అందడంలేదు దరఖాస్తులు పెట్టుకొన్న తరువాత ఒక సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో యివ్వడం జరుగుతోంది ఒక బ్యారనుకు టన్నులో 8 వ వంతుకంటె తక్కువలేకు యిస్తే సరిపోతుంది ఇది ఒక చిన్న పరిశ్రమవంటిది, రైతాంగానికి కావలసినది సకాలంలో అందజేయక పోవడం విచారకరం పెద్ద పెద్ద పారిశ్రామికులకు వంద టన్నులో, వేయి టన్నులో తెచ్చుకొనేశక్తి వున్నవారికి రైతాంగంకంటె ముందుగా సకాలంలో సరఫరాఅవుతున్నది అందువల్ల జింకు షీట్సు రైతులకు వెంటనే సప్లయి చేయించాలని కోరుతున్నాను ఇటువంటి వసతులు కలుగజేస్తే కొన్ని పన్నులు వేసినా ఫరవాలేదని నా ఉద్దేశం. రైతాంగం అనేక యాతిబాధలకు గురి అవుతున్నది. మెట్టప్రాంతాలలో సకాలంలో వర్షాలు పడక తగు ఫలసాయం రావడం లేదు కేవలం రాయలసీమే కాదు, గుంటూరు జిల్లాలోని మెట్ట ప్రాంతాలయిన సత్తెనపల్లి, నర్సారావుపేట, వినుకొండ, పల్నాడు తాలూకాలను కూడ ఆమప్రాంతాలుగా రాయలసీమతోపాటు సమానంగా చూడాలని కోరుతున్నాను. కరప్షను వున్నదనేది అందరూ సర్వసాధారణంగా చెప్పే విషయం కరప్షను ఎక్కడపడితే అక్కడ తాండవిస్తున్నది. ఎక్కడవుందో నిర్ధారణ చేయండ కష్టమైన పని. ఇచ్చినవాడు పుచ్చుకున్నవాడు తప్ప

మూడవవాడులేకుండా జరిగే పని యిది. కరప్షను వున్నదని అన్ని పార్టీల వారుకూడ ఒప్పుకుంటున్నారు దేశంలో అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించాలని ప్రభుత్వానికి ప్రత్యేకంగా వుద్దేశంవున్నప్పటికీ యిది సాధ్యమవుతుందో లేదో తెలియదు. దీనికి ముఖ్యంగా మోరల్ స్టాండర్డ్స్ వుండాలి. ఇది చాల తీవ్రమైనసమస్య. పరిపాలనలో వున్న యంత్రాంగాన్ని, ప్రజలను వేధించే యీ సమస్యను గురించి చర్చించడానికి అసెంబ్లీలో ఒకరోజు కేటాయించి చర్చించడం, ప్రత్యేకంగా ప్రతిపక్షనాయకులలో కూడ సంప్రదించడం అవసరమని నేను భావిస్తున్నాను దేశంలో యీనాడు అవినీతిని అరికట్టాలంటే ప్రతి ఆఫీసుకూ ఒక సి ఐ.డి ని వేసినా చాలదు. సి. ఐ. డి. లు కూడ సైతికంగా విలువగలవారు అయివుండాలి. వారిపై మళ్లా సి. ఐ. డి. లను వేయవలసిన అగత్యం లేకుండా ప్రభుత్వ ప్రతిపక్షాల సభ్యులందరూ కలిసి దీనిని సమూలంగా నిర్మూలన చేసే పద్ధతి ఆలోచించాలని ప్రభుత్వమునకు మనవి చేస్తున్నాను.

మనకు మూడు యూనివర్శిటీలు వున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీ, శ్రీవెంకటేశ్వర యూనివర్శిటీ, ఆంధ్ర యూనివర్శిటీల వైస్‌ఛాన్సలర్లు సమావేశమై నాలుగవ యూనివర్శిటీ కావాలనే ప్రతిపాదనను వ్యతిరేకించినప్పటికీ, మూడవ పంచవర్ష ప్రణాళికలోవున్న అవకాశాన్ని పురస్కరించుకొని నాలుగవ యూనివర్శిటీ స్థాపించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందుకు నేను హర్షం వెలిబుచ్చుతున్నాను. దీనికోసం క్రిందటి బడ్జటులోనే సూచనలు జరిగాయి. విద్యాకేంద్రం అయిన గుంటూరు ప్రాంతంలోనే యీ నాలుగవ విశ్వవిద్యాలయం స్థాపించాలని ప్రభుత్వానికి వున్నట్లు కొంతవరకు తెలిసింది. గుంటూరు 20 మైళ్ల దూరంలోవున్న అమరావతీ క్షేత్రంలో యీ యూనివర్శిటీని స్థాపిస్తే బాగుంటుందని నేను ప్రభుత్వానికి సలహాచెబుతున్నాను పురాతన బౌద్ధకాలం నాటినుంచీ నలందా, తక్షశిలతో సమానమై ఆ రోజుల్లో విజ్ఞానాన్ని వెదజల్లిన కేంద్రం అది. అక్కడ ఈ విశ్వవిద్యాలయం పెట్టినట్లయితే ఆ క్షేత్రాన్ని రిసోవేట్ చేసినట్లుగా వుంటుంది. ప్రపంచ ప్రఖ్యాతిచెందిన అమరావతిలో యీ విశ్వవిద్యాలయం పెట్టాలనే విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను.

రైతులకు కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీలు, షార్ట్ టరం లోన్సు యిస్తున్నాయి. కాని మీడియం టరం లోన్సు, లాంగ్ టరం లోన్సు యిచ్చే అవకాశం లేదు. మార్ట్‌గేజి బ్యాంకునుంచి అప్పు తెచ్చుకోవచ్చు. కాని 5, 10 సంవత్సరాల కాలయాపనపట్టే అవకాశం వున్నది. అందువల్ల, కో-ఆపరేటివ్ క్రెడెట్ బ్యాంక్స్ మీడియం టరం లోన్సు విరివిగా యివ్వడానికి ప్రభుత్వం శ్రద్ధ వహించవలసిందిగా కోరుతున్నాను. నిరుద్యోగ సమస్య తీరేటట్లుగా లేదు. దేశంలో అనేకమంది ఎస్ ఎస్.ఎల్.సి.లు, బి.ఎ.లు పాసై ఉద్యోగంలేక తిరుగుతున్నారు వారు సంఘానికి ఒక సమస్యగా తయారయ్యారు. ప్రభుత్వం ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ఛేంజిలద్వారా ఉద్యోగ వసతులు కల్పిస్తున్నప్పటికీ వున్న వారిలో 5 శాతం మందికూడ ఉద్యోగాలు చూపించలేకపోతున్నది. టెక్నికల్

ఎడ్యుకేషను అభివృద్ధిచేయడానికి ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం అవసరం కాని తగు శ్రద్ధ తీసుకోవడం లేదు

వృద్ధులకు, వికలాంగులకు పెన్షనుగా యివ్వడానికి కొంత డబ్బు కేటా యించారు. వయసు 70 సంవత్సరాలనుంచి 60 సంవత్సరాలకు తగ్గించారు. ఇదికూడ హర్షించవలసిన విషయం ఇందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తూ మీకు యీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు చెబుతూ సెలవు తీసుకుంటున్నాను

* శ్రీ కె. సత్యనారాయణ (రేపల్లె) —అధ్యక్షా, నిన్న ప్రతిపక్ష ఉపనాయ కులు ప్రణాళికా కాలంలో మనకున్న targets ను ఏ మేరకు సాధించు కున్నాము, భారతదేశంలో మన స్థానం ఎన్నోది అనే విషయాలు ఆంధ్రదేశం లోని ఉత్పత్తి లక్ష్యాల దృష్ట్యా విపరించి చెప్పారు. బ్రహ్మానందరెడ్డిగారి ఉప న్యాసం, ప్రభుత్వం యిచ్చిన ఆర్థిక పరిశీలన మున్నగు అనేక నివేదికలు చూస్తే ప్రధానంగా ఒక విషయం లోపిస్తోందని నా అభిప్రాయం. ఈనాడు మనం రెండు ప్రణాళికల వమలుచేసుకొని మూడవ ప్రణాళిక రెండవ సంవత్సరంలో వున్నాము ఈ దశలో నాగిరెడ్డిగారు చెప్పినట్లు మన ఉత్పత్తిలక్ష్యాలు ఏ స్థితిలో వున్నాయో పరిశీలించవలసియున్నది. మంచి చెడ్డలు చూచి ఉత్పత్తి నభివృద్ధి చేసి మన దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనం చేయవలసిన ప్రధానమైన మార్పుల గురించి కూడ ఆలోచించవలసియున్నది. ఈనాడు బడ్జెటు ప్రవేశపెట్టి నప్పుడు గత 12 సంవత్సరాలలో—రెండు పంచవర్ష ప్రణాళికలు ముగిసి, మూడవ ప్రణాళిక రెండవ సంవత్సరంలో వున్నాము కాబట్టి—ఆంధ్రదేశం లోని ప్రజల జీవన పరిస్థితులు ఏమిటి; ఎంతవరకు అభివృద్ధి జరిగింది అనేది ప్రధా నంగా గమనించవలసియున్నది. ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ కూడా ఆంధ్రదేశంలోని 2½ కోట్ల ప్రజల అభివృద్ధికోసం, వారి జీవన స్థితిగతులు బాగుచేయడంకోసం. భావిపౌరుల క్షేమంకోసం, భవిష్యత్తుకోసం మనం త్యాగం చేయాలని ప్రభుత్వపక్షంవారు చెప్పవచ్చు. వారికోసం పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించాలని చెప్పవచ్చు. కాని, ఆంధ్రదేశంలో వున్నటువంటి ప్రజల జీవన స్థితిగతులు ఏ విధంగా వున్నాయో గమనించాలి. మొదటి ప్రణాళికా కాలంలో ఏస్థితి వున్నది, రెండవ ప్రణాళిక ఆరంభంనాటి స్థితిగతులు యీనాడు వున్నాయా అనేది చూడాలి.

జాతీయ సంపద పెరిగిందని అనుకుంటున్నాము. అట్లాగే ఆంధ్ర రాష్ట్రంలో కూడా సంపద పెరిగిన మాట నిజం. అయితే పెరిగిన సంపద ఎవరికి చేరుతోంది, ప్రజలందరికి సమాన స్థాయిలో అందుతోందా అనేది గమనించాలి. మన రాష్ట్రంలో బక్కచిక్కిన రైతాంగం మాటికి 70, 80 మంది ఉన్నారనేది మనకు తెలుసు. అదనపు భూమి శిస్తు బిల్లుపై మాట్లాడుతూ అనేకమంది మిత్రులు, ప్రతిపక్ష నాయకులు రైతుల రాబడి, ఖర్చులు మొదలైన ఎన్నో విష యాలు చెప్పారు. ఆ వివరాలన్నింటిలోనికి నేను పోను, భూమి లేకుండా వ్యవసాయంపైనే ప్రధానంగా జీవించే వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో

మన రాష్ట్రంలో ఉన్నారని అందరికి తెలుసు. భారతదేశంలో వ్యవసాయ కార్మికులు పంజాబులోను, ఆంధ్రలోను ప్రధానంగా ఉన్నట్లు ప్రభుత్వం నియమించిన Agricultural Labour Enquiry Committee Report, మొదటిది, రెండవదికూడ స్పష్టం చేస్తున్నవి. జనాభాలో నూటికి 85, 45 మంది వరకు ఆంధ్రదేశంలో వ్యవసాయ కార్మికులున్నట్లు మనకు కనబడుతోంది మొన్ననే విశ్వనాధంగారు మాట్లాడుతూ గ్రామసీమలలో వారి పరిస్థితులను గురించి చెప్పారు ప్రభుత్వ పక్షంనుంచి మాకూ హృదయం ఉంది, మేమూ శ్రమైతు కుటుంబాలనుంచి వచ్చాము, మాది శ్రమైతు మంత్రివర్గమే అంటూ చెప్పారు అయితే గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్న వ్యవసాయ కార్మికుల పరిస్థితి ఎట్లా ఉన్నది. ఏమైనా మెరుగు అయినదా అనేది పరిశీలించవలసిఉంది. వ్యవసాయ కార్మికులనేవారు సమాజంలో అట్టడుగున నికృష్టమైన జీవితం గడుపుతున్నవారు, వారి పరిస్థితి రెండు ప్రణాళికలై మూడవ ప్రణాళికలోని రెండవ సంవత్సరం వచ్చిన తరువాత ఎట్లా ఉందో పరిశీలించాలి. ఈ విషయంలో Agricultural Labour Enquiry Committee Reports రెండు మనముందున్నాయి 1956-57 తరువాత తిరిగి ఎటువంటి రిపోర్టు రాలేదు. ఆంధ్రలో వ్యవసాయ కార్మికుల స్థితిగతులను పరిశీలించడానికి ఏ రకమైన machinery లేదు. 1956-57 వరకు ఉన్న రెండవ Agricultural Labour Enquiry Committee Report చూస్తే ఆంధ్రలోని వ్యవసాయ కార్మికుల స్థితిగతులను గురించి కొన్ని విషయాలు తెలుస్తాయి. వ్యవసాయ కార్మికులకు పనిలేనిరోజులు ఈ కాలంలో పెరిగాయని వారు రిపోర్టులో ఉదహరించారు. మగవారికి 121 రోజులు స్త్రీ కూలీలకు 191 రోజులు సంవత్సరంలో పని లేదని వారు చెప్పారు తక్కువ భూమి కలిగిన వ్యవసాయ కూలీలు ఈ కాలంలో భూమిని పోగొట్టు కున్నారని ఆ నివేదికలో స్పష్టం చేసారు. ఆంధ్ర దేశంలో భూమిలేని వ్యవసాయ కార్మికుల సంఖ్య 1950-51లో 58 71 o/o ఉంటే 1956-57 నాటికి 65 74 o/o కు పెరిగిందని కూడా వారు చెప్పారు. వ్యవసాయ కార్మికుల సగటు కుటుంబ ఆదాయం 1950-57లో రు. 65 లు అయితే 1956-57లో రు 29లకు తగ్గిందని చెప్పవచ్చును అంటే అర్థం ఏమిటి? ఈకాలంలో వ్యవసాయ కార్మికుల జీవనస్థితిగతులు అధ్వాన్నమై ఉన్న కాస్త కొండ్రను తాకట్టు పెట్టుకునో అమ్ముకునో బ్రతుక వలసి వచ్చిందని స్పష్టం అవుతోంది వ్యవసాయ కార్మికులకు ముట్టుతున్న కూలిని తీసుకుంటే సగటున 1950-51లో రు. 1.09 లు ముట్టితే 1956-57లో రు. 0.97లు మాత్రమే ముట్టినట్లు లెక్కలు తేలాయి. భారతదేశం మొత్తంలో వ్యవసాయ కూలీల వేతనాలు తగ్గాయి. భారతదేశంలోని మిగతా రాష్ట్రాలన్నింటిలో కంటే ఆంధ్రలో వ్యవసాయ కూలీల వేతనాలు పెచ్చుగా తగ్గినాయని తెలుస్తోంది వ్యవసాయ కూలీల కుటుంబ సగటు ఆదాయం భారతదేశంలో రు 487లు వుంటే ఆంధ్రలో రు. 427 లు మాత్రమే ఉంది. వ్యవసాయ కూలీల రుణభారం గురించి కూడా వారు చెప్పారు. ఇది అందరు గమనించవలసిన విషయము. 1951లో సగటున రు 59 లు రుణభారం వుంటే 1956-57కు రు 102లకు పెరిగిందని నివేదికలో స్పష్టం చేసారు. అనేక రకాలయిన సహకార సంఘాలు

పెట్టాము, అప్పులు ఇస్తున్నామని అనవచ్చు ఆనిపేదికలో స్పష్టం చేసినట్లు, వ్యవసాయ కార్మికులకు సహకార సంఘాల ద్వారా, ఈ Co-operative mechanism ద్వారా ఏమీ అప్పు ముట్టడం లేదని స్పష్టం అవుతోంది అందుచేత అప్పుకావాలంటే పెచ్చుపడ్డీ రేట్లమీదనో నాముల జట్టీల పద్ధతి మీదనో ఆధారపడవలసి వస్తోందని స్పష్టం అవుతుంది మానెడుకు సోలెడు గింజలు కొలిచే నాముల పద్ధతి మీద అధారపడడమంటే వారి స్థితి గతులు ఎట్లా ఉన్నాయో ఊహించుకోవచ్చు. విపరీతమైన వడ్డీ రేట్లకు నాములకు జట్టీలకు తేవడంవల్లనే వారి రుణ భారం రెట్టింపు అయినదని మనకు కనబడుతుంది. మొదటి ప్రణాళిక అంతానికి వ్యవసాయ కార్మికుల స్థితి గతులు ఇట్లా ఉన్నాయి రెండవ ప్రణాళిక అంతానికి ఈ నాటికి నివేదికలు లేవు ఈ లోపులో ఇంకా ధరలు పెరిగాయి వారి జీవన పరిస్థితులు ఇంకా క్షీణించాయని వారి నిత్యజీవితములోని విషయాలనుబట్టి చెప్పగలను ఇటువంటి స్థితిగతులు ఉండడానికి కారణం ఏమిటి? ఈ కాలంలో ప్రభుత్వంలో వున్న పాలకవర్గ పార్టీ వ్యవసాయ కార్మికుల జీవనస్థితి గతులను బాగు చేయడానికి ఏ చర్యలు తీసుకున్నారు? ఈ నాడు భూములను పోగొట్టుకున్నారన్నా కూలిరేట్లు తగ్గాయని అన్నా మన విధానంలో అతి ప్రధానమైన లోపం ఉందని నేను స్పష్టం చేస్తున్నాను. కవులుదారీ చట్టం తీసుకు వచ్చారు కాని దానివల్ల కవులుదారులకు మేలు జరిగే బదులు భూమినుంచి వెళ్లగొట్టబడ్డారు పది సంసత్సరాలనుంచి బంజరు భూములను సాగు చేసుకుంటున్నవారు కూడా భూములనుంచి వెళ్లగొట్టబడ్డారు ఇతర వివరాలలోనికి పోనవసరం లేదు. రివెన్యూ డిమాండు సందర్భంలో ఆ విషయాలలోనికి పోవచ్చును. లంక భూములను వేలాం ద్వారా రాజకీయ బాధితులకు ఇవ్వాలనే పేరుతో అనేక ప్రాంతాలలో వెళ్లగొట్టడం జరిగింది, వ్యవసాయ కార్మికుల వేతనాలగురించి ఇందాక ఒక ప్రశ్న వచ్చింది. ప్రభుత్వం కనీస వేతనాలు నిర్ణయించారని అన్నారు ఆంధ్ర రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో వున్న రేట్లకంటే తక్కువ రేట్లు నిర్ణయించి అమలు చేయడానికి పూనుకుంటున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు ఉన్నాయా లేదా అని చూడకుండా ఉన్న రేట్లకంటే తక్కువ రేట్లు నిర్ణయించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కృష్ణా బారేజి క్రింద ఉన్న బంజరు భూములను వేలం వేయడం గురించి యిది ఎరకు చెప్పాను ఆ సందర్భంలో ప్రభుత్వం ఆలోచిస్తోందనీ యింకా నిర్ణయం జరగలేదని చెప్పారు. ఈ నాటికి నిర్ణయం తీసుకోలేదు. ఆ భూముల వేలం ఆర్డరు సస్పెన్షన్‌లోనే ఉన్నది. వ్యవసాయ కార్మికుల స్థితిగతులు అభివృద్ధి కావాలంటే ఒక నిర్దుష్టమైన, బీదలకు అనుకూలమైన, భూమినుండి వారిని వెళ్లగొట్టడానికి అవకాశం లేని విధానాన్ని ప్రభుత్వం అమలు జరపాలని మనవి చేస్తున్నాను.

అలాగే టునేత కారిశ్రికులని స్థితిగతులను గురించి చెప్పవలసి ఉన్నది. తె గాణాన్ని మినహాయించి ఆంధ్రదేశ్ ప్రాంతంలో 5 లక్షల మగ్గాలున్నాయి. దాదాపు 5 లక్షల మనోది చేనేతకర్మికులన్నారు. నూలు ధరలు పెరిగాయి. యుద్ధా

పూర్వం ఉన్న రేట్లకంచె 5 రెట్లు పెరిగాయి. ఈనాడు 24 రూపాయలుంది. మొదటి ప్రణాళిక ప్రారంభించినప్పుడు నూలు ధర 11 రూపాయలుండేది రెండవ ప్రణాళిక ప్రారంభించేటప్పటికి 22 రూపాయలు అయినది. ఈనాడు 20వ నంబరు నూలు 24 రూపాయలు అమ్ముతున్నది. సన్న నూలు ధర యింకా పెరిగింది. రంగుల ధర విపరీతంగా పెరిగింది. అది మనకు తెలిసినదే, ధరల పెరుగుదల వల్ల గుడ్డ విడుదల కాక సొసైటీలలో నిలవ ఉండిపోయింది. సొసైటీలకు యివ్వవలసిన borrowing capacity వర్కింగు కేపిటల్‌కి రిజర్వు బ్యాంకు అప్పులు చాల పరిమితంగా ఉంది. అవసరమైన మేరకు రాకపోవడం వల్ల సొసైటీలో గుడ్డ నిలవ ఉంది నేత మానివేసే స్థితిలో ఉన్నారు. గుడ్డ విడుదల కాక అనేక అవస్థల పాలయారు. ప్రభుత్వం యివ్వవలసిన రిబేటు నెలల తరబడి యివ్వడం లేదు నేను షార్టు నోటీసు క్వశ్చనుకు నోటీసు యిచ్చాను. రిజెక్టు చేయబడి మామూలు ప్రశ్నగా వచ్చింది. గుంటూరు జిల్లాలో ప్రభుత్వం మూడు లక్షల రూపాయలు 10-11 మాసాలుగా చేనేత సొసైటీలకు యివ్వవలసి ఉంది. ఇవ్వవలసిన రిబేటును ప్రభుత్వం యివ్వక పోవడం, borrowing capacity చాల పరిమితంగా ఉండడం, నూలు ధరలు, రంగుల ధరలు పెరిగితే గుడ్డ విడుదల కాక చేనేత కార్మికుల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయి. అందువల్ల అట్ట అడుగున వర్గాల జీవితాన్ని బాగు చేయడానికి కేటాయింపులలో ప్రధానమైన మార్పు చేయాలని కోరుతూ ముగిస్తున్నాను.

* శ్రీ జి. సంజీవరెడ్డి (సిరిపూర్) — అధ్యక్షా. ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు 62-63 గురించి మొత్తం ఖర్చు సెంట్రల్ ప్లాను ప్రకారం 8 కోట్ల చిల్లర చేర్చుకుంటే 58.30 లక్షలు అవుతుందని మనవి చేస్తున్నాను. దానిని అప్పుల ద్వారా, అడ్వాన్సుల ద్వారా సెంట్రల్ ఎయిడ్ ద్వారా మన ప్రభుత్వం కనీసం 33.97 లక్షల వరకు వేసుకుంటున్నారు. మొత్తం డబ్బు రెవిన్యూ క్రింద 16 కోట్లున్నాయి. ఇంత పెద్ద మొత్తాన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుపెడుతున్నామంటే ప్రశంచించవలసిన విషయం. దేశానికి మన రాష్ట్రానికి అది ముఖ్యమైన విషయం. ఆదాయం లేకపోయినా రిస్క్ తీసుకొని ప్రజల అభివృద్ధికోసం ఖర్చు పెడుతున్నందుకు ఆర్థిక శాఖ మంత్రిగారికి హృదయ పూర్వక అభివందనలు అర్పిస్తున్నాను.

(Sri K. Punnayya in the Chair)

పన్నులను వేసుకొని అయినా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకొని వెళ్లే ప్రయత్నం చేస్తున్నాం. ఆదాయం లేనప్పుడు పన్నులు వేయక తప్పదు. పన్నులను వేసిన తరువాత మన ప్రభుత్వం ఏమైనా దుబారా చేస్తే దానిని సరిదిద్దు కోవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. దుబారా ఖర్చు గురించి ప్రతి సభ్యుడు చెప్పింది నిజం కాకపోవచ్చు. ఆ విషయం ప్రభుత్వానికి నచ్చకపోవచ్చు. అయినా వారు సూచించే విషయాలన్నీ నోట్ చేసుకొని భవిష్యత్తులో అమలు చేయడానికి అవకాశం ఉంటే ప్రయత్నం చేయాలని మనవి

చేస్తున్నాను. మనం 11⅛ కోట్ల రూపాయలు జనరల్ అడ్మినిస్ట్రేషనుకు ఖర్చు పెడుతున్నాం. దానిలో కొంత మిగులు చేయడానికి అవకాశం ఉందని నా విశ్వాసం. సెక్రటేరియటు పద్ధతిని బ్రిటిష్‌వారు పెట్టిపోయినారు. దానినే నేటికినీ అవలంభిస్తున్నాం దానిని మార్చడానికి అవకాశం ఉన్నదా? నాకు తెలిసినంతవరకు యింతకు ముందు రెండు మూడు కాన్ఫరెన్సులు ప్రభుత్వాలవారు చర్చ చేశారు. కొంతమంది తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు సెక్రటేరియటును రద్దుపరచి డైరక్టరేటును పెట్టుకోవాలి. డైరక్టరేటుకు మంత్రిగారికి మధ్య సెక్రటేరియటు అనవసరం, సెక్రటేరియటును రద్దుపరస్తే యీ పద్దు క్రింద అయే ఖర్చును మిగుల్చుకోడానికి అవకాశముంది. అధికార వికేంద్రీకరణలో సంజీవరెడ్డిగారి నాయకత్వం క్రింద ఆంధ్రప్రదేశ్ భారతదేశంలో మంచిపేరు తెచ్చుకుంది భారతదేశాన్ని క్రొత్త దోవలో నడిపించడానికి ఆంధ్రప్రదేశ్‌కు మరొక అవకాశం లభించింది ఒకసారికాకుండా phase by phase అబాలిష్ చేయవచ్చును. ఉదాహరణకు లేబర్ డిపార్టుమెంటు ఉంది. దానికి లేబర్ కమీషనర్ Head of the Department ఆయన సెక్రటరి మటుకు రిపోర్టు పంపితే దానిపైన సూపరిండెంటు నోటు పెట్టడం మరల అసిస్టెంటు సెక్రటరీ, డిప్యూటి సెక్రటరీ, సెక్రటరీ చూచిన తరువాత మంత్రిగారి వద్దకు వస్తుంది. ఈ red-tapism పెరగడంవల్ల ఎవరికీ వచ్చేలాభంలేదు, ఖర్చుమాత్రం అవుతుంది. అందుచేత మంత్రిగారికి లేబరు కమిషనర్ గారికి డైరెక్టుగా సంబంధం పెట్టుకొని మధ్యవారిని తీసివేస్తే ఖర్చుమిగులుతుంది. దానిని ఒక డిపార్టుమెంటులో అమలుపరచి ఫలితాలు చూస్తే తెలుస్తుంది. ఆవిధముగా చేయాలని నామనవి. ప్రభుత్వంవారు ప్రతిసారి అధికార వికేంద్రీకరణ గురించి చెబుతారు అయినప్పటికి జనరల్ అడ్మినిస్ట్రేషన్ అంతా మంచికో చెడ్డకో నాకు తెలియదు కాని చీఫ్ సెక్రటరీ చేతిలోనే పెట్టారు అతని మీద ఒక్కొక్కసారి నాకు దయకలుగుతుంది. ఆయన R. T. C చైర్మన్, Anti-Corruption ఇండస్ట్రియల్ ప్రోగ్రాం, అని ఎంతోబరువును అతనిమీదపెట్టి efficient గా పనిచేయాలంటారు. ఆవిధముగా ఎక్కడనుంచిపోయినా సెంట్రలైజేషను తప్పడంలేదు. ఇది మనం అనుకొన్నవిధానానికి విరుద్ధం. అందుచేత ఒక వ్యక్తి మీద యింతపెద్ద బరువు పెట్టి concentrated గా ఒకరి అభిప్రాయం మీదనే ప్రభుత్వం నడవడం బాగా ఉండదని మనవి చేస్తున్నాను. దీనిని మార్పు చేయకపోతే State progress దెబ్బ తింటుందని మనవిచేస్తున్నాను. ఒక కొత్త Industry ని పెట్టాలంటే Official level లో Industries Department Secretary తోను Chief Secretary తోను negotiations జరపాలి. Industries Department Secretary గారికి పూర్తి బాధ్యత, అధికారంవుంటే ఆయనకువున్న శక్తిని, కాలాన్ని వినియోగించి కొత్త Industries మన ప్రాంతములో పెట్టించడానికి ప్రయత్నము చేయగలుగుతాడు. Chief Secretary గారు R. T. C. కి Chairman గా వున్నారు. ఆయన క్రింద Anti-Corruption Department వుంది. General Administration Department వుంది. ఇన్ని

డిపార్టుమెంట్సును deal చేయడము సాధ్యముకాదని మనవిచేస్తున్నాను R. T. C. విషయము చాలమంది మిత్రులు ఇరు పక్షాలనుంచి చెప్పారు. ఒక చోట centralise అయిన Power ను decentralise చేయడం చాల అవసరము. లేక పోతే Administration Level లో ఒక Additional Chief Secretary ని వేసి Work efficient గా నడిచేటట్లు చూస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్ర ఆదాయము industrialisation ద్వారానే పెరగాలని అందరు ఒప్పు కొన్నదే. దాని ద్వారానే మన దారిద్ర్యము దూరము అవుతుంది. Private sector లో నడిచే కొన్ని industries వున్నవి కోట్లకొలది రూపాయలు Shares గా అయితేనేమి, అప్పులుగా అయితేనేమి, Working Capital గా అయితేనేమి ప్రభుత్వము యొక్క డబ్బు ఈ Private Industries లో వున్నది. కాని ఆ Industries మీద ప్రభుత్వానికి ఎటువంటి Control లేదని మనవి చేస్తున్నాను. ఆల్విన్ ఫ్యాక్టరీలో ప్రభుత్వానికి 49% Shares వున్నవి. ఆస్ బెస్టాస్ కంపెనీలో 30% కంటె ఎక్కువ Shares వున్నవి సిరిపూర్ పేపరుమిల్సులో దాదాపు 4 కోట్ల రూపాయలు Shares ద్వారాను, 2, 3 కోట్ల రూపాయలు అప్పుల ద్వారాను ప్రభుత్వము యొక్క డబ్బు వున్నది ప్రభుత్వము యొక్క పెట్టుబడిని Safeguard చేయడానికి ఇంతకుముందు Finance Secretary గారిని Director గా వేసేవారు ఆయన తన duties చేసుకొంటూ 5, 10 కార్ఖానాలకు Director గా వుండేవారు Director's Meeting అయినపుడు ఆ Proceedings తో పోయి Meeting కు attend అయే వారు. ఆ Reports చదివాను. ప్రభుత్వము తరపున వెళ్లిన డైరెక్టరుగారు Director's Meeting లో కూర్చొని ప్రభుత్వము యొక్క Interests ను కాపాడినట్లు ఇంతవరకు ఒక్క రిపోర్టుకూడ చదవలేదు Industries తో దగ్గర సంబంధము వుండుటచే వాకు తెలుసు ప్రతి సంవత్సరం Balance Sheets చదువుతూవుంటాను కాబట్టి Government interests కాపాడుకోడానికి సరియైన ఏర్పాటు జరగలేదని మనవిచేస్తున్నాను ఈ మధ్య అసెంబ్లీ మెంబర్సు కొంత మందిని Director's గా వేశారు. గవర్నమెంటు Funds ఎంతవున్నవి, గవర్నమెంటు పాలసీ ఏవిధముగా వున్నది అనే విషయాలు వారికి చెప్పలేదు. ఏ ఖర్చును గవర్నమెంటు డైరెక్టరు oppose చేయాలి, ఏ ఖర్చును approve చేయాలనే విషయాలు చెప్పకుండా వారిని అక్కడకు పంపితే ప్రభుత్వము యొక్క పాలసీని అనుసరించి మాట్లాడడానికి వీలుండదు. గవర్నమెంటు తరపున Represent చేసినట్లు వుంటుంది గాని దానివల్ల ఏమీ ప్రయోజనమువుండదు గవర్నమెంటు manage చేసే Industries కొన్ని వున్నవి. Sugar Factory, సింగరేణి కాలరీస్, కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ వగైరాలు వున్నవి. బెల్లంపల్లిలోని హైదరాబాదు కెమికల్ అండ్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరిని ప్రభుత్వము తీసుకొనుటకు ముందు నష్టములో నడిచేది. ప్రభుత్వము తీసుకొన్న తరువాత లాభాలు వస్తున్నవి ఆ ఫ్యాక్టరీ యొక్క ఆఫీసరు అక్కడి విషయాలు తెలుసుకొని నడపడం ప్రారంభించాడో లేదో ఆ ఆఫీసరును transfer చేసి ఇంకొక ఆఫీసరును వేశారు. ఇవాళ ఆ ఫ్యాక్టరీకి 25 లక్షల నష్టమువచ్చినది.

ఇప్పుడువచ్చిన ఆఫీసరు ఇతర డిపార్టుమెంట్సులో ఆఫీసరుగా వుండేవారు మేము బోనసు అడిగితే 25 లక్షల రూపాయల నష్టమువచ్చినదని డైరెక్టరుగారు చెప్పారు. పోయిన సంవత్సరము బోనసు వచ్చినది. ఈ ఫ్యాక్టరీని ప్రభుత్వము తీసుకొన్న రెండు సంవత్సరాలవరకు లాభాలు రాలేదు. అక్కడవేసిన ఆఫీసరుకు అనుభవము వచ్చినప్పటి నుంచి లాభము రావడం ప్రారంభమయినది అంతట్లోకి ఆయనను transfer చేసి కొత్త ఉద్యోగిని తీసుకొనివచ్చి వేశారు ఇక గవర్నమెంటు సెంట్రల్ ప్రెస్ వుంది. అక్కడ మొట్టమొదట 900 మంది పనిచేసేవారు ఒకే Shift వుండేది. 12 లక్షల Production వుండేది ఇప్పుడు 2 Shifts చేశారు 16 గంటలు నడుపుతున్నారు 900 మంది Workers నుంచి 1500, 1600 మంది Workers వరకు పెంచారు. కాని Production 11 లక్షలు మాత్రమే వున్నది. Workers మీద ఖర్చు పెరిగింది. Cost of Production పెరిగినది Workers యొక్క strength పెరిగింది. ఒక shift వున్నప్పుడు 10 మంది Officers వుంటే ఇప్పుడు 20 మంది ఆఫీసర్సు వున్నారు. డైరెక్టరు గారి వద్దకుపోయి ఇది ఏమిటిఅని అంటే Special Officer దీనికి బాధ్యుడు అని అన్నారు ఆయనను అడిగితే "ఏమిచేయాలి Assistant Directors co-operate చేయడములేదు" అని అన్నారు ఈ ఆఫీసరుల కొట్లాటలవల్ల ప్రజల యొక్క లక్షల రూపాయలు నాశనము అవుతోంది. దీని విషయములో చర్యలు తీసుకొనడానికి ఒక Enquiry Committee ని ఏర్పాటు చేయాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రములో కొన్ని Industries మూతపడి వున్నవి బొంబాయి రాష్ట్రములో ఏ Industry మూతపడినాసరే Unemployment Relief Act క్రింద ఆ ఫ్యాక్టరీలను తెరవడానికి అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టి వాటిని తెరుస్తారు అది బొంబాయి రాష్ట్రములో అమలులో వున్నది. ఇక్కడకూడ అలాంటిది పెట్టగలిగితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. Labour policy విషయంలో కేంద్ర ప్రభుత్వము, రాష్ట్ర ప్రభుత్వము చేసిన తీర్మానాలు మన industries విషయంలో అమలులోనికి రాలేదని మనవి చేస్తున్నాను. 'Workers participation in the management' అనే సిద్ధాంతాన్ని లేవదీశారు. దానిని అమలుపెట్టాలంటే దేశంలో production పెరగాలి. వర్కర్స్‌ను భాగస్వాములుగా పరిగణించాలి ఎఫిషియన్సి పెరగాలి. అప్పుడే workers తమ బాధ్యతను గుర్తించగలరు. వాటినన్నింటిని ఆచరణలో పెట్టటానికి సిద్ధాంతాల రూపంలో స్కీములు తయారు చేశారు. 'Workers participation in the management' అనే సిద్ధాంతాన్ని పావుకార్లు అమలులో పెట్టినా పెట్టకపోయినా, private sector లో పెట్టినా, పెట్టకపోయినా కనీసం public sector లోనైనా అమలుజరిపిస్తే బాగుంటుంది. P. W. D. వుంది. Electricity Department వుంది ప్రాగాటూల్స్ కార్పొరేషన్ వుంది, హైదరాబాద్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ ఫ్యాక్టరీ వుంది. రాజమండ్రి పేపరు మిల్లు వుంది. పీటన్నింటిలో workers ను భాగస్వాములుగా గుర్తించి joint management councils ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. కొన్ని industries లో లాభం వచ్చినా workers కు బోనస్

ఇవ్వటంలేదు. సిరిపూర్ పేపర్ మిల్లు తీసికొంటే అక్కడ ఈ సంవత్సరం గ్రాస్ ప్రాఫిట్ 98 లక్షల రూపాయలు వచ్చింది. 88 లక్షలు net profit వచ్చింది. కనీసం 8 లక్షలు అంటే 2 మాసాల బోనస్ ఇవ్వమని కోరినా బిర్లా మేనేజిమెంట్ వారు ఇవ్వటానికి సిద్ధంగా లేరు. ఆ విషయాలు Labour Minister గారికి తెలుసు. ప్రభుత్వానికి దానిలో వాటా వుంది. ప్రభుత్వం చెప్పినా వారు వినటంలేదు "కావాలంటే మీరు కోర్టుకు వెళ్ళండి, మేము సుప్రింకోర్టుకు వేడతాము. అప్పుడు మీకు బోనస్ రావటానికి పది సంవత్సరాలు పడుతుంది, అప్పటికి మా management వుంటుందో, ఉండదో అప్పుడు వస్తే చూసుకొంటాం" అని చెబుతున్నారు ఈ విషయాలన్నీ ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచించి workers కు న్యాయం కలిగేవిధంగా ప్రయత్నాలు చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

(శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి (ఆలూరు) —అధ్యక్షా ! ఆర్థికమంత్రి 1962-63 సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెటు ఖర్చులకు మించి వున్నట్లుగా నేను భావిస్తున్నాను ఆ లోటును భర్తి చేయటానికి కొత్త పన్నులు వేయాలని కూడా వారి అభిప్రాయము. అలాకాక వచ్చే ఆదాయంలోనే ఏదో విధంగా సర్దుబాటు చేసుకొంటే సరిపోతుందని నేను అభిప్రాయపడుతున్నాను. కేవలం బడ్జెటును సక్రమంగా, సకాలంలో వినియోగించి పనులు చేస్తేనే ప్రజలకు ఉపయోగపడుతుంది జిల్లాలలోని కార్యక్రమాలకు కేటాయించిన డబ్బు చివరి నెలలో అంటే మార్చి నెలలో అందటంవల్ల ఆ ఒక్క నెలలో ఆ డబ్బునంతా ఖర్చుపెట్టటానికి వీలులేకుండా వుంటున్నది. పదకొండు నెలలు పనిలేక చేయవలసిన పని ఆ ఒక్క నెలలో చేయటం అంటే చాలా కష్టం. ఆ ఒక్క నెలలోనే కట్టడాలు పూర్తి కావాలనటంవల్ల, పనులు త్వరత్వరగా చేయటంవల్ల, ఆ quality చాల తక్కువగా వుంటున్నది. M. L Cs' Quarters చూస్తే అవి సిమెంటుతోనే కట్టారు. అయినా సున్నంతో కట్టిన వాటికన్నా అధ్వాన్నంగా వున్నాయి. అప్పుడే ఒకసారి రిపేరుచేయటం కూడా జరిగింది. ఆవిధంగానే కడెం ప్రాజెక్టు వర్షాభారంవల్ల పోయిందని ఇంజనీర్లు చెప్పారు. ఎన్నో వందల సంవత్సరాలక్రితం గోదావరిపై కట్టిన ప్రాజెక్టు ఎంత వర్షానికి కూడా నిలచి ఏ ప్రమాదమూలేక అలాగే వున్నది. కనుక తొందరపడి పనులు చేయటంవల్ల దానియొక్క quality దెబ్బ తింటున్నదని మనవిచేస్తున్నాను,

మన రాష్ట్రంలో చేనేత సహకారసంఘం అని, గీత పారిశ్రామికుల సంఘం అని, దంపుడుబియ్యపు సంఘం అని యిలా అనేకం వున్నాయి. వీటికి కొంత డబ్బు కేటాయించటం జరుగుతున్నది కాని వాటిలో సక్రమంగా పని జరుగుతున్నదా? వాటిలోని members కు లాభం కల్గుతున్నదా అని ఎవరూ చూడటంలేదు. ప్రభుత్వం పెట్టిన సీడ్ ఫారమ్స్, డైరిఫారమ్స్‌లో కూడ పనులు సక్రమంగా జరగటంలేదు. సీడ్ ఫారమ్‌లో రు. 11 లక్షలు నష్టం వచ్చిందని చెప్పారు ఎన్నో అవకాశాలు వుండి, సౌకర్యాలు వున్న ప్రభుత్వపు సీడ్ ఫారమ్‌కు నష్టంరావటం ఏమిటి? సకాలంలో డబ్బు అందకపోవడమో

year 1962-63.

లేక ప్రభుత్వ సిబ్బంది పట్టుదలతో పనిచేయకపోవటమో కారణం అనుకొంటాను. ఒక ఆలోచనా పథకం లేకుండా ఖర్చుపెట్టటంవల్ల కూడా డబ్బు దుర్వినియోగం అవుతున్నది. వరదన్నపేటలో పూనా రెడ్డి అనే చెఱువు వుంది. 8౫ లక్షల రూపాయలు ఖర్చుచేసి ఒక కాలువ త్రవ్వించారు. కాని దానివల్ల ప్రజలకు ఏమీ లాభంలేదు ప్రజలు చేసుకొన్న విజ్ఞాపనలు ఏమయ్యాయో తెలియదు. వీటిని పరిశీలించటానికి ఒక Audit Party వుంటుంది వారి పని కేవలం కాగితాల మీద దస్కతులు వున్నాయా లేవా అనిచూడటం ఆదస్కతు ఎవరిదైనా వారికేమిసంబంధంలేదు. ఏదైనా ఒక మిషను కొనబడిందని రసీదు వుంచేచాలు. మిషను లేక పోయినా వారికి సంబంధంలేదు. కాని మిషన్ వుండి రసీదు లేక పోతే ఒప్పుకోరు. కేవలం వారికి కాగితాలపై అంకెలు వుంచేచాలు. మన ప్రభుత్వం మద్యపాన నిషేధాన్ని ప్రవేశపెట్టింది. దానిని రద్దు చేయవలసించని కోరితే అది మహాత్మగాంధీ గారి సిద్ధాంతాలకు వ్యతిరేకం అంటారు మహాత్మాగాంధీ చెప్పినవన్నీ వీరు చేస్తున్నారా అని అడుగుతున్నాను. గాంధీగారు ప్రకృతి సిద్ధంగావున్న వస్తువులమీద tax వేయకూడదని చెప్పి ఉప్పు సత్యాగ్రహం చేశారు కాని మన ప్రభుత్వం అటువంటివన్నా పాటిస్తున్నదా? ప్రభుత్వం నీటిసౌకర్యాలు కల్పించిన భూములపై పన్నులు వేయవచ్చు కాని తుప్కి మొదలైన వాటిపై వేయటం న్యాయంకాదు. మద్యపానం మంచిది కాదని చెప్పే ప్రభుత్వం పొగాకును మాత్రం ఎందుకునిషేధించ కూడదు? ఏదైన చెడుపనిని అరికట్టడం అనేది వారివారి మనస్తత్వం మీద ఆధారపడి వుంటుంది కాని చట్టాలద్వారా ఏపనీ సాధించలేము. కేవలం ప్రభుత్వం వత్తిడిచేసినంత మాత్రాన ఏమీప్రయోజనం వుండదు. ప్రభుత్వం అంటే సిబ్బందికి భయం కాని భక్తిగాని ఉన్నప్పుడే పనులు సక్రమంగా, సకాలంలో అవుతాయి. కాని ఇప్పటి పరిస్థితులలో ఆరెండూలేకుండావున్నాయి. అవి కలగాలంటే ఏసిఫార్సులేకుండా పెద్ద ఉద్యోగాలు అర్హులైన వారికి ఇవ్వాలి తప్పుపనులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి అప్పుడే పరిపాలన సక్రమంగా జరుగుతుందని మనవి చేస్తున్నాను. Industries కు సంబంధించి ఏది కావాలన్నా Permits ద్వారా దొరకుతున్నాయి కాని ఒక రైతుకు ఏచిన్నవస్తువు కావాలన్నా దొరకడంలేదు. అటువంటి పరిస్థితులలో రైతులపై యింకా ఎక్కువ పన్నుల భారంవేసే కంటే ప్రభుత్వమే దుబారా ఖర్చును తగ్గించుకొంటే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసి కొంటున్నాను.

*శ్రీ సి. డి. నాయుడు (చిత్తూరు)-అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెటును నేను బలపరచలేనందుకు, సమర్థించలేనందుకు విచారిస్తున్నాను. ప్రభుత్వము, మంత్రివర్గము అంటే మాకు వ్యక్తిగతంగా ఎంతో మర్యాద, గౌరవము ఉన్నది. కాబట్టే, ప్రతిపక్ష సభ్యులు ఈ బడ్జెటును వ్యతిరేకించి, విమర్శించే విమర్శలను సూచించే సూచనలను ప్రభుత్వము స్వీకరించినట్లయితే ఆటుప్రజానీకానికి ప్రత్యక్షమైన, నిజమైన ఫలితాలు చేకురుతాయని నేను ఆశిస్తున్నాను. ఈ ప్రభుత్వము రెండవ పంచవర్ష ప్రణాళికలో 188.59 కోట్లు,

మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరంలో 48 54 కోట్లు ఆనగా ఈ ఆరు సంవత్సరముల కాలంలో మొత్తము 287 13 కోట్లు ఖర్చు పెట్టినారు. 1962-63 లో ఈ ప్రభుత్వము 49.97 కోట్లు ఖర్చుపెట్ట బోతున్నారు. దీనిని ultimate గా పన్నుల మూలంగానో రుణాల మూలంగానో భరించేవారు ప్రజానీకమే కాబట్టి మొట్టమొదట మన కర్తవ్యం ఈ మొత్తాన్ని ఖర్చు పెట్టే గానికి ముందు మనం ఖర్చు పెట్టేదానికి proportionate గా return వస్తున్నదా లేదా అనేది ఆలోచించాలి దాని ఫలితము ప్రజలకు దక్కుతుందా అనేటటు వంటి economic principle ను మన ప్రభుత్వము గుర్తు ఉంచుకోవాలని నేను కోరుతున్నాను సాధారణంగా ప్రజానీకం రైతులుగాను, ఉద్యోగులు గాను, వ్యాపారస్తులుగాను, కార్మికులుగాను, హరిజనులుగాను ఉంటారు ఎచ్చట చూచిన, ఏ వర్గాన్ని పరిశీలించిన అసంతృప్తే కనిపిస్తున్నది రైతాంగం విషయం తీసుకొందాము. నిన్న, మొన్న రివిన్యూ శాఖా మంత్రిగారు land revenue additional assessment బిల్లును ప్రవేశ పెట్టారు. ప్రస్తుత పరిస్థితులను అనుసరించి, సమయా సందర్భాలను గుర్తెరింగి ప్రతిపక్ష సభ్యులు, ఈ బిల్లును తీసుకు రావడానికి వీలులేదని విమర్శించారు. కాని ప్రభుత్వము ఖాతరుచేయలేదు. వినయ పూర్వకముగా చెప్పుకొన్నా కూడా, నాగిరెడ్డిగారు కనీసం దీనిని వాయిదా వేయండని ప్రార్థించినాగాని, అది వారి హృదయాలకు అందలేదు కనీసం ప్రజాభిప్రాయానికి పంపమని ప్రార్థిస్తే కూడా, ఏమి ప్రయోజనం లేక పోయింది. ప్రభుత్వ ధోరణి విపరీతంగా ఉన్నదని చెప్పక తప్పదు ఇప్పటికే రైతులు ఎంతో బాధపడుతున్నారు. ఏనాడో కరువు కాలంలో అప్పు అని కూడా ప్రజలకు చెప్పకుండా 10, 12 సంవత్సరాల క్రితం ఇచ్చినటువంటి దానికి వడ్డీకి వడ్డీ వేసి వసూలు చేస్తున్నారు. ఈ సమయంలోనే ఇటువంటి బిల్లును ప్రవేశ పెట్టడం జరుగుతున్నదంటే, మరి రైతులు ఎటువంటి పరిస్థితికి గురి అగుదురో ఊహించుకోవచ్చు. ఇప్పటికే, ప్రతి కుటుంబంలోను, అప్పులచే బాధపడడం, వాటిని వసూలు చేయుటకై జప్తులు నిర్బంధనలు జరుగుతు ఉండడం ప్రతి సభ్యునికి, అన్ని వర్గాల వారికి కాంగ్రెసు సభ్యులకు, మంత్రి వర్గానికి కూడా తెలిసినదే. ఈనాడు రైతాంగంలో ఎంతో అసంతృప్తి ఉన్నది. ఉద్యోగులలోనైన కొద్దొగొప్పో తృప్తి పర్వడిందా అంటే వారిలో కూడా అసంతృప్తి ఉన్నది. Cost of living index 450 కి పైకిపోగా, రూపాయి విలువ 25 నయాపైసలకు దిగిపోగా, వారి వేతనాలు దానికి తగినట్లు పెంచించనందున ఆ సంతృప్తి తప్ప వేరొకటి ఉండదు. వారి కుటుంబంలో సంతోషము, సుఖము అనేది ఉండదు ఈ పథకాల వల్ల ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ, ఆ చిన్న చిన్న ఉద్యోగుల వర్గాలలో ఎంత మాత్రం తృప్తి లేదని చెప్పక తప్పదు. అటు వ్యాపారస్తులకు ఎటు చూచిన Indirect taxes వేసి అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు వారు దినమంతా పనిచేసి రాత్రిపూటైన తమ భార్యా బిడ్డలతో ముచ్చటిస్తామనేది లేకుండా Sales tax Rules amend చేసి, ఎప్పుడైనా, ఏ సమయంలో నైనాసరే వారి ఇంటిలోకి దూరి వారి పుస్తకాలను check చేయడానికి ఆ Department వారికి అధికారం ఇవ్వడం వల్ల, వారిలో అశాంతి పర్వడింది. ఇక కార్మికుల విషయము

year 1962–63.

అసలే పట్టించుకోవ్వదు ఎటు చూచినా strikes, walk outs జరుగుతున్నాయి. కార్మికులు చాలా కష్ట పరిస్థితులలో ఉన్నారన్న విషయం కార్మికనాయకులందరికీ తెలుసును వారికి ఉండవలసిన కనీస సౌకర్యాలు కూడా లేకుండా ఎంతో బాధ పడుతున్నారు చట్టరీత్యా న్యాయం కోసం ఏదో ఒక సమ్మెచేసినా వేదవారి మాటకు విలువ ఉండదు. వారు తమ హక్కుల కొరకు, privileges కొరకు పోరాటం జరిపితె, వారిని ఉద్యోగంలో నుంచి తీసివేస్తారు అప్పుడు, వారు High Court వరకు Supreme Court వరకు పోవలసిన పరిస్థితి ఏర్పడి సంవత్సరముల తరబడి ఉద్యోగాలు లేకుండా ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ ప్రభుత్వము వారి కొరకు Industrial Disputes Act, Minimum Wages Act అనేవి పెట్టింది గాని అటువంటి చట్టాలవల్ల ప్రత్యక్షమైన సౌకర్యాలు ఏవిధంగాను ఈ కార్మికులకు అందడం లేదని చెప్పక తప్పదు అందులో హరిజనుల గోల ప్రతి ఒక నియోజక వర్గంలో ప్రతి సభ్యుడు కూడా చూచే ఉంటారు. వారికి కట్టుకొన్న దానికి బట్ట ఉండదు. ఉండడానికి ఇల్లు ఉండదు, తినడానికి తిండి ఉండదు వారు ఉంటున్న హరిజన వాడలు చూస్తే ఒక్కొక్క చిన్న గదిలో నాలుగు కుటుంబాలు ఉంటున్నాయి. వారు ఆ విధముగా ఆ గ్రామాలలో 10 సంవత్సరాలు, 15 సంవత్సరాలుగా ఉంటున్నా కూడా వారికి, ఇళ్లకుగాను కాళీ స్థలాలు ఇవ్వడం గాని, వారికి బంజరు భూములు ఇవ్వడం గాని జరగదు ఏదో technical గా వ్యవహారం సాగిపోతు ఉండడం తప్ప నిజంగా వారికి ఏమి సహాయం జరగడం లేదు. ప్రభుత్వం నిజంగా హరిజనులకు ఇళ్లు కట్టించాలను కొంటె, గట్టిగా ఆలోచిస్తే ఎంతో కాలము పట్టదు కాని ఈ ప్రభుత్వము వారి ఆర్థికాభివృద్ధికి గాని, సాంఘికాభివృద్ధికి గాని తోడ్పడం లేదు, అందువల్ల కనీసం ఈ సంవత్సరంలో నైనా ప్రభుత్వం హరిజనులకు Housing Scheme కొరకు ప్రత్యేకంగా డబ్బు కేటాయించాలని నేను ఉద్దేశపడుతున్నాను. ఇంకా చెప్పాలంటె, ఈ ప్రభుత్వము అనేక స్కీములు introduce చేస్తున్నది. వాటిలో కొన్నిటి గురించే చెప్పదలచుకొన్నాను ఆ స్కీముల వల్ల ఫలితము ఏమీలేదు, డబ్బు వృధా అవుతున్నది. ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించుకొన్నటువంటి డబ్బును పన్నులు మొదలగు వాటి ద్వారా రాబట్టి వృధా చేస్తున్నారని చెప్పక తప్పదు. వాటిలో 1, 2 స్కీములు మాత్రము చదివి వినిపిస్తాను—కోళ్లు, కప్పలు, చేపలు, పందులు, వీటికి సంబంధించిన స్కీములు ఇవి. ఇప్పుడే మంత్రిగారు చెప్పారు, దానికి proportionate గా return ఉండదని, ఆదాయం ఉండదని. కాబట్టి ఇటువంటి పరిస్థితులలో, ఏవర్గములోను తృప్తి లేనప్పుడు, ఇటువంటి luxurious schemes పెట్టడం అంటె, అవి ఏదో కొంతమంది ఆర్థికంగా బాగుపడడానికి ఉపయోగపడ వచ్చునేమోగాని, మరేమి ఉపయోగం లేదు ప్రభుత్వం వారు ఇచ్చిన AdministrationReport లో ఈ విధంగా ఉంది–"For the first time during October, 1960, it was possible to import 2052 Arbor Acre Meet-Strain White Rock Chicks

from Israel "One day old chicks ఎన్నో లక్షలు ఖర్చు పెట్టి import చేయగా బొంబాయి రేవుకు వచ్చేలోగా నూటికి 90 పాళ్ళు చనిపోయినాయి కోళ్ళు, గొఱ్ఱెలు మేకలు, పందుల పెంపకం సాధారణంగా ప్రతి గ్రామములో ప్రతి రైతుకులవాటుఉన్నదని ప్రాచీన చరిత్ర చదువుకున్నవారికి తెలుస్తుంది. అది మన దేశంలో కొత్త ది కాదు కనుక అటువంటి luxurious schemes మనం ఇప్పుడు తీసుకొనకూడదు Khadi Board and its administration కు లక్షలు ఖర్చు పెడుతున్నారు. Agriculture Demand లో Demonstration propaganda and fairs కు పెట్టే ఖర్చు ప్రస్తుతం అనవసరం. 74 లక్షలు agricultural exeperiments కు 90 లక్షలు—ఇంత డబ్బు luxurious గా, extravagant గా ఖర్చు చేయుట ప్రస్తుతానికి అనవసరమని ఉద్దేశపడుతున్నాను. Miscellaneous expenditure అని ప్రతి డిమాండులో ఉన్నది ఇవేగాక 'ఇవి, అవి' అని ప్రత్యేకమైన డిమాండులో donations, charities, unforeseen charges 2,81 లక్షలు ఉన్నవి ఇట్లా అనేక విధాలుగా ప్రభుత్వం ఈ డబ్బును వృధా చేస్తోంది రైతులకు విద్యుచ్ఛక్తి సరఫరా, irrigation facilities ఎక్కువ కలుగజేస్తే ఉపయోగంగా ఉంటుంది చిత్తూరు తాలూకా చాల వెనకపడిన తాలూకా. మద్రాసు రాష్ట్రానికి దగ్గరగా నున్నది వ్యవసాయానికి ఎంతో లోతైన బావుల నీటిమీద ఆధార పడవలసియున్నది అక్కడ ప్రాజెక్టుల లేవు అటువంటి ప్రాంతంలో వ్యవసాయం కొరకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయటం అవసరమని చెబుతున్నాను. ఈ బడ్జెటులో పేజి 8లో "to discontinue supply being given by this State to Madras from Chittoor from 10th June 1962" అని ఉన్నది. కాబట్టి ఈ మిగిలిన విద్యుచ్ఛక్తిని—చిత్తూరు తాలూకా చిత్తూరు నియోజక వర్గంలో ఏ ఒక్క గ్రామానికి కూడ లేదు కాబట్టి తప్పక యిప్పించాలని కోరుతున్నాను.

(శ్రీ కాని వెంకటరత్నం (వుయ్యూరు).— అధ్యక్షా, 1962-63 సంవత్సరమునకు ఆర్థిక మంత్రిగారు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను బలపరుస్తున్నాను—ఈ బడ్జెటును పరిశీలించి చూస్తే కొన్ని విషయాల్లో చాలా ముందడుగు వేశారు. కాని కొన్ని విషయాల్లో కార్యక్రమాలు స్తంభించిపోయి ఉన్నాయి. ఈ పన్నులవల్ల ప్రజల్లో అసంతృప్తి కూడ ఉన్నది. ఈ విధంగా మూడురకాలుగా ఉన్నది. యీ బడ్జెటుఅదనంగా వేసేవన్నులు సెలెక్టుకమేటీలో బాగా పరిశీలించి సరిచేస్తారని భావిస్తున్నాను. ఈ బడ్జెటులో అభివృద్ధిదాయకమైన వాటిలోఒకటి—రు.300/-లు ఆదాయం రాగలిగిన P U.C. చదివే బాలబాలికులు first classలో వస్తే ప్రభుత్వం బాధ్యత వహిస్తుంది. ఆ రకమైన పోటీపెట్టి బాలబాలికలు విద్యలో ప్రథమంగా ఉత్తీర్ణులవటానికి, higher education చదువుకొనటానికి అవకాశం కల్పించటం చాలామంచిపని అని అభినందిస్తున్నాను.

1,50, 200, ఎకరాలు సాగుచేసుకొనుటకు తగినంత నీరు ఇచ్చే గొట్టపు బావులు upland areas లో త్రవ్వించి పాతాళగంగను పైకి తెచ్చిన నీటిచుక్క లేని ఆ ప్రదేశాలో నీటిసదుపాయం కలుగజేసే స్కీము అమలు పరుస్తామని

ప్రభుత్వం అన్నది. చాలా సంతోషదాయకమైన విషయం అదే విధంగా చిన్న నీటి పనరులకు ఎక్కువ డబ్బు కేటాయిస్తామన్నారు ఈ నాడు ఆంధ్రదేశంలో ఏ జిల్లా తీసుకొన్నా పెద్దపెద్ద ఆనకట్టలక్రింద సాగులయ్యే భూమితోపాటు, చిన్న నీటి వనరులు కూడా కలుగజేస్తే ఆంధ్ర దేశంలో అన్నిచోట్ల ప్రజలు సంతోషిస్తారు; పంటలు పండిస్తారు; రైతులు బాగుపడటానికి అవకాశం ఉన్నది చిన్న నీటివన రులకుగాని, గొట్టపు బావులకుగాని చాల దోహదం యివ్వాలి. ఇంకా పెంచు చేస్తారని విశ్వాసం ఉన్నది.

గ్రామాలలో మంచినీరు బావులకొరకు కేంద్ర ప్రభుత్వం కొంతడబ్బు యిస్తే జరిగిపోతూఉండేది ఇప్పుడు ఈ ప్రభుత్వంకూడ మంచినీరు అందుబాటులో లేని గ్రామాలకు మంచినీటి స్కీము ఆమలు జరపుతామనటం చాలా సంతోషం కోఆపరేటివ్ సొసైటీసుకు సంబంధించి 778 కొత్త సొసయిటీను పెట్టా మని, 15,676 సొసైటీలు ఇప్పటికి అమలు జరుగుతున్నవని ఆర్థిక మంత్రిగారి బజ్జెటు స్పీచిలో ఉన్నది. అయితే ఈ సొసయిటీలు పెడుతున్నారు. క్రెడిట్ సొసయిటీస్‌కు సెంట్రల్ బ్యాంక్సు డబ్బు యిస్తున్నవి ఏ వైనా సొసయిటీస్ సక్రమంగా పని చేయక పోతే దానికి సంబంధించిన పైము సంవత్సరముకన్న ఎక్కువ గడువులేదు. ఎప్పుడైనా కరువు వస్తే అక్కడ extension యిస్తారుకాని ఎవరోకొంత మంది వ్యక్తులు బినామీగాచేస్తే అటువంటివారికి కూడ అయిదా రేళ్లు extension ఇవ్వటం న్యాయంకాదు ఈ కోఆపరేటివ్ శాఖ కూడ ఆర్థిక మంత్రిగారి క్రిందనే ఉన్నది ఈనాడు 110 కోట్ల ఆదాయంతో ప్రభుత్వ అడ్మిని స్ట్రేషను నడిపే ఆర్థికశాఖ మంత్రిగారే, ఈ శాఖకుకూడ అధిపతి. అందువలన చెబుతున్నాను. మా విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఉన్నది. ఎవరికైనా పంటలు పండక పోతే extension ఇవ్వవచ్చును. ఆ విషయంలో కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకే extension యిస్తుంది అయితే 5 సంవత్సరాలనుంచి ఒక వ్యక్తి బినామీగా నడుపుతున్న సొసైటీరు 63,450 బ్యాంకుకు బాకిఉంటే, బ్యాకువారు రూల్సు ప్రకారంచేస్తుఉండి డిక్రిలు పొందితే, ఇక్కడ ఉన్న మినిస్టరు stay orders యిస్తే ఏవిధంగా అక్కడ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు నడుస్తుందని అడుగుతున్నాను కోఆపరేటివ్ సొసయిటీస్‌ను అభివృద్ధిపరచాల్సిందే కాని బినామీగాచేసి చాటుమాటుగా వ్యవహారాలు చేస్తుంటే అటువంటివారికి యివ్వటం న్యాయంకాదు. అట్లా గొల్లపల్లికి ఇచ్చారని ఫైనాన్స్ మినిస్టరు గారికి—కోఆపరేటివ్ శాఖ వారికి సంబంధించినదే కాబట్టి—చెప్పవలసివస్తుంది. కొత్త సొసైటీస్ పెట్టినందుకు సంతోషమే 762 కొత్తసొసయిటీస్ పెట్ట మన్నప్పుడు చాలాసంతోషమే యీవాడు ఉదహరించిన గొల్లపల్లి క్రెడిటు సొసైటీల వంటివి పెంచుగా ఉంటే అక్కడ ఉన్న కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎట్లా వ్యవహారం నడుపుతుంది? అట్లాగే చోడవరంలో 65 వేలు ఉన్నవి పంచాయతీదార్లు నలుగురు తిన్నారు తింటే యిప్పటికీ రెండు సంవత్సరాలు పట్టింది—అడ్మినిస్ట్రేటివ్ శాంక్షనుకు, పర్మిషన్ తీసుకొని complaint పెట్టటానికి రెండు సంవత్సరాలు పట్టింది. పోలీసువారికి పంపిస్తే వారు రెండు సంవత్స

రములు తొక్కి పెట్టారు. గ్రామాలలో క్రెడిట్ సొసయిటీస్ సక్రమంగా నడవా లంటే అడ్మినిస్ట్రేషన్ సరిగా ఉంచాలిగాని ఎవరో వ్యక్తులు అప్పు తీసుకొన్నడబ్బు, బినామీ చేసినవారికి ఆ విధంగా యివ్వకూడదు. పంటలు పోయి బాధలుపడే వారికి extension యివ్వవచ్చును. వప్పుకొంటాము. అది కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకే యిస్తుంది ఇటువంటి విషయములు ఫైనాన్స్ మినిస్టరు గారు జాగ్రత్తగా చూడవలయునని మనవిచేస్తున్నాను.

మన స్టేటులో విద్యుచ్ఛక్తి పరిస్థితి చూస్తే స్తంభించిపోయింది. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత కర్నూలులోగాని, తరువాత ఇక్కడగాని, విద్యుచ్ఛక్తి పరిస్థితి ఇంతగా స్తంభించిపోవటం ఎన్నడూ జరుగలేదు. ఇవాళ కొత్త పన్నులు వేస్తున్నాము గ్రామాలకు వెళ్లితే అక్కడి ప్రజలు ఏమంటారో ఆలో చించండి. ఒక గ్రామంలో విద్యుచ్ఛక్తి ఉన్నప్పుడు ఆ గ్రామంలోనే యింకొక 10 బావులకు అదనంగా కావాలంటే శాంక్షన్ చేయటానికి ఒక్క దమ్మిడి లేదం టున్నారు. నాలుగు ఫర్లాంగుల దూరం లైను తీసుకువెళ్లి 10 బావులకు విద్యు చ్ఛక్తి యివ్వటానికి అవకాశం లేనిస్థితిలో మనబడ్జెటు ఉన్నది. విద్యుచ్ఛక్తి డిపార్టుమెంటు సిబ్బందిని 872 మందినో, 500 మందినో తీసివేశారు. అది అట్లా ఉంచండి. ఒక్కబావికూడ విద్యుచ్ఛక్తి యివ్వలేని స్థితిలో పరిపాలన స్తంభించి పోవటం ఆంధ్ర గవర్నమెంటు చరిత్రలో ఇదే మొదలు. షుగర్ ఫ్యాక్టరీ ఏరియాలలో రోడ్స్ చాలా అధ్వాన్న పరిస్థితిలో ఉన్నవి రోడ్లన్నీ గుంతలు పడి, చెఱకు తీసుకువచ్చే బళ్ల చక్రములు విరిగిపోవటం, ఎడ్ల కాళ్లు విరిగిపోవటం జరుగుతున్నది షుగర్ కెన్‌కు టన్నుకు 5 రూపాయల చొప్పున సెస్సు ఫండ్ తీసుకొనుచున్నారు ఆ రకంగా షుగర్ కెన్ సెస్ ఫండ్ క్రింద ప్రభుత్వానికి 80,90 లక్షల రూపాయల ఆదాయం వస్తుండగా, అందులో 30 లక్షలు మాత్రమే షుగర్ ఫ్యాక్టరీ ప్రాంతాల అభివృద్ధికి, షుగర్ కేన్‌కు ఇస్తున్నామంటున్నారు. మేము చాలా ఎక్కువే ఇచ్చామంటున్నారు. అసలు అది టాక్స్‌కాదు, అవి షుగర్ కేన్ సెస్సు. దానిక్రింద ప్రభుత్వం వసూలుచేసి దాంట్లో షుగర్ కెన్ రిసెర్చ్ వగైరాలకు 30 లక్షలు ప్రభుత్వం తీసుకొని, కనీసం 60 లక్షలైనా షుగర్ కేన్ కొరకు ఖర్చు పెట్టవలసి ఉన్నది ఆ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి కనీసం 50, 60 లక్షలైనా ఇస్తే, ఆ డబ్బును అందుకు ఉప యోగించటానికి వీలుంటుంది. మేము యీ సంగతి ప్రతి బడ్జెట్ చర్చలోనూ రోకటిపాటగా చెబుతూనేఉన్నాము ఆనాడు గోపాలరెడ్డిగారు యీ షుగర్ కేన్ సెస్సు విధించినపుడు, దీనిద్వారా వచ్చే డబ్బు షుగర్ కేన్ రైతుల ప్రయో జనముల కొరకే ఉపయోగిస్తామని వారు చెప్పారు. కాని ప్రభుత్వం చాలా తక్కువ డబ్బు మాత్రమే షుగర్ కేన్ ప్రాంతాల అభివృద్ధికి ఇస్తున్నది. కాబట్టి ప్రభుత్వం యీ సంవత్సరమైనా దీనికొరకు వచ్చిన డబ్బులో హెచ్చుమొత్తం- కనీసం 50, 60 లక్షలైనా ఇస్తే ఆంధ్రదేశంలో షుగర్ ఫ్యాక్టరీలు ఉన్న ఏరియాలలో ఉపయోగించటానికి వీలుంటుంది.

రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ వ్యవహారముఉన్నది. ఆది మహా దారుణంగా ఉన్నది. నేషనలైజ్ చేసిన గవర్నమెంట్‌ను ప్రజలు తిట్టుకొంటున్నారు. అక్కడ ఎడ్మినిస్ట్రేషన్ ఏమాత్రం బాగుండలేదు అందుకు బాధ్యులైనవారిపైన ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవలసిఉంది. దానికి సంబంధించిన ఆఫీసర్‌పైన ఎంక్వయిరిచేసి, ఒక యాక్షన్ తీసుకోండి, డిస్మిస్ చేయండి అంతేగాని యీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ విషయంలో ప్రజలు తిట్టేతిట్లు వినలేక మేము తలవంచుకొని చెవులు మూసుకోవలసిన స్థితిలో ఉండవలసి వస్తున్నది ఆ బస్సుల ప్రయాణం గురించి వర్ణించటానికి ఇక్కడి భైమ్ విని యోగించదలచుకోలేదు వీలయితే యీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌ను రద్దుచేసి అయినాసరే, యీ రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌ను మరొకవిధంగా గవర్నమెంట్ కంట్రోల్‌లో పెట్టుకొని సక్రమంగా నడిపేటట్లు చూడాలి. ఇవాళ మంత్రి గారికి దానిపైని అధికారంలేదు, ఆయనచేతిలో ఏమీలేదు. అక్కడ ఎన్ని అక్రమాలు, లోట్లు జరిగినా, మినిస్టర్ కూడ ఏమీ చేయటానికిలేదు. కాబట్టి ఆ పద్ధతిని సవరించాలని కోరుతున్నాను. రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ వ్యవహారం సరిదిద్దాలని మనవిచేస్తున్నాను. రైతులకు వెన్నెముకగా, ప్రాణ ప్రదంగా ఉండి, వారి దారిద్ర్యాన్ని పోగొట్టటానికి తోడ్పడేది ఎలక్ట్రిసిటీ. ఆ ఎలక్ట్రిసిటీ గ్రామాలలో రైతులకు సప్లయిచేస్తే, బోరింగ్ పంపులద్వారా, పవర్ డ్రిల్లింగ్ మెషిన్స్‌ద్వారా పాతాళగంగలో నీరు పైకి తెచ్చి వ్యవసాయంకొరకుఉప యోగించుకొని, ఎంతో ఆదాయం రైతు సంపాదించుకోటానికి అవకాశం ఉంది కేవలం ఎలక్ట్రిసిటీకొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా లోన్స్‌చేస్తే అవి ఇవ్వటానికి రైతులు ప్రజలు సిద్ధంగా ఉన్నారు ఇప్పుడు ప్రభుత్వం 10, 12 కోట్లు లోన్ చేయబోతున్నారు. ఆ డబ్బు ప్రత్యేకంగా ఎలక్ట్రిసిటీకొరకు ఖర్చుపెట్టే ఆలోచన చేయమని కోరుతున్నాను ఈనాడు ఎలక్ట్రిసిటీ స్తంభించిపోయింది ఒక్క గ్రామానికికూడ కొత్తగా ఎలక్ట్రిసిటీ ఇవ్వలేనటువంటి స్థితికి యీనాడు వచ్చామంటే-అదెంత అన్యాయమో ఆలోచించమని కోరుతున్నాను ప్రస్తుత పరిస్థితులలో-ఈ బడ్జెట్‌ను నేను బలపరుస్తూ సెలవు తీసుకొంటున్నాను

* శ్రీ వి కె ఆదినారాయణరెడ్డి (గుత్తి) :— అధ్యక్షా! మూడు రోజులుగా జరుగుతున్న చర్చ చూసిన తర్వాత అసంతృప్తి ప్రతిపక్షంలోనేకాదు ప్రభుత్వ పక్షంలోకూడ సర్వత్రా అగుపడుతున్నట్లు స్పష్టంగా తెలుస్తున్నది ఇక్కడ మంత్రులుకూడ మాట్లాడిఉంటే, యీ బడ్జెట్‌పైన, యీ పన్నులపైన తమ అసంతృప్తిని వెలిబుచ్చేవారేమో తెలియదు. ప్రభుత్వపక్షంలోని ఏ కొద్ది మందియొక్క వాంఛితాన్ని మాత్రమే యీ అసెంబ్లిపైన, ప్రజలపైన రుద్దు తున్నారు రేపు ప్రజలపై సాగబోతున్న యీ పన్నుల యుద్ధం-ఈ నిర్ణయం ప్రభుత్వపక్షంలోని కొద్దిమందియొక్క నిర్ణయంమాత్రమే. ఈ ధోరణి అవలం బించటం ప్రజాస్వామికాన్ని తలక్రిందులుగా అర్థం చేసుకోవటమేనని చెప్పటంలో ఆశ్చర్యంలేదు మంత్రిగారి బడ్జెట్ ప్రసంగం నిజాయితీతో కూడుకున్న సమీక్ష ప్రజల సమస్యలను స్పష్టంగా అర్థచేసుకొని ఇచ్చిన సమీక్ష అవునా, కాదా, అన్నది

పరిశీలించినట్లయితే, రాయలసీమ జిల్లాలకు సంబంధించినంతవరకు కాదని అనిపిస్తున్నది. ఇప్పుడు ఇస్తున్నది రద్దు చేయటం, ఇకమీదట ఇవ్వబోయేదానిని గురించి ఆలోచించటం జరుగుతుందని చెబుతున్నారు ఈ ఆలోచన ఎప్పటికి ముగుస్తుందో దేవునికెఱుక, కాని యీలోపల జరిగేది జరిగిపోతూనే ఉన్నది. రాయలసీమ అనంతపురం జిల్లాల్లో యీ సంవత్సరం ఎదుర్కొంటున్న కరువు- ఆరవ సంవత్సరంగా ఎదుర్కొంటున్న కరువు ఆ జిల్లాలో నూటికి 75 పాళ్లు ఎర్రనేల ఇంతవరకు అక్కడ వర్షాలులేవు. అక్కడ విత్తనాలుచల్లటం ఆగిపోయింది, ఆ ఎర్రనేలలో విత్తనాలు చల్లేకైముకూడ మించిపోయింది. రాయలసీమ జిల్లాలలో కరువు చరిత్రచూస్తే, ప్రజాక్షేమం దృష్టిలో పెట్టుకొనే వారెవరూ అక్కడ ఉన్న కరువు తీవ్ర పరిస్థితులను ఇంత తేలిగ్గా తిరస్కరించలేరు 1916 నుండి 62 వరకు యీ 46 సంవత్సరములలో 17 సార్లు కరువు ఆనంతపురం జిల్లాలోవచ్చింది 1940 నుండి 61 యీ 20 ఏళ్లలో 9 సంవత్సరాలు కరువు వచ్చింది 1956-61 యీ ఐదు సంవత్సరాలలో నాలుగేళ్లు కరువువచ్చింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో యీ పదేళ్లలో రాయలసీమలో ఏమైనా అభివృద్ధి జరిగిందా అంటే లేదు నేను ప్రకృతి చూపించిన నిర్దయకు వారిపైన నింద వేయదలచుకోలేదు ప్రకృతి నిర్దయ చూపుతున్నప్పుడు, యీ ప్రభుత్వంచేస్తున్న పరిష్కారమార్గం ఏమిటి? రాయలసీమలో కరువు కాలం పెరుగుతున్నది. కాని ప్రభుత్వం యీ క్రిందివిధంగా చెబుతున్నది—" Government also sanctions substantial amounts for providing adequate and timely relief in various forms for people who are adversely affected by seasonal conditions. Substantial amounts were spent on relief for distressed areas which suffered from adverse seasonal conditions which also incidentally led to suspension and remission of considerable amounts of land revenue." రాయలసీమలో ఉన్న కరువు తీవ్రతను అర్థం చేసుకోమని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారు మాట్లాడుతూ, యీ కరువులో ఎవరూ వలసపోలేదని, కావలసినంతమందికి కావలసినంత పనులు కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు చెబుతూ "మేము వలసపోలేదు అన్నది నిజంకాదు, వలస ఎక్కువ మంది పోయారు ఆన్నది నిజంకాదు" అన్నారు ఈ మధ్యమార్గం ఏమిటో తెలియదు ఈ మంత్రులు అక్కడ ఉన్న కరువు తీవ్రతను గుర్తించటానికి ఏమాత్రం ప్రయత్నం చేయటంలేదు అన్నదానికి ఉరవకొండ తాలుకాలో ఉన్న దారుణ పరిస్థితి ఏమిటో వివరిస్తాను. ఉరవకొండలో 1200 జనాభాఉంటే 600 మంది జిల్లాను వదలిపెట్టి మైసూరు ప్రాంతానికి వలసపోయారు. విడపనకల్లులో 3000 మంది జనాభాఉంటే 1200 మైసూరుకు పోయారు. కొత్తకోటలో 3000 మందిఉంటే, వెయ్యిమంది వలసపోయారు, మాలాపురంలో 500 మంది జనాభాఉంటే 400 మంది మైసూరు ప్రాంతానికి వలసపోయారు. మొత్తం 10 గ్రామాల సంఖ్య చూస్తే వాటి జనాభా 24 వేలమందిలో 8 వేలమంది ఆ జిల్లాను వదలిపెట్టి వలసవెళ్లిపోయారు ఆ తాలుకాలో రైతులకు తక్కావిలోన్సుగాని మరి ఇతర లోన్సుగాని కలిపి 30 లక్షల రూపాయల అప్పులున్నవి. ఒకరు 65 వేల రూపాయలు బాకీఉంటే, అతని వద్దనుండి వసూళ్లను మంత్రిగారు

ఎంతోదయతో పోస్టుపోన్ చేయించారని ఒక గౌరవ సభ్యులు ఇంతకుముందు ఇక్కడ చెప్పిఉన్నారు. కాని అనంతపురం జిల్లాలో రైతులనుండి అప్పులు తక్కావిలోన్స్ మరి ఇతర లోన్స్ వసూళ్ల విషయంలో జప్తులు చేస్తున్నారు. అక్కడ రైతుల నుండి జప్తులుచేస్తూ, ఇక్కడ వారికి చాలా సౌకర్యాలు కలుగజెస్తున్నామని చెప్పటంలో అర్థంలేదు 28-4-62 వ

తేదీన మంత్రివచ్చి ఈ జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నది గుత్తితాలూకాలో ఈ 10 పనులు వెంటనే నెరవేర్చకపోతే పరిస్థితులు కష్టంగాఉంటాయని, 10 పనులు తీసుకోవాలని ఉత్తరువు వేశారు 'మీరు జంకకండి ఎన్నిపనులైనా పెట్టండి కావలసినంత డబ్బు మేము మంజూరు చేస్తున్నాం, ఆ పది పనులు ప్రారంభించండి' అన్నారు ఆ ప్రాంతంలో ఉండే north canal ఎగువకాలవ మూసివేయబడ్డది Grant చేశాము, డబ్బు పంపించాము అన్న ఈ 10 పనులలో 4 పనులు ప్రారంభించినారు మిగతా పనులకు డబ్బులేదు అన్నారు. ఈ 4 పనులకు కూడ మట్టి వేస్తూనే డబ్బు sanction లేదు కనుక నిలిపివేశారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కరువు ఎక్కువగా ఉన్నది 26-4-62 న రెవిన్యూ మంత్రిగారు అక్కడికువచ్చి 1000 గ్రామాలలో 920 గ్రామాలకు శిస్తు రెమిషన్ యిస్తున్నాను, ఇంక ఈ గ్రామాలలో వసూళ్ళు ఉండవని ప్రజలముందు వాగ్దానం చేసివెళ్ళారు అదేరోజున కలెక్టర్లను, తాసిల్దారులను అందరిని సమావేశపరచి గత 4, 5 సంవత్సరాలుగా ఉన్న సెస్సు బకాయిలను నిర్బంధంగా అయినాసరే వసూళ్ళకు పూనుకోవాలని ఉత్తరువులు యిచ్చారు. ఎందుకు యీ ప్రభుత్వాలు అని అడుగుతున్నాను నేను ఈ ప్రశ్న వేసినప్పుడు మా జిల్లాలో కాంగ్రెసు M. L. A. లు కొంతమంది నాతో చెప్పారు. ఈ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంకన్న అధ్వాన్నమైన ప్రభుత్వం మాకు నోరులేదు మేము కొన్ని హద్దులలో ఉన్నాము మీరు యిష్టంవచ్చినట్లు మెమోరాండం యివ్వండి మేము వెనకాల ఉంటాము అని హామీ యిచ్చారు ఆ కాంగ్రెసు M. L. A. లు ఈ రోజు యిక్కడ కొంతమంది ఉన్నారు అనుకోండి మంత్రులకు భయపడి మాట్లాడే వారి సంగతి నేను చెప్పను, బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఈ కరువు కాలంలో చాల మెరుగు అని కాంగ్రెసు వాదులంతా మా జిల్లాలో అనుకొంటున్నారు. ఒకవైపున జిల్లా మొత్తంమీద 1000 కి 900 గ్రామాలలో శిస్తు రెమిషన్ యిస్తామని ప్రకటించారు. ఘాటుగా చెప్పినప్పుడల్లా మంత్రిగారు చాల బాధపడి మాకు మానవత్వం లేదంటారా? మేము మనుష్యులం కాదంటారా అని అంటున్నారు. ఉరవకొండ తాలూకాలో, గుత్తి తాలూకాలో 6 సంవత్సరాలుగా వర్షాలు లేవు. 5 సంవత్సరాలుగా శిస్తు రెమిషన్ యివ్వబడింది. మంత్రిగారు యిచ్చిన order ఏమిటి? శిస్తు రెమిషన్ యిచ్చింది 1½ రూపాయి. వసూలు చేయమని కోరింది 2½ రూపాయి సెస్సు. మానవత్వానికి నిర్వచనం ఏమిటో తెలియజేస్తే ఈ మానవత్వానికి అర్థం తెలుపుతాను 'అవునంటే - కాదనిలే' అని అర్థం చేసుకోవలెనేమో. అందుచేత పనులు కల్పించారు అనడం బొంకు. శిస్తు రెమిషన్ చేస్తున్నారు అనడం మోసము. 5 ఏళ్ళుగా ఉన్న

పరిశీలించినట్లయితే, రాయలసీమ జిల్లాలకు సంబంధించినంతవరకు కాదు అనిపిస్తున్నది. ఇప్పుడు ఇస్తున్నది రద్దు చేయటం, ఇకమీదట ఇవ్వబోయేదాని గురించి ఆలోచించటం జరుగుతుందని చెబుతున్నారు ఈ ఆలోచన ఎప్పటి ముగుస్తుందో దేవునికెఱుక, కాని యీలోపల జరిగేది జరిగిపోతూనే ఉన్నది రాయలసీమ అనంతపురం జిల్లాల్లో యీ సంవత్సరం ఎదుర్కొంటున్న కరువు. ఆరవ సంవత్సరంగా ఎదుర్కొంటున్న కరువు ఆ జిల్లాలో నూటికి 75 పాళ్ల ఎర్రనేల. ఇంతవరకు అక్కడ వర్షాలులేవు అక్కడ విత్తనాలుచల్లటం ఆగిపోయింది. ఆ ఎర్రనేలలో విత్తనాలు చల్లేశ్రమకూడ మించిపోయింది రాయలసీమ జిల్లాలలో కరువు చరిత్రచూస్తే, ప్రజాక్షేమం దృష్టిలో పెట్టుకొన్న వారెవరూ అక్కడ ఉన్న కరువు తీవ్ర పరిస్థితులను ఇంత తేలిగ్గా తిరస్కరించలేరు 1916 నుండి 62 వరకు యీ 46 సంవత్సరములలో 17 సార్లు కరువు ఆనంతపురం జిల్లాలోవచ్చింది 1940 నుండి 61 యీ 20 ఏళ్లలో 9 సంవత్సరాలు కరువు వచ్చింది 1956-61 యీ ఐదు సంవత్సరాలలో నాలుగేళ్లు కరువువచ్చింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో యీ పదేళ్లలో రాయలసీమలో ఏమైనా అభివృద్ధి జరిగిందా అంటే లేదు నేను ప్రకృతి చూపించిన నిర్ధయకు వారిపైన నింద వేయదలచుకోలేదు ప్రకృతి నిర్ధయ చూపుతున్నప్పుడు, యీ ప్రభుత్వంచేస్తున్న పరిష్కారమార్గం ఏమిటో రాయలసీమలో కరువు కాలం పెరుగుతున్నది. కాని ప్రభుత్వం యీ క్రిందివిధంగా చెబుతున్నది—" Government also sanctions substantial amounts for providing adequate and timely relief in various forms for people who are adversely affected by seasonal conditions. Substantial amounts were spent on relief for distressed areas which suffered from adverse seasonal conditions which also incidentally led to suspension and remission of considerable amounts of land revenue." రాయలసీమలో ఉన్న కరువు తీవ్రతను అర్థం చేసుకోమని కోరుతున్నాను. రెవిన్యూ మంత్రిగారు మాట్లాడుతూ, యీ కరువులో ఎవరూ వలసపోలేదని, కావలసినంతమందికి కావలసినంత పనులు కల్పించామని చెప్పారు. ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు చెబుతూ "మేము వలసపోలేదు అన్నది నిజంకాదు, వలస ఎక్కువ మంది పోయారు ఆన్నది నిజంకాదు" అన్నారు ఈ మధ్యమార్గం ఏమిటో తెలియదు ఈ మంత్రులు అక్కడ ఉన్న కరువు తీవ్రతను గుర్తించటానికి ఏమాత్రం ప్రయత్నం చేయటంలేదు అన్నదానికి ఉరవకొండ తాలుకాలో ఉన్న దారుణ పరిస్థితి ఏమిటో వివరిస్తాను. ఉరవగొండలో 1200 జనాభాఉంటే 600 మంది జిల్లాను వదలిపెట్టి మైసూరు ప్రాంతానికి వలసపోయారు. విడపనకల్లులో 3000 మంది జనాభాఉంటే 1200 మైసూరుకు పోయారు. కొత్తకోటలో 3000 మందిఉంటే, వెయ్యిమంది వలసపోయారు, మాలాపురంలో 600 మంది జనాభాఉంటే 400 మంది మైసూరు ప్రాంతానికి వలసపోయారు. మొత్తం 10 గ్రామాల సంఖ్య చూస్తే వాటి జనాభా 24 వేలమందిలో 8 వేలమంది ఆ జిల్లాను వదలిపెట్టి వలసవెళ్లిపోయారు. ఆ తాలుకాలో రైతులకు తక్కావిలోన్సుగాని మరి ఇతర లోన్సుగాని కలిపి 30 లక్షల రూపాయల అప్పులున్నవి. ఒకరు 65 వేల రూపాయలు బాకీఉంటే, అతని వద్దనుండి వసూళ్లను మంత్రిగారు

ఎంతోదయతో పోస్టుపోన్ చేయించారని ఒక గౌరవ సభ్యులు ఇంతకుముందు ఇక్కడ చెప్పిఉన్నారు. కాని అనంతపురం జిల్లాలో రైతులనుండి అప్పులు తక్కావిలోన్స్ మరి ఇతర లోన్స్ వసూళ్ల విషయంలో ఒప్పులు చేస్తున్నారు. అక్కడ రైతుల నుండి ఒప్పులుచేస్తూ, ఇక్కడ వారికి చాలా సౌకర్యాలు కలుగజెస్తున్నామని చెప్పటంలో అర్థంలేదు. 28-4-62 వ

తేదీన మంత్రివచ్చి ఈ జిల్లాలో కరువు తీవ్రంగా ఉన్నది గుత్తితాలూకాలో ఈ 10 పనులు వెంటనే నెరవేర్చకపోతే పరిస్థితులు కష్టంగాఉంటాయని, 10 పనులు తీసుకోవాలని ఉత్తరువు వేశారు 'మీరు జంకకండి ఎన్నిపనులైనా పెట్టండి కావలసినంత డబ్బు మేము మంజూరు చేస్తున్నాం, ఆ పది పనులు ప్రారంభించండి' అన్నారు ఆ ప్రాంతంలో ఉండే north canal ఎగువకాలవ మూసివేయబడ్డది Grant చేశాము, డబ్బు పంపించాము అన్న ఈ 10 పనులలో 4 పనులు ప్రారంభించినారు మిగతా పనులకు డబ్బులేదు అన్నారు. ఈ 4 పనులకు కూడ మట్టి వేస్తూనే డబ్బు sanction లేమ కనుక నిలిపివేశారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కరువు ఎక్కువగా ఉన్నది 28-4-62 న రెవిన్యూ మంత్రిగారు అక్కడికువచ్చి 1000 గ్రామాలలో 920 గ్రామాలకు శిస్తు రెమిషన్ యిస్తున్నాను, ఇంక ఈ గ్రామాలలో వసూళ్ళు ఉండవని ప్రజలముందు వాగ్దానం చేసివెళ్ళారు అదేరోజున కలెక్టర్లను, తాసిల్దారులను అందరిని సమావేశపరచి గత 4, 5 సంవత్సరాలుగా ఉన్న సెస్సు బకాయిలను నిర్బంధంగా అయినాసరే వసూళ్ళకు పూనుకోవాలని ఉత్తరువులు యిచ్చారు ఎందుకు యీ ప్రభుత్వాలు అని అడుగుతున్నాను నేను ఈ ప్రశ్న వేసినప్పుడు మా జిల్లాలో కాంగ్రెసు M L A. లు కొంతమంది నాతో చెప్పారు. ఈ ప్రభుత్వం బ్రిటిష్ ప్రభుత్వంకన్న అధ్వాన్నమైన ప్రభుత్వం మాకు నోరులేదు మేము కొన్ని హద్దులలో ఉన్నాము మీరు యిష్టంవచ్చినట్లు మెమోరాండం యివ్వండి మేము వెనకాల ఉంటాము అని హామీ యిచ్చారు ఆ కాంగ్రెసు M. L. A. లు ఈరోజు యిక్కడ కొంతమంది ఉన్నారు అనుకోండి. మంత్రులకు భయపడి మాట్లాడే వారి సంగతి నేను చెప్పను. బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఈ కరువు కాలంలో చాల మెరుగు అని కాంగ్రెసు వాదులంతా ఈ జిల్లాలో అనుకొంటున్నారు. ఒకవైపున జిల్లా మొత్తంమీద 1000 కి 920 గ్రామాలలో శిస్తు రెమిషన్ యిస్తామని ప్రకటించారు. ఘాటుగా చెప్పినప్పుడల్లా మంత్రిగారు చాల బాధపడి మాకు మానవత్వం లేదంటారా ? మేము మనుష్యులం కాదంటారా అని అంటున్నారు. ఉరవకొండ తాలూకాలో, గుత్తి తాలూకాలో 6 సంవత్సరాలుగా వర్షాలు లేవు. 5 సంవత్సరాలుగా శిస్తు రెమిషన్ యివ్వబడింది. మంత్రిగారు యిచ్చిన order ఏమిటి ? శిస్తు రెమిషన్ యిచ్చింది 1¼ రూపాయి. వసూలు చేయమని కోరింది 2¼ రూపాయి సెస్సు. మానవత్వానికి నిర్వచనం ఏమిటో తెలియజేస్తే ఈ మానవత్వానికి అర్థం తెలుతాను 'ఆవు నంచే - కాదనిలే' అని అర్థం చేసుకోవలెనేమో అందుచేత పనులు కల్పించారు అనడం బొంకు. శిస్తు రెమిషన్ చేస్తున్నారు అనడం మోసము. 5 ఏళ్ళుగా ఉన్న

సెస్సులు యివ్వకపోతే ప్రజానీకం దగ్గరకు వెళ్ళి యింట్లో ఉండే రెండు మూడు బస్తాలు జప్తు చేస్తున్నారు. అటువంటి ఈ ప్రభుత్వానికి కొత్తపన్నులు వేయడానికి ఏ నైతికహక్కు ఉన్నదని అడుగుతున్నాను.

బి. వి. నారాయణస్వామిగారి report ను బట్టి ఆంధ్రదేశంలో రాయల సీమలో తలసరి ఆదాయం అందరికంటె చాల తక్కువ. బహుశః 104. రైతాంగానికి సంబంధించినంతవరకు అప్పులు తలసరి 46, 48 అనంతపురం జిల్లాలో 10 రూపాల లోపల కనబడుతున్నవారు 100 కి 80 మంది జనాభా. వీరికి ఒక కుటుంబానికి వచ్చే భూమి 2 ఎకరాలు కుప్కి రాయలసీమ జిల్లాల్లో అందులో అనంతపురం జిల్లాలో కరువు కాలంలో ఆదుకున్న కారణం చేతనా రెండు అణాలు చెల్లిస్తున్న రైతుకు, ఈ రోజు రూపాయి వేస్తున్నారు రు 0-4-0 తరం ఉన్నదానిని ఈ రోజు రూపాయి చేయబోతున్నారు. 100 కి 80 మంది జనాభా ఉన్న రైతాంగంలో మా జిల్లాలో కుటుంబానికి 12 ఎకరాలు కుప్కి వస్తుంది. 10 రూపాయల లోపువాళ్ళ సంగతి నేను చెబుతున్నాను ప్రభుత్వం లెక్కల ప్రకారమే ఎకరానికి 2½ పల్లాలు పడుతుంది. అంటే సంవత్సరానికి కుటుంబానికి వచ్చేది 25 పల్లాలు. ప్రతి రెండుసంవత్సరాలకు రాయలసీమ జిల్లాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కరువు వస్తున్నది. 2 సంవత్సరాలకు అతనికివచ్చే ఆదాయం 25 పల్లాలు. వివిధ జిల్లాలలో వివిధ తాలూకాలలో రైతులయొక్క పరిస్థితి ఏమిటో ఆలోచించి చేశారా ఈ పన్నుల విధానం! లేదు ఈ విధానమే కొన సాగితే రాబోయే అసెంబ్లీలో మరొక taxation bill తీసుకురావలసి వస్తుంది. అది పోలీసు జనాభాను పెంచడానికి, వాళ్ళకు అయ్యే అదనపు ఖర్చులు భరించ డానికి అదనమైన టాక్సులు వేయవలసి వస్తుంది. Drought affected areas కు tube wells ఏర్పాటు చేయాలని తలపెట్టాము, ఆలోచిస్తున్నాం-pilot scheme గురించి ఆలోచిస్తున్నాము అన్నారు. ఈ ఆలోచనలు నిత్యము సాగుతూనే ఉన్నాయి. ఎగువకాలవను నిర్మించడానికి యింత దీర్ఘకాలం తీసుకున్న మంత్రి వర్గం భారతదేశంలోగాని ప్రపంచంలోగాని మరొకటిలేదు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 సంవత్సరాలు అయింది. ఎగువకాలవగతి ఏమి అయింది. గుంతకల్ కాలవ ఎక్కడ ఉన్నదో కేంద్రప్రభుత్వం ఆటంకంగా నిలబడి ఉంటే - ఇన్ని సంవత్సరాలుగా కరువుకాటకాలకు గురి అవుతున్న ఈ జిల్లాలను కాపాడ డానికి మీరు యిస్తారా లేకపోతే మీసంగతి ఏమో చూస్తాము అని చెప్పుకోడానికి ధైర్యం కాంగ్రెసు ప్రభుత్వానికి ఉండాలి అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రకమైన పోరాటం సాగించకపోతే రాయలసీమ జిల్లాలు నిత్యము కరువుకు గురికాక తప్పదు, అందుకు ప్రభుత్వం చేయగలిగింది ఏమీలేదు. Pilot scheme అని పెట్టారు. అందుకు రాష్ట్రప్రభుత్వాన్ని అభినందించకుండా కేంద్రప్రభుత్వాన్ని అభినందించాల్సి వచ్చినందుకు చాల విచారిస్తున్నాను. ఈమధ్య లోక్‌సభలో కరువుప్రాంతాలను కాపాడడానికి ఆంధ్రప్రభుత్వంనుంచి ఏదైన విజ్ఞప్తి వచ్చి నదా, ఏదైన plan మీముందు పెట్టారా అని ప్రశ్నవేస్తే అలాటి plan ఆంధ్ర ప్రదేశ్ నుంచి మాకు రాలేదు అని వాళ్ళు చెప్పారు. ఈ Pilot scheme పెట్టిన

తరువాత ఆంధ్ర ప్రజలను గురించి ఆంధ్రప్రభుత్వంకంటె అప్పుడప్పుడైనా కేంద్ర ప్రభుత్వం ఈ కరువు ప్రాంతాల గురించి ఆలోచిస్తున్నదని అనుకోవలసి వస్తున్నది. శాశ్వత నివారణ చర్యలకోసం 8 కోట్ల రూపాయలతో pilot scheme తయారు చేశారు 100 రూపాయలు డబ్బు ఉన్నప్పుడు 100 రూపాయల డబ్బును ఎట్లా ఉపయోగించుకోవాలి, దేనికి ఎక్కువ ప్రాముఖ్యత నివ్వాలి అనేది ఆలోచించు కోవాలి. అది ఆలోచించకుండా 8 కోట్ల రూపాయలు దీనిమీద ఖర్చు పెడుతున్నారు. కరువు ప్రాంతాలలో యిది ఒక experiment. ఇది జయప్రదం అవుతుందా, కాదా అనేది ఈ ఎక్స్‌పెరిమెంటే తెలుపుతుంది. ఈ పైలట్ స్కీము యింకా అంగీకరింపబడవలసిన దశలో వున్నదనుకోండి. కాని, యీ రూపములోనే దీనిని అమలుజరుప ప్రయత్నిస్తే మాత్రం యిది జయప్రదం కాదని మనవి జేస్తున్నాను కనుక దీనిని గూర్చి జాగ్రత్తగా ఆలోచించండి. ఇందులో మూడు ముఖ్యమైన విషయాలు గమనించాలి. మొదటిది నీటి వనరుల సంపాదన, రెండవది సక్రమంగా ఆయాప్రాంతాలకు అందజేసే ఏర్పాటు, మూడవది పారిశ్రామికాభివృద్ధికి అవసరమగు కృషి, పది శాతం రిటర్న్ వచ్చే ప్రాంతంలో మాత్రమే విద్యుచ్ఛక్తి యివ్వబడుతుందనడం న్యాయం కాదు. ఆ శాతాన్ని యివ్వగలిగిన ప్రాంతాలు చాలా తక్కువగా వున్నాయి. ఆ పద్ధతి ప్రకారం గనుక చూస్తే అనేక వెనుకబడిన గ్రామాలు యింక ఎప్పటికీ అభివృద్ధి చెందని విధంగానే వుండిపోవలసి వస్తుంది కరువు ప్రాంతాలలో యీ విధానాన్ని అమలుజరుపడానికి వీల్లేదు. విద్యుచ్ఛక్తిని కనుక యివ్వకపోయినట్లయితే వండుకొనడానికి కావలసిన వస్తువులన్నియిచ్చి కట్టెలు యివ్వని పద్ధతిగా యిది అవుతుంది. నేను యింతకుముందు చెప్పిన ముఖ్యమైన విషయాలను దృష్టిలో పెట్టుకొని యీ పైలట్ ప్రాజెక్టును అమలుజరుపడానికి పూనుకొనవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతున్నాను. ఒకవేళ చట్టరిత్యా పది శాతం రిటర్న్ రానిదే విద్యుచ్ఛక్తి యివ్వడానికి వీలులేకపోతే యిప్పుడు కోళ్లకు, కుక్కలకు ప్రభుత్వం ఖర్చుపెట్టదలచుకుంటున్న 88 లక్షల మొత్తాన్ని రైతాంగానికి సబ్సిడీగా యిచ్చి, కరువు ప్రాంతాలలో యీ సౌకర్యాన్ని కలుగజేయవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే యీ పైలట్ స్కీము జయప్రదంగా కావడానికి అవకాశముంటుందని మనవి జేస్తున్నాను.

శ్రీ సిహెచ్. గంగిసెట్టి —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన 1962-63 బడ్జెటును నేను ఆమోదిస్తున్నాను, మొన్న మనం సెలెక్టు కమిటీకి పంపిన అదనపు పన్నుల బిల్లు వలన రైతాంగముపై మోయలేని పన్నులభారం పడుతుందన్న మాటవాస్తవం. ముఖ్యంగా మా సెంట్రల్ డెల్టాకు యీ భారం ఎక్కువగా వుంటుంది. అయితే అంతమాత్రం చేత మేము భయపడడం లేదని ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను. ఎందుకంటే—ప్రజలకు కావలసిన అవసరాల జాబితాను బ్రహ్మాండగా మనం ప్రభుత్వానికి అందజేస్తున్నాం. వాటిని నెరవేర్చడానికి ప్రభుత్వానికి డబ్బు కావాలనే విషయం మనం మరచిపోకూడదు, ఏదో ఒక రూపంలో ప్రభుత్వం డబ్బు సంపాదించవలసివుంది. ఈ సమయంలో నా ప్రాంతానికి సంబంధించిన కొన్ని అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తాను.

గత సమావేశములో—26-8-62 వ తేదీన నేను యీ సభలో అలమూరు బిడ్జి గూర్చి మనవిజేశాను దానిని యిప్పుడు మరొకసారి జ్ఞాపకం చేయదలచుకున్నాను. దీనిని ఏర్పాటు చేయనంతకాలం మా సెంట్రల్ డెల్టా ప్రజలకు ఒక ముఖ్యమైన సదుపాయం లేదనే విషయం గ్రహించవలసిందిగా ప్రభుత్వానికి తెలియ చేసుకుంటున్నాను. అనకట్టపై మరొక మూడు అడుగుల ఎత్తున ఒక చక్రం నిలిపి, రెండవ పంటకు నీటిని సరఫరా చేయడానికి ఒక స్కీము వేశారు ఆ కార్యక్రమాన్ని కూడ సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను అమలాపురం మునిసిపాలిటీ గూర్చి యింతకుముందు ఒకసారి మనవిచేశాను ఆ మునిసిపాలిటీ క్రిందనున్న ప్రాంతమంతా చాలా అనారోగ్యానికి అలవాలమైవుంది. ఈ విషయం ప్రభుత్వానికి కూడతెలుసు. అక్కడ నుండి మురుగునీరు సక్రమంగా పోయే సదుపాయంలేక బోదకాలు వ్యాధి ఆ ప్రాంతమంతా విపరీతంగా వ్యాపించివున్నది. మంచినీటి సరఫరా చేయడానికిగాను మునిసిపాలిటీ వారు 10 లక్షల 50 వేల రూ. చిల్లర అప్పుగా యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆ అప్పును యిచ్చి అక్కడ సదుపాయాలు కలుగడానికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతకుముందు రైతులకు అగ్రికల్చర్ డిపార్టుమెంటు ద్వారా ఎరువులు అంద జేస్తుండేవారు అది సక్రమంగా జరగడంలేదని యిప్పుడు సమితులు, పరిషత్తులకు ఆ అధికారంయిస్తూ, మార్కెటింగ్ సొసైటీస్ నుండి పంపించే ఏర్పాటు చేశారు అయితే యిక్కడకూడ కొంత దుబారా జరుగుతున్నదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చి వుంటుందని భావిస్తున్నాను దీనిని ప్రభుత్వం అరికట్టాలి. మార్కెటింగ్ సొసైటీస్ యొక్క డైరెక్టర్సును విజిటర్స్‌గాఉంచి, స్పెషల్ అఫీసర్సును నియమించి ఎరువులు రైతులకు సక్రమంగా అందే సదుపాయం చేయవలసిందిగా కోరుతున్నాను. మా ప్రాంతంలో కాల్వలసదుపాయం కూడ సరిచేయవలసివుంది. కోడూరు కోస, అల్లవరం, నిమ్మకాయల కొత్తపల్లి, కొమరగిరి పట్నం మొదలగు ప్రాంతాలలో దాదాపు నూటపదిమందికి ఒక్కొక్కరికి అయిదెకరాల చొప్పున యివ్వడం జరిగింది. కాని కాల్వల సదుపాయం లేకపోవడం వలన, వర్షాలు సక్రమంగా లేక అక్కడ పంటలేమీ పండని పరిస్థితి వుంది. భావులు త్రవ్వడం, యితర నీటివరుసలు కల్పించే ప్రయత్నాలు చేసి ఆ ప్రాంత ప్రజలకు పంటలు పండించికొనే అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. తరువాత, కొమరగిరి పట్నం, సముద్ర ప్రాంతం. అక్కడ పంటలు ఎక్కువగా వుండవు. అందువలన, అక్కడ సర్వేచెట్లు వేసి వంటచెరకును ఉత్పత్తిచేసి యితర ప్రాంతాలకు పంపుతుంటారు. అక్కడ రవాణారి సౌకర్యాల్ను అభివృద్ధిచేయవలసిన అవసరం ఎంతయినావుంది అక్కడినుండి రాజమండ్రికి రవాణారి ఫడవలు వేయడానికి వీలుంటుందని ప్రభుత్వమొక స్కీము తయారు జేసింది. దానిని త్వరగా అమలు జరుపవలసిందిగా కోరుతున్నాను.

దానిని పూర్తి చేసి రైతులోకానికి సహాయం చేయించవలసిందిగా కోరుతున్నాను. అమలాపురం తాలూకాలోని అల్లవరం నియోజకవర్గం విషయం ప్రభుత్వానికి తెలిసే వున్నది. ఆ రిజర్వు నియోజకవర్గంలో హరిజన జనాభా

ఎంతవున్నదో అంత అగ్నికుల క్షత్రియులనే కులంవారి జనాభాకూడ వున్నది. మా ఏరియా సముద్రం ఒడ్డున వుండుటచేత హరిజనులు, అగ్నికులక్షత్రియులు యితరుల కంటే అదనంగా వున్నారు వారికి పడవలు వగైరాలిచ్చారు. వారు సముద్ర గర్భంలోనికి పోయి చేపలు పట్టడానికి ఏర్పాటు చేశారు. కాని ఆ పడవలు సరిపోవడం లేదు. వలలు సమకూర్చుకోడానికి నూలుకూడ విపులంగా తయారు చేయించి యివ్వవలసిందిగా కోరుతున్నాను పట్టుచున్న చేపలను తొందరలో, సకాలంలో నిర్ణీత స్థలాలకు తీసుకుపోడానికి వీలుగా మార్గాలు లేక యిబ్బంది పడుతున్నారు అందుకుగాను 4 bridges కట్టినట్లయితే బాగుంటుందని నేను గత సమావేశములో సూచన చేశాను. అవి (1) బెండ మూరు లంక వాడ రేవు మధ్య, (2) కొమరగిరి పట్నం సామంతకూర్ల మధ్య, (3) చల్లపల్లి సామంతకూరు మధ్య, (4) నిమ్మకాయల కొత్తపల్లి ఉప్పలగుప్త మధ్య ఈ నాలుగు బ్రిడ్జిలు కట్టినట్లయితే సరకును పట్టణాలకు అందించి, ఎక్కువ డబ్బు సంపాదించడానికి అవకాశం వుంటుందని మనవి చేస్తున్నాను. మత్స్య పారిశ్రామి కులకు ఒక నిర్ణీత సమయంకూడ వుండడం చాల అవసరమని నా అభిప్రాయం.

ఇక తూర్పు గోదావరి జిల్లా వెల్ ఫేర్ శాఖను గురించి రెండు, మూడు మాటలు చెప్పవలసియున్నది అక్కడ హరిజనవేటలో వున్న ప్రాథమిక పాఠశాల భవనం దాదాపు 5, 6 సంవత్సరాల క్రితం కట్టబడినది. ఈ నాడు వాటికి పైకప్పులు, వాసాలు లేక చాల బాధపడుతున్నారు. వర్షాకాలం సమీపించింది. ఆ బిల్డింగ్సులో పాఠశాల నడుస్తుందా లేదా అనే భయంకూడ వున్నది. ఈ శాఖ ముఖ్యమంత్రిగారి అజమాయిషీలో వున్నది అద్దె భవనంలో తప్ప యిప్పుడు ప్రభుత్వ బిల్డింగులలో పాఠశాల నడపడానికి అవకాశం లేదు. ముఖ్య మంత్రిగారు యిది గమనించి బిల్డింగు పైకప్పులు వూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. తోండవరం, గుల్లేపల్లి అనే మెట్ట గ్రామాలలో మంచి కూరగాయలు పండించ డానికి అవకాశాలున్నాయి. చాల కాలం నుంచి మోటలు తోలి కూరగాయలు పండిస్తున్నారు. విద్యుచ్ఛక్తి సరఫరా చేసినట్లయితే యింకా వీలుగావుంటుంది. దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని యింకా అవి Chief Engineer గారి table మీదనే వున్నయేమో ననిపిస్తోంది. విద్యుచ్ఛక్తి వెంటనే sanction చేసినట్లయితే ఎక్కువ కూరగాయలు పండించి పట్టణాలకు అందించడానికి అవకాశం వుంటుంది.

లంక ప్రదేశాలలో విత్తనాలు వేస్తున్నారు. ఎందుకోగాని ఆ గోదావరి మహాతల్లికి ఆగ్రహం కలిగి వచ్చి ప్రతి ఏటా నాశనం చేయడం జరుగుతోంది. పంటలు పోయిన పరిస్థితులలో తగు సదుపాయాలు కల్పించవలసిందిగా కోరుతు న్నాను. బ్యాంకులు ఆర్థికశాఖ అజమాయిషీలో వుంటున్నాయి. కమ్యూనల్ జి. ఒ. ననుసరించి అయినా హరిజనులకు షేరుహోల్డర్లుగా వాటిల్లో సభ్యత్వం యిస్తే బాగుంటుందని నేను సూచిస్తున్నాను. 5, 6 పీవర్స్సొసైటీలకు ఒక డైరెక్టరు కంపెనీలో వుండితీరాలని ప్రభుత్వం ఆదేశించింది. సెంట్రల్ డెల్టాకు ఆనుకొని 80 - 90 Field Labour Societies వున్నప్పటికీ ఒక్క డైరెక్టరుకూడ

లేక పోవడం చాల అన్యాయం. ఇక నుంచి Field Labour Societies నుంచి యిద్దరు డైరెక్టర్లు తప్పనిసరిగా వుండాలని ఆదేశించాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

* (శ్రీ) సి. బాలిరెడ్డి — అధ్యక్షా, ఈ బడ్జటు మీద చాలమంది మాట్లాడారు అందరు మాట్లాడినిదీ విన్నారు. ఎంతమంది ఏమి చెప్పినా, ఎన్ని విధాల ప్రాధేయపడినా ఆర్థిక మంత్రిగారు యీ పన్నుల విషయంలో Public opinion కు పంపడానికి యిష్టపడడం లేదు. అందువల్ల, వారు మాకు ఎంత కావలసిన వారైనప్పటికీ, వారిపై మాకు ఎంత ప్రేమ ఉన్నప్పటికీ, యీ బడ్జెటును ఒప్పుకోడానికి వీలులేకుండా వుంటున్నది ఈ బడ్జటు అలాట్‌మెంట్లు చూస్తే ఆర్థికమంత్రిగారు న్యాయవాది కాడు, అన్యాయ వాది అని చెప్పక తప్పదు వేరు వేరు Headsకు ఎంతెంతో భేదాలున్నాయి ఈ కేటాయింపు మా తాలూకాకు వచ్చేసరికి మరీ అన్యాయమైపోయింది. విద్యుచ్ఛక్తి శాఖామాత్యులు సైంధవుడులా వున్నారు, ఎవరితోనైనా సరే పోరాడి, ఎక్కువ ప్రయత్నంచేసి, యీ పద్దుకు ఎక్కువ మొత్తం సంపాదించి, పల్లెప్రాంతాలన్నిటికీ విద్యుత్సరఫరా చేస్తారని మేము గొప్ప ఆశపెట్టుకున్నాము తీరా Budget లో చూస్తే Power and Irrigation Head క్రింద గత సంవత్సరం 24 కోట్లుండే యీ సంవత్సరం 21 కోట్లకు తగ్గించారు. విద్యుచ్ఛక్తి శాఖామంత్రిగారి శక్తి మిగతా వారిముందు చాలలేదని చెప్పవలసి వస్తోంది. పల్లెప్రాంతాలకొచ్చేటరికి పంపిణీ విధానంలో చాల అన్యాయం జరిగింది. ముఖ్యంగా రాయలసీమలో కడపజిల్లా పులివెందల తాలూకాకు చాల అన్యాయం జరిగిందని చెప్పకతప్పదు ప్రజలంతా యీ బడ్జటును చూచి చాల బాధపడుతున్నారు. ముఖ్యమంత్రిగారు భూమిశిస్తు 100 కి 100 పెంచుతామని ఒకేమారు చెప్పారు. మాకు చూడగానే చాలా బాధ కలిగింది ఆర్థికమంత్రిగారు మాత్రం దానికే కొంచెం త్రిప్పి యీ సంవత్సరం మనది surplus Budget అన్నారు. రావలసిన పన్నులు, అప్పులు అన్నీ వస్తే surplus అవుతుందని తేలుతోంది. చూడగానే చటుక్కున భయపడకుండా కొంతవరకు చదివితే బాధ కలిగేటట్లుగా వున్నది. ఇందులో irrigation and

(*Mr. Speaker in the Chair*)

power క్రింద రు. 21 కోట్లు ఈ సంవత్సరం ఖర్చు చేస్తామని అన్నారు. తుంగభద్ర కెనాల్ గురించి ఇంతకుముందు కొన్ని లక్షలు ఏర్పాటైనాయి, ఇంకా అధికంగా తుంగభద్ర కెనాల్‌కు శాక్షన్ చేస్తామని చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో కరువుతో ఏ విధంగా బాధపడుతున్నారో చాలా మంది మిత్రులు చెప్పారు. అనంతపురం జిల్లాకు ప్రక్కజిల్లా, ప్రక్క తాలూకామాది, వారు చెప్పిన బాధలలో ఒక అక్షరంకూడా తప్పలేదు. అంతకంటే మిక్కుటంగానే బాధపడేవారము మేము తుంగభద్ర కాలువ వస్తుందని ఆశతోవున్నాం

(శ్రీ) టి. నాగిరెడ్డి :— రాదు,

year 1962-63.

శ్రీ సి. హెచ్. జాలిరెడ్డి (పులివెందుల) — నాగిరెడ్డిగారు రాదని చెబుతున్నారు పులివెందల కాలువ అని ఒకటి ఉండాలి. రెండవ దశలోనో మూడవ దశలోనో రావచ్చు, అది map లోనేలేదు, దానిని గురించి గత ఎన్నికలలో చెంకాయ కొట్టినారు అది తప్ప దానిని గురించి ఇంతవరకు అనుకున్నవారు కాని చేర్చాలని ప్రయత్నం చేసేవారు కాని ఎవరూ లేరని చెప్పవలసి ఉంటుంది. పులివెందల కాలువకు ఎస్టిమేట్ల ప్రకారం 11½ కోట్లు అవుతుందని అన్నారు. ఢిల్లీలో ఇరిగేషన్ మంత్రిగారు చెప్పినారని వచ్చిన వార్త ఏమిటంటే అర్ధం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే మిగతా అర్ధం కేంద్రం ఇస్తారని వార్త వచ్చింది. ఎన్నో ఖర్చులు చేస్తున్నాము. మేము ఎన్నోవిధాలుగా ఊరంవల్ల కష్ట పడుతున్నాము, ఈ విషయం ఇంతకుముందే చెప్పుకున్నాము-మరల చెప్పుకోవలసిన అగత్యంలేదు అందుకు 75 లక్షల రూపాయిలను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని మనవిచేస్తున్నాను. Subsidised wells గురించి చెప్పారు. అందుకు 48 లక్షలు ఏర్పాటు అయినట్లు బడ్జెటులో వ్రాసారు, ఏ విధంగాను నీటి సప్లైలేని వారికి 48 లక్షల ఖర్చుతో బావులు ఏర్పాటు కావు. ఒక్క తాలూకాలో లెక్కవేసినా 10 వేల కుటుంబాలుంటాయి. Labour అంతాపోను పులివెందల తాలూకాలోనే 10 వేల కుటుంబాలు వుంటాయి.ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క బావికిరు. 735లు చొప్పున వేసినా ఒక్క తాలూకాకే 75 లక్షలు అవుతుంది అటువంటివి తొమ్మిది తాలూకాలు మా జిల్లాలో వున్నాయి అటువంటివి 20 జిల్లాలు రాష్ట్రంలో వున్నాయి అందువల్ల కేటాయించిన 45 లక్షల రూపాయిలు ఏ విధంగాను చాలదని విన్నవించుకుంటున్నాను. బావులకు సబ్సిడీ ఇస్తే ఒక విధంగా వారికి సీళ్లు పోసినట్లు ఉంటుందనీ ఆర్థికమంత్రిగారికి విన్నవించుకుంటున్నాను, విద్యుచ్ఛక్తి విషయంలో, కొన్ని కోట్లు ఖర్చు చేస్తున్నాము. హంపి, గుత్తి, కడప 132 కె. జి లైన్ కాక్షన్ అయినది, వస్తుంది అని చెబుతున్నారు. చెప్పడం చాలా రోజులైనది, మూడవ ప్రణాళికలో మనరి ఉంటున్నప్పటికి ఇంతవరకు ఒక్క గ్రామాన్నైనా విద్యుచ్ఛక్తి, నీళ్లు ఇచ్చిన పాపానపోలేదు, తృతీయ ప్రణాళికలో ఒక సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని రెండు సంవత్సరాలుగా చెబుతున్నారు, దొరిగల్లునుంచి వచ్చే ఒక లైన్ రెండు, మూడు గంటలు మాత్రమే ఉంటుంది, బాధచేత మరల విన్నవించుకుంటున్నాము, మొత్తం రాయలసీమలో బావులక్రింద అయ్యే వ్యవసాయం పులివెందల తాలూకాలో ఎక్కువగా ఉందని చెప్పవలసిఉంది. పులివెందలలో సబ్ స్టేషన్ ఏర్పాటుచేసే విషయమై కొంత డబ్బు కేటాయిస్తారని ఆశిస్తున్నాను. డీసెల్ సెట్లుకూడా వున్నాయి, పులివెందుల town కు కొన్ని గంటలు మాత్రమే విద్యుచ్ఛక్తి సరఫరా అవుతుంది. ఒక డీసెల్ ఇంజన్ ద్వారా వేంపల్లి మొదలైన గ్రామాలకు ఇచ్చే ఏర్పాటుచేస్తే అనుకూలంగా వుంటుందని కోరుతున్నాను. ఈ మధ్య gas turbo generators వస్తాయని చెబుతున్నారు. వాటిని ఎక్కడ ఉంచుతారో తెలియదు కాని అవి వస్తాయని చెప్పారు. అటువంటు వేమైనావుంటే మాప్రాంతానికి ఇవ్వడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను ఆంధ్రదేశానికి విద్యుచ్ఛక్తి విషయంలో చాలా అన్యాయం

చేసామని కేంద్ర ప్రభుత్వం వారికి కూడా తెలియవచ్చిందని చెబుతున్నారు. ఇటువంటిది జపాన్‌లో కూడా ఉందని అన్నారు. అక్కడ ఊరికే ఉన్నది, అదేమైనా వీలుంటే తెప్పిస్తే మెగావాట్లకంటె జపాన్‌నుంచి వచ్చేది ఎక్కువ సరఫరా చేస్తుందని తెలుస్తోంది ఇటువంటి దానిని తెప్పించి ఆంధ్ర దేశానికి విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని విన్నవించుకొంటున్నాను. Industrial development corporation, Mining corporation, Finance Corporation ఇటువంటి చాలా కార్పొరేషన్లు పెట్టారు కార్పొరేషన్లు చాలా అవసరమే, వీటికి staff మొదలైన వాటికింద ఎంతోడబ్బు ఖర్చుఅవుతోంది అప్పులు ఇవ్వడానికి ఎట్లాగూ కోఆపరేటివ్ బ్యాంకులు, లాండ్ మార్ట్‌గేజ్ బ్యాంకులు పెట్టాము, వాటిద్వారా ఈ అప్పులు ఇవ్వాడానికి ఏర్పాటు చేస్తే బాగుంటుదేమో, కొంత ఖర్చు తగ్గుతుందేమో ఆలోచించాలని కోరుతున్నాను, ఈ కార్పొరేషన్ల వల్ల డబ్బు ఉన్నవారికే చేరుతోంది, పులివెందలలో మైన్సు విపరీతంగా వున్నాయి. అస్ బెస్టాస్, బెరైటిస్‌వంటి raw material ఎంతోవుంది. మేము అసలే కరువుతో బాధపడు తున్నాము. ప్రకటడానికే డబ్బులేదు. ఏ పరిశ్రమనైనా స్థాపించాలన్నా మాకు ఆస్థి ఉండి పూచీ పడితే కార్పొరేషన్ వారు డబ్బు ఇస్తారు డబ్బులేకపోతే ఏ పరిశ్రమను స్థాపించడానికి వీలులేకుండా ఉంటోంది. దీనిని గమనించి ప్రభుత్వంవారు అక్కడ ఏదైనా పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేస్తే అక్కడి వారికి ఎవో పనులు దొరికి కొంత బాగుపడి దానికి అవకాశం ఉంటుంది Small scale industries గురించి కూడా చెప్పారు ఆ కరువు ప్రాంతంలో ఏవైనా small scale industries పెట్టినట్లయితే కొంత సదుపాయం ఉంటుందని విన్నవించుకుంటున్నాను. కొన్ని suggestions మాత్రమే చెబుతున్నాను. ఇప్పుడు cottage industry క్రింద lather societies ను పెడుతున్నారు అక్కడ స్థానికంగా వుండే ఇద్దరు ముగ్గురు సభ్యులే కొంతడబ్బు కట్టడం, వాళ్లే కొంత మందిని చేర్చుకోడం,వారికే ఎదో కొంత డబ్బు assistance గానో loan గానో ఇవ్వడం జరుగుతోంది ఇవన్నీ సక్రమంగా జరగలేదని చెప్పవలసి వస్తోంది అనధికారులుండడంవలనsupervisionచేయడానికిబాగుంటారేమోగానిజీతభత్యాలు లేకుండా కొలువు చేయాలంటే mal-administration క్రింద తయారయింది, అందుచేతఒక సేల్సుమన్‌ను అక్కడ నియమించి అక్కడ తయారైన వస్తువులను అమ్మిస్తేలాభం వస్తుందోలేదో తెలుస్తుంది కానిఊరికినే అనధికారులకువిడిస్తే సక్రమంగా జరగదని విన్నవించు కుంటున్నాను. గరల్స్ పాలీటెక్నిక్ స్కూలు గురించి చాల మంది చెప్పారు కడపలో కొన్ని వార్తలు వచ్చాయి. దానిని కడపలో స్థాపించాలని విన్నవించు కుంటున్నాను. నేను కూడా పల్లె నుంచి వస్తున్నాను కనుక హరిజనుల గురించి నాకు తెలుసును, వారికి విద్యలో సహాయం చేస్తున్నారు, నిజమే, అయినప్పటికి వారు ఉండడానికి ప్రతి హరిజన కుటుంబానికి ఒక one room tenement అయినా కట్టించి సదుపాయం చేయాలని కోరుతూ సమయం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపు తున్నాను.

Financial Statement (Budget) for the year 1962-63.

*శ్రీ కె పున్నయ్య (పొందూరు)—అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రతిపాదించిన బడ్జెటును బలపరుస్తూ కొన్ని ముఖ్య విషయాలను గురించి ప్రస్తావించ దలచుకున్నాను మన ఆర్థిక శాఖా మాత్యులు గత అయిదు సంవత్సరాల నుంచి బడ్జెటు ప్రవేశపెట్టినప్పుడు ఏదో ఒక క్రొత్త సంక్షేమ కార్యక్రమాన్ని ప్రకటన చేస్తూ ఉండడం ఎంతో సంతోషించ తగ్గ విషయము. ఈ సంవత్సరం ప్రీ యూనివర్సిటీ విద్యార్థులు మెరిట్ చూపినప్పుడు ఆర్థిక దుస్థితిలో వారి తలిదండ్రులున్నప్పుడు వారికి కాలేజి కోర్సులకు సంబంధించినంత వరకు free education యిస్తామని ప్రకటన చేయడం ముదావహం. అందుకు ప్రత్యేకంగా వారిని అభినందిస్తున్నాను అలాగే గత సంవత్సరం old age pensions గురించి ప్రస్తావించారు. ఈ సంవత్సరం old age ని 70 సంవత్సరాలు కాకుండా 60 సంవత్సరాలేనని ప్రకటన చేయడం సంతోషకరం. ఈ విధమైన అభివృద్ధి కార్యక్రమాలను గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని సహాయం చేస్తున్నందుకు సంతోషంగా ఉన్నది అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టడానికి గట్టి ప్రయత్నం చేయడం చాల సంతోషించ తగ్గ విషయం. ప్రజలందరూ గట్టిగా విమర్శ చేస్తారేమో పన్నుల ప్రతిపాదనలు కూడదని పదేపదే చెప్పినా ఆర్థికశాఖా మాత్యులు భయపడరు. ఎంత గట్టిగా విమర్శ చేసినప్పటికీ వారు చలించరు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టడానికి ప్రయత్నించడంలో, రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించి ముందుకు తీసుకొని పోవడంలో నిశ్చలమైన మనస్సుతో దృఢమైన సంకల్పంతో పని చేస్తున్నందుకు సంతోషపడుతున్నాను. 17 కోట్ల రూపాయలు సమకూర్చితేకాని 805 కోట్ల రూపాయల ప్లానులో యీ సంవత్సరానికి సంబంధించిన ప్లాను విజయవంతంగా అమలు చేయడానికి వీలు లేదని చెప్పారు. 17 కోట్లను ఏ విధముగా సమకూర్చుకోవాలంటే 10 కోట్లు public debt ద్వారా, 2 కోట్లు యిది వరకు యిచ్చిన అప్పులను వసూలు చేసుకుంటూ 5 కోట్ల రూపాయల వరకు పన్నులను వేసుకుంటే మంచిదని ప్రస్తావన చేయడం సమంజసముగా ఉన్నది. భూమిశిస్తును హెచ్చుచేసే బిల్లు మనముందుకు రావడం, దానితోపాటు భూమిశిస్తుకు సంబంధించిన 5 చట్టాలను రద్దు చేస్తూ ఉండడం కూడా యీ సందర్భంలో ప్రత్యేకంగా గమనించాలి. రాష్ట్రంలో ఉన్న రైతులందరూ అనేక రకాలైన పన్నులు కాకుండా ఏదో ఒక రకమైన పన్ను వేస్తే ప్రభుత్వాన్ని తప్పకుండా బలపరుస్తామని చెబుతున్నారు. Surcharge, wet assessment యిలాంటివి కాకుండా ఒకే రకమైన పన్ను వేస్తే మంచిదని రైతులు చెప్పారు. ఈ మధ్య రాష్ట్రం అంతా మంత్రులు పర్యటన చేసినప్పుడు రైతుల సమావేశంలో పన్నుల ప్రస్తావన చేయడం తెలిసినదే. నూటికి నూరుపాళ్లు పెంచారని ప్రజలందరూ ఆందోళన చెందుతున్నారనే దానికి శ్రీ రామచంద్రా రెడ్డిగారు నూటికి నూరు అనేది మాటవరుసకు గాని యదార్థంగా ఆ పరిస్థితి లేదని తమ ప్రసంగంలో తెలియజేయడం ప్రత్యేకంగా గమనించాలి. సెలెక్టు కమిటీవారు సర్వాధికారం కలిగినవారుగా ఉంటారు. వారందరూ ఎటువంటి నిర్ణయం చేస్తారో వేచి చూడాలి. ఈ సందర్భంలో ప్రజాభిప్రాయం ప్రకటితం

అవుతూనే ఉంది. ఒక ప్రక్క బలపరుస్తున్నవారు ఉన్నారు ఇంకొక ప్రక్క విమర్శచేసిన వారు ఉన్నారు. రెండు అభిప్రాయాలకు golden mean తీసికొని యోగ్యంగా చేసినప్పుడే చాల బాగుంటుంది. వాటిని ఆర్థిక శాఖామాత్యులు గట్టిగా మనస్సులో పెట్టుకునే ఉన్నారని యీ సందర్భంలో మరచిపోకూడదు మన financial resources అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉంది. ఎలక్ట్రిసిటీ అనుకున్నంత సంతృప్తికరంగా లేదు. ట్రాన్స్‌పోర్టు కూడా బాగా అభివృద్ధి చెందవలసిన అవసరమున్నది. ఇవన్నీ బాగా అభివృద్ధి చెందినప్పుడు రైతులపైన పన్నులు వేయవలసిన అవసరం ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం శనంతటతాను యిలాంటి ఓనరులు నిర్మించుకోగలిగినప్పుడు పన్నులభారం తగ్గుతుంది అంత వరకు అందరూ ప్రయత్నం చేయవలసి ఉన్నది. అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ఆర్థిక పరిస్థితులకు చక్కపెట్టుకొనకపోతే అభివృద్ధి కార్యక్రమాలను ఆపుకోవలసిన అవసరం ఉంటుంది. అదనంగా ఒక యూనివర్సిటీ గుంటూరు వద్ద నాగార్జున యూనివర్సిటీ అనే పేరుతో కావాలనుకున్నాం, దానిని ఏర్పాటు చేయాలంటే ధనం కావాలని గుర్తుంచుకోవాలి పెద్ద ప్రాజెక్టులకు ఎంత ధనం ఖర్చవుతుందో తెలుసును. రు 91 కోట్లు ఖర్చయే స్కీము నాగార్జున సాగర్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది అది సంపూర్ణంగా నిర్వహించ గలుగుతామనే ఆత్మవిశ్వాసంతో నిర్వహించ గలగడం సాహసోపేతమైన కార్య క్రమం. అది కేంద్రప్రభుత్వం నిర్వహించవలసిన కార్యక్రమం. అలాంటి మన ప్రభుత్వం "మేమే సాధిస్తాముది కేంద్ర ప్రభుత్వానికి అప్పీల్ చేశాము, కాని వారు వినలేదు State sector లో తీసుకోవలసిందన్నారు. భయం లేదు తీసుకుంటాం తప్పకుండా సాధిస్తాం, మూడవ పంచవర్ష ప్రణాళికలోపల పూర్తి చేస్తాం" అని చెప్పడం సాహసం. ఇంత బ్రహ్మాండమైన ప్రాజెక్టును మన ప్రభుత్వం ప్రారంభించినప్పుడు పన్నులభారం ప్రజలపైన మోపవలసిన అవసరం ఏర్పడినది ఈ సంవత్సరం 9 కోట్ల రూపాయలు దాని క్రింద ఖర్చు పెట్టవలసిన అవసరము వున్నది ఆ ప్రాజెక్టును ఆపుకొంటామా ? ఆపుకొనడానికి వీలు లేదని ప్రజలందరకు తెలుసు. ఎన్నికష్టాలు వున్నప్పటికి వాటిని ఎదుర్కొని సాధించాలని ప్రజలు వత్తిడి తెస్తున్నప్పుడు ప్రభుత్వము పూనుకొంటున్నందుకు సంతోషపడాలి వంశధార ప్రాజెక్టు వుంది. అది పెద్ద ప్రాజెక్టు. దీనిని కేంద్ర ప్రభుత్వము తీసుకొనవలసిన అవసరం వున్నది. దానిని విజయవంతము చేయాలనే ఉద్దేశముతోనే ప్రభుత్వము వున్నది. అట్లా లేకపోతే ప్రజాభి ప్రాయం వేరే వుంటుంది. ఆర్థిక పరిస్థితులనుబట్టి, ఆయా జిల్లాల అవసరాలను బట్టి ప్రాధాన్యత యిస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు చాల సంతోష ముగా వుంది. కాబట్టి ప్రభుత్వము పన్నుల ప్రతిపాదనలను చేసినపుడు అందరు దానిని బలపరచవలసిన అవసరము వున్నది. Decentralisation of power అని చెప్పి జిల్లా పరిషత్తులను ఏర్పాటుచేసుకొన్నాము. అవి అనేక కార్యక్రమాలు పాగిస్తున్నవి. అవి ప్రభుత్వానికి కొన్ని స్కీములను తెలియపరచినపుడు

ప్రభుత్వము వాటిని అంగీకరించకుండా వున్నది ఆర్థికలోపము అని చెపుతున్నారు. నియమబద్ధమైన పద్ధతులు వున్నవి. ఇన్ని schools పెట్టండి అని ఒక ఆదేశము ఇవ్వాలి ఒకవేళ అంతకన్న ఎక్కువ పెట్టినపుడు వాటిని రాష్ట్ర ప్రభుత్వము అంగీకరించాలి ఆర్థిక సహాయము చేయవలసి వుంటుంది జిల్లా పరిషత్తులు ఏది వ్రాసినా విధిగా మంజూరుచేసే పరిస్థితి కల్పించాలి Administration కు సంబంధించి డబ్బు sanction కావాలని కలెక్టరు వ్రాసినపుడు అంగీకరిస్తున్నారు కాని జిల్లా పరిషత్తులు వ్రాస్తే అంగీకరించడంలేదు దానిని examine చేసి ఆర్థికపరిస్థితులదృష్ట్యా వీలులేదని చెప్పడము జరుగుతోంది. జిల్లా పరిషత్తులలో I A.S. ఆఫీసర్లను సెక్రటరీలుగా వేయండి, అప్పుడయినా ప్రభుత్వానికి నమ్మకము వుంటుందేమో! వారు ఏది వ్రాసినా పరిశీలనచేసి వ్రాస్తూ వుంటారేమో అనే సంగతి ప్రభుత్వము గమనిస్తుందేమో! కాబట్టి ఇప్పుడున్న R D O Cadre కాకుండా I.A S Officers ను వేయండి. Schools విషయమై grants కావాలని జిల్లాపరిషత్తులు ప్రభుత్వానికి తెలియజేస్తే D.E O గారు Director of Public Instruction కు వ్రాస్తేగాని మంజూరు కావడములేదు. ఈ dual విధానము మంచిది కాదు. Agricultural Department కు సంబంధించిన వ్యవహారము ఏదయినా తీర్మానముచేసి పంపిస్తే మరల District Agricultural Officer పంపినపుడే మంజూరు అవుతుంది. జిల్లాపరిషత్తు Standing Committees లో తీర్మానాలు pass చేస్తారు. వాటికి Collector చైర్మన్‌గా వుంటారు. ఆ తీర్మానాలకు విలువలేకుండా పోతోంది. కాబట్టి వీటన్నింటిని బాగా ఆలోచన చేయాలి జిల్లాపరిషత్తులు సరియైన తీర్మానాలు pass చేయడము లేదనుకొంటే instructions ఇవ్వవచ్చు సరియైన పద్ధతిలో తీర్మానాలు చేసినట్లయితే అంగీకరిస్తాము అనే instructions ఇచ్చినట్లయితే ఆవిధముగా తీర్మానాలు చేసేదానికి వీలుంటుంది. ఏ జిల్లా పరిషత్తు కూడ ప్రభుత్వానికి ఇబ్బంది కలుగచేసే విధముగా తప్పుడు తీర్మానాలు pass చేయడము లేదు. కాబట్టి వాటిని confidence లోకి తీసుకొని వాటికి ఆర్థిక స్తోమత కలుగచేయడానికి పూనుకోవాలని ప్రార్థిస్తున్నాను. ఉపాధ్యాయుల retirement age 58 సంవత్సరాలకు పెంచారు. ఏ ప్రభుత్వము యింతవరకు అటువంటి ఆలోచన చేయలేదు. ఎన్నో సంవత్సరాలనుంచి వారు కోరుతున్నారు. వారి అభిప్రాయాన్ని మన్నించి retirement age పెంచడము అభినందించ తగ్గ విషయము. వారి పిల్లలకు తగిన విద్యా సౌకర్యాలు కల్పించడానికి పూనుకోవాలి. Scholarships ఇచ్చేదానికి ఆలోచించాలి. Pre-university Course సందర్భములో బాగా merit లో వచ్చినవారికి scholarships ఇస్తున్నాముకదా కాబట్టి ఆ category కి వచ్చినపుడు వారి విషయము వస్తుందని చెప్పవచ్చు. కాని ఉపాధ్యాయుల పిల్లలు average students గా వుంటారు. కనీసము S S L.C వరకయినా free education ఇచ్చేదానికి ప్రయత్నము చేయాలి. Social welfare schemes విషయములో చాల అభివృద్ధి సాధించవలసియున్నది. 1956–57 సంవత్సరములో scheduled castes అభివృద్ధి విషయమై 93 లక్షలు ఖర్చు పెట్టారు. ఈ సంవత్సరము 84, 85 లక్షలకు దిగజారిపోవడము

చాల విచారకముగా వున్నది. Progress అధికము అయ్యేదానికి బదులు తగ్గిపోతున్నది. దీని విషయమై ప్రత్యేక శ్రద్ధవహించాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈమధ్య ఇరిగేషన్ మంత్రిగారు శ్రీకాకుళం వచ్చిన సందర్భములో ఒక మహాసభను ఏర్పాటు చేసుకొన్నాము. Minor irrigation schemes గురించి, tanks repair గురించి ప్రస్తావన చేశాము జిల్లా పరిషత్తువారు ఇది వరకే ఒక సమగ్రమైన నివేదికను అందచేశారు. ప్రతి సంవత్సరం మా జిల్లాకు 20 లక్షలు allot చేసినట్లయితే tanks repair చేసుకొని అభివృద్ధి చేసుకొనేదానికి వీలవుతుందని తెలియచేశాము 17 కోట్ల రూపాయలకు సంబంధించిన minor irrigations projects వున్నవి. మాకు 47 అంగుళాల వర్షపాతం వుంది. తగిన Potentialities వున్నపుడు వాటిని tap చేసి అభివృద్ధి చేయాలి. కరువు కాటకాలు విలయతాండవము చేస్తున్న ప్రాంతాలకు అత్యధిక ప్రాధాన్యము ఇవ్వాలి. General Budget తో సంబంధం లేకుండా permanent relief ఏర్పాటు చేయాలి. అలా అభివృద్ధి చేసినపుడు విమర్శలకు తావు వుండదు. ప్రభుత్వము అక్కడ చాల పనులు చేస్తున్నది. ప్రత్యేకముగా కొంత fund ను ఏర్పాటుచేసి కరువు ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నము చేస్తే చాల సంతోషకరముగా వుంటుందని మనవిచేస్తూ శలవు తీసుకొంటున్నాను.

*శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :— అధ్యక్షా, మంత్రిగారు చాల పెద్ద, బరువు అయిన బడ్జెటును ప్రవేశపెట్టారు మన శాసనసభ్యులకు ఇచ్చిన కాగితాలు బరువు లేకపోయినా రైతులమీద పెద్ద బరువును వేశారు వ్యవసాయ రంగములో కొంత వెనుకపడుతున్నాము అని మంత్రిగారు తమ ఉపన్యాసములో చెప్పారు. అనాటికానాడు ఇంకా వెనుకపడిపోతున్నాము అని చెప్పినా అతిశయోక్తి కాదనుకొంటాను. వ్యవసాయ రంగానికి సంబంధించి statistical bulletin అనేది ఇచ్చారు. 1958–59 వ సంవత్సరము కంటె 1959–60 లో ఉత్పత్తి తగ్గిపోయినది 1959–60 కంటె 1960–61 లో ఉత్పత్తి తగ్గిపోయినది. ఈ విధంగా 1958–59 సంవత్సరంలో 187.18 వుందని, 1959–60లో 178 48 వుండని చెబుతూ 1961–62లో తగ్గిపోయిందని మంత్రిగారు చెప్పారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గుతున్నా పెరుగుతున్నట్లు మంత్రిగారు ఉపన్యాసం ఇవ్వటం జరుగుతున్నది. 57–58, 58–59 సంవత్సరాలలో ఉత్పత్తి పెరిగిందన్న మాట వాస్తవమే. కాని తరువాత తగ్గిపోయిందని స్టాటిస్టికల్ బుల్టిన్‌లో ఇవ్వటం జరిగింది. ఈ సంవత్సరం పరిస్థితి ఇలా ఉంటె The general index number of agricultural production for the year 1961–62 was 122.5 as against 135.8 during the preceding year 1959–60, taking 100 for the base year 1949–50 for agricultural production అంటే 135 నుండి 122 వరకు అంటే 9.8 % ఉత్పత్తి తగ్గిపోయిందని స్పష్టపడుతున్నది. కనుక ప్రభుత్వం పెరుగుతున్నదని చెప్పటం ఔచిత్యంగా లేదని మనవిచేస్తున్నాను. National income 1957–58 సంవత్సరంలో 52.8 %, 1958–59లో 62.4 % 1959–60లో 61.4 % వుంటుందంటే 1958–59 సంవత్సరంకంటే 1959–60వ సంవత్సరంలో తగ్గిందని కేంద్ర ప్రభుత్వం ప్రకటిం

year 1962-66.

చిన లెక్కలవల్ల తెలుస్తున్నది. దీనినిబట్టే వ్యవసాయంలో వస్తున్న ఆదాయం, వ్యవసాయ రంగంలో ఉత్పత్తి తగ్గిపోతున్నాయని చెప్పటం జరుగుతున్నది.

ప్రభుత్వం తనువేసే ప్రణాళికలలో వ్యవసాయ రంగానికే ఎక్కువ ఖర్చుపెడుతున్నాము, రైతుల అవసరాలు తీర్చటానికి ఖర్చుపెడుతున్నాము, అందుకే వారిపై పన్నులు వేస్తున్నామని చెప్పారు. రెండవ ప్రణాళికలోని original provisions ను revise చేశారు Revised Provisions ను చూసినప్పుడు percentage తగ్గిందికాని పెరగలేదు. ఎగ్రికల్చరల్ ప్రొడక్షన్స్‌లోకాని, ఇరిగేషన్‌లోకాని, land development విషయంలోకాని, యానిమల్ హస్బెండ్ విషయంలోకాని 5 సంవత్సరాల లెక్కలు చూస్తే పర్సంటేజ్ తగ్గుతూ వచ్చింది ఎక్కడో ఒకటి మినహాయిస్తే అన్నీ తగ్గుతూ వచ్చాయి కాని పెరగలేదు జమీందారి ప్రాంతాలలో వున్న చెడిపోయిన చెఱువుల మరిమ్మతుకు ఎక్కువ డబ్బు కేటాయించాలని ప్రతి సంవత్సరం కోరుతూ వచ్చాము కేటాయించిన డబ్బు మురిగిపోతున్నది తప్ప చెఱువుల మరమ్మతు పని జరగటం లేదు మైనర్ ఇరిగేషన్‌కు 886.14 లక్షల రూపాయలు ఖర్చుచేయాలని అనుకొని, రెండవ ప్రణాళికాంతానికి 811.47 లక్షల రూపాయలు ఖర్చుపెట్టారంటే మిగిలినదంతా మురిగిపోయిందన్నమాట. అదేవిధంగా మార్కెటింగ్, వేర్‌హౌసింగ్ విషయాలు చూస్తే రు. 360 లక్షలు ఖర్చుపెట్టాలను కొంటే రు 310 లక్షలు మాత్రమే ఖర్చుచేయటం జరిగింది. ఈ విధంగా వ్యవసాయ రంగానికి ప్రభుత్వం కేటాయించిన డబ్బు సక్రమంగా ఖర్చుపెట్టటం లేదు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి ఆనాటికానాడు seasonal conditions వల్ల కాని ప్రకాలంలో నీరు అందకపోవటంవల్ల కాని, భూసారం నిలబడకపోవటం వల్ల కాని, ఏకారణం చేతనో తగ్గిపోతున్నప్పుడు శిస్తు యింకా పెంచటం ఎంత వరకూ సమర్థనీయమో, ఎంతవరకూ సబబో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. పున్నయ్యగారు చెప్పినట్లు గ్రామాలకు వెళ్ళినప్పుడల్లా రైతులు మాకు ఇన్ని రకాల పన్నులు వద్దు, ఒకేరకం పన్ను వేయండి అని అడుగుతున్నారు. వెట్ ఎసెస్‌మెంట్ అని కొంత, కమ్మర్షియల్ క్రాప్ అంటూ కొంత, నీటి తీరువ పెంచామంటూ యింకొంత సెస్ పెంచటం వల్ల మరికొంత యిలాయిలా వారిమీద భారాన్ని పెంచుతున్నారు. ఆ లెక్కలన్నీ గ్రామాధికారులు సక్రమంగా చెప్పరు 1956లో వున్న నీటితీరువ, భూమి శిస్తులకు ఈనాడు రెండు రెట్లు వుంది. ఆనాడు కృష్ణాజిల్లాలో రు. 10-9-0 వుంటే ఈనాడు 32-10-0 అవుతున్నది. రెండవ పంటకు కూడ పన్ను వేస్తే ఎంతవుతుందో ఆలోచించవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వం కొన్ని జలాశయాలను అభివృద్ధి చేస్తున్నది. కడుతున్న ప్రాజెక్టుల ద్వారా కొంత భూమి సాగులోనికి వస్తుందని అందరకూ తెలుసు అక్కడ బెటర్‌మెంట్ టాక్సు వుంటుంది.

Cess పెంచినందువల్ల బెటర్‌మెంట్ టాక్స్ తీసివేస్తామని ప్రభుత్వం చెప్పటం లేదు. ఈ బెటర్‌మెంట్ టాక్స్ కలుపుకొని, రెండో పంట ఇచ్చినప్పుడు ఎకరానికి 72 రూపాయలు శిస్తు కట్టటం ఎంత కష్టమో ప్రభుత్వాన్ని ఆలోచించ

వలసిందిగా కోరుతున్నాను ఈ శిస్తును వ్యతిరేకించేది ఒక్క ప్రతిపక్షమే కాదు, ఆంధ్ర దేశంలోని ప్రజలంతా, ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించేపత్రికలన్నీ ఈపన్ను వేయటం న్యాయం కాదని వ్రాశాయి. నేను విశాలాంధ్ర పత్రికే వ్రాసిందని చెప్పటం లేదు. మంత్రివర్గాన్ని బలపరిచే అన్ని పత్రికలు కూడా ఈ పన్నులు వేయకూడదు, రైతులు ఈ అధిక భారాన్ని మోయలేరు అని ఘంటాపథంగా చెప్పాయి. ఏదో మాకు అధికసంఖ్య వుంది, యేదైనా చేస్తాం అంటే ప్రయోజనం లేదు దానిగురించే నిన్ననే "ఆంధ్రప్రభ" చక్కగా వ్రాసింది. బలాన్ని దుర్వినియోగం చేసినట్లు అవుతుందని వ్రాసింది. కనీసం అటువంటి పత్రికలిచ్చే సలహాలనైనా పాటిస్తారని ఆశిస్తున్నాను కాంగ్రెస్ సభ్యులకు ఓటింగ్ స్వేచ్ఛ ఇస్తే ఈ బిల్లు ఓడిపోతుందని ప్రజలు అనుకొంటున్నారు. అందువల్ల select commitee stage లో వున్నప్పటికి దీనిని ఉపసంహరించుకొని అంతగా అవసరమైతే రైతాంగం కోరిక ప్రకారం అనేక రకాలైన పన్నులు లేకుండా వాటన్నింటిని ఒకే రూపంలో మొత్తంగా ఇంత వేస్తున్నామని చెబితే బాగుంటుంది అందువల్ల ఈ బిల్లును ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను.

ఇక బంజర్ల సమస్య వుంది. అది గత నాల్గు సంవత్సరాల నుండి మనలను వెన్నాడుతూనేవుంది పట్టాలు ఇస్తున్నారని అనేక సార్లు చెప్పారు. త్వరగా చేస్తామని Special staff ను వేస్తారు. కృష్ణా జిల్లాకు సంబంధించి చూస్తే మాగాణి ప్రాంతమయితే క్రిష్ణ బ్యారేజీ క్రింద అని మెట్ట ప్రాంతమయితే యిదివరకు రామపాదసాగర్ అని, అది పోగానే నాగార్జునసాగర్ అని ఆ బంజర్లను ఇవ్వకుండా ఆపుతున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎన్ని సంవత్సరాలకు తయారు అవుతుందో, ఆభూమి ఎప్పటికి సాగులోనికి వస్తుందో తెలియదు కాని బంజర్లను మాత్రం పంచటం లేదు. ఇప్పుడు వాటిని సాగుచేసుకొంటున్న వారికి పట్టాలు ఇవ్వవలసిందని కోరుతున్నాను.

వందల కొలది ఎకరాల భూమి అడవి ప్రాంతములో వుంది పదిహేను సంవత్సరాల నుండి సాగులో వున్న భూములు వున్నాయి. కాని అక్కడ చెట్లు బ్రతకటం లేదు కనుక రైతులను ప్రోత్సహించి రైతులు ఆ చెట్లను బ్రతికించేటట్లు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఆఖరున, Electricity విషయం గురించి చేయదలచుకొన్నాను. మా కృష్ణా జిల్లాలో ఇదివరకు ఉండినటువంటి Construction Division ఎత్తివేసి దానిని గుంటూరు జిల్లాలో కలిపివేసినారు. ఈవేళ ప్రజలంతా electricity కావాలని కోరుతున్నప్పుడు, ఈ విధంగా మా జిల్లాలో ఉన్నటువంటి Construction Division ను ఎత్తివేశారు. ప్రక్కన ఉన్నటువంటి మద్రాసు రాష్ట్రములో మూడవ పంచవర్ష ప్రణాళిక అంతానికి, electricity లేని గ్రామము అనేది లేకుండానే చేస్తామని చెప్పుతున్నారు. కాని మనము మూడవవంతు గ్రామాలకు కూడా, electricity supply చేయలేకుండా పోతున్నాము కావాలంటే ప్రజల నుండి అప్పులు సేకరించి electricity కొరకు ఖర్చుపెట్టి అయినా చేయండి. పరవాలేదు, Electricity కొరకైతే, రైతులు అప్పులు ఇవ్వడానికి సిద్ధంగా

Financial Statement ... (Budget) ... ...
year 1962-63.

ఉన్నారు. కనుక ప్రత్యేకించి వెనుకబడిన ప్రాంతాలకు, ఎక్కువ agricultural lands ఉన్నచోట electricity supply కి ప్రాముఖ్యతను ఇచ్చి దానిని అభివృద్ధి చేయుటకు తప్పక ప్రయత్నం చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ విధంగా electricity కుంటుపడేటట్లు చేయడం న్యాయంకాదు. సరి అయినది కాదు అని మనవిచేస్తున్నాను.

ఇంకొక్క విషయం చెప్పి ముగిస్తాను అనేక Pay Committees వేశారు గాని, Highways కార్మికుల విషయంలో వారికి ఒక రూపాయి ఇవ్వడానికి కూడా ప్రయత్నం చేయలేదు వారు ఆందోళన చేయగా చేయగా, ప్రభుత్వ దృష్టికి అనేక మార్లు తీసుకురాగా Minimum Wages Committee వేశామని వారికి ఒక రూపాయ అదనంగా ఇస్తామని, అంటే ఇదివరకు 88 రూపాయలు ఇస్తూ ఉంటే, ఇకమీదట 89 రూపాయలు ఇస్తామని చెప్పారు కాని అది కూడా 2, 3 నెలలు ఇచ్చి ఆపివేయండని అన్నారు. ఒక ప్రక్కనేమో అనేక రూపాలలో ఉద్యోగులకు జీతాలు పెంచడం జరుగుతున్నది Anomalies తగ్గించాలని ఆలోచనలు జరుగుతున్నాయి. Anomalies వచ్చిన వాటికి మళ్లీ కమిటీలు వేసి విచారణ చేయాలని చెప్పుతున్నారు. కాని కార్మికులకు ఇచ్చినటువంటి ఆ ఒక్క రూపాయి కూడా మళ్లీ వద్దని, వారి జీతాలు ఏమాత్రం పెంచడం జరగకపోవడం చాలా అన్యాయం అని మనవిచేస్తున్నాను. ఆ కార్మికుల విషయంలో Minimum Wages Committee ని వేయడమే కాకుండా తెలంగాణాకు ఆంధ్రకు వ్యత్యాసాలు లేకుండా చేయమని ప్రభుత్వాన్ని కోరుతూ విరమిస్తున్నాను.

*శ్రీ ఎం మునుస్వామి (గూడూర్) —అధ్యక్షా, ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టినటువంటి ఈ బడ్జెటును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. నేను పోయిన బడ్జెట్ సందర్భంలో మాట్లాడుతూ Highways Department చర్యలు గురించి విమర్శించాను. P. W. D వారికి ఏదైనా పని అప్పజెప్పి దానికి time ఇస్తే, ఆ పనిని ఆ time లోపల చేస్తారు, లేకపోతే extension అడుగుతారు. కాని Highways వారికి ఏపని ఇచ్చినా, అది అట్లాగె ఉండిపోతుంది. ఉదాహరణకు మద్రాసునుంచి కలకత్తాకు పోయే టటువంటి Grand Trunk Road కు ఇదివరకు 18 అడుగులు వెడల్పు చారు చేసినాగు. దానికి 24 అడుగులు చారు వేయాలని order ఇచ్చినారు. ఆపని కొంత contractors కు ఇచ్చినారు కొంత ప్రభుత్వమే చేస్తున్నది. ఆపని మొదలుపెట్టి ఎంతోకాలము అయింది. కాని, అప్పటినుండి ఇప్పటివరకు 20 మైళ్లే చేసినారు. ఇంకొక రోడ్డు విషయంలో, గూడూరునుంచి దుబరాజ పట్టణం రేవుకు 20 మైళ్ల రోడ్డుకు చారుచేయుటకు Highways Department తీసుకొని అయిదేళ్లు అయింది. ఆపని మొదలుపెట్టి 2½ సంవత్సరములైంది. ఈ 2½ సంవత్సరములకు 2½ మైళ్లు చారువేశారు. అంటే ఒక సంవత్సరానికి ఒక మైలు వేస్తున్నారన్నమాట. ఈవిధంగా Highways Department చాలా అధ్వాన్నంగా ఉన్నది. ఈ విషయం గురించి ఎన్నిసార్లు చెప్పినా, ప్రభుత్వము ఏమీచర్య తీసుకోవడంలేదు. ఈ విషయం విచారించి తగుచర్య తీసుకోవలెనని

ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తరువాత ఇంతకుముందు హైదరాబాదు నుండి మద్రాసుకు ప్రత్యేకంగా ఒక Express ఉండేది. దానిని ఏ కారణం వలననో సంవత్సరం క్రితం నిలిపివేశారు. చిత్తూరు, నెల్లూరు, గూడూరు నుంచి ఇక్కడికి వచ్చేటటువంటి వారికి అది చాలా అనుకూలంగా ఉండేది. అటువంటిది ఇప్పుడు ఆపివేసినారు. ఇప్పుడు G T. లో రావలసినా పోవలసినా చాలాకష్టంగా యుంటుంది ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఆ G T. లో ఒక compartment మాత్రం extra గా వేసినారు అ ఏదిమాత్రం చాలదు. ముందువున్నటువంటి హైదరాబాదు-మద్రాసు Express ఎంత అవసరమైనటు వంటిదో అందరికీ తెలుసును. అటువంటిదానిని ఉన్నట్లుండి ఎందుకో ఆపివేసారు. ఇప్పుడు ఢిల్లీ-మద్రాస్ జనతాలో two compartments మాత్రం direct గా వచ్చేని వేస్తారు ఆ compartments ను కాజీపేటలో passenger కు తగిలించి హైదరాబాదుకు పంపిస్తారు ఆ రెండు compartments ను కాజీపేటలో వదలి పెట్టినప్పుడు, దాంట్లో మనుషులు ఉన్నారు, ఇది ఒక చోటికి పోవాలి అని అను కొనేవారే ఉండరు అది ఎప్పుడు పోతుందో ఎవరికి తెలియదు ఈ పరిస్థితులలో హౌరా మాదిరిగానే, హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్‌ను మళ్లీ నడిపించేటట్లు చేయవలె నని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను తరువాత Corruption cases గురించి, ఒక Special Court సికింద్రాబాదులో ఉన్నది. దాన్ని గురించి చాలా మంది చాలాసార్లు complain చేశారు Corruption cases ను Special Branch వారు పడుతారు వాళ్లు కేవలం cases పట్టడమే వాళ్ల ఉద్దేశంగా పెట్టుకొం టారు వాళ్ల existence కోసమే, వాళ్లు cases పెడతారు. అది నిజమా, అబద్ధ మా అనే దానితో వారికి అవసరంలేదు డబ్బుతీసుకొనిపోయి వాళ్ల జేబులో పెట్టి, వాళ్లపైనే కేసులు పెడతారు ఒక మనిషిమీద కక్ష సాధించుకోవాలనుకుంటే దానికొరకు గందరగోళము చేస్తారు ఆ cases విచారించటానికి ఆంధ్రప్రదేశ్ అంతటికి ఒకే Court సికింద్రాబాదులో ఉన్నది ఎక్కడ కేసు పెట్టినా, హైదరా బాదుకే, ఆసికింద్రాబాదులో ఉన్న కోర్టుకు రావలసియుంటుంది అందువల్ల, ఈ విధముగా రాష్ట్రం మొత్తానికి ఒకే కోర్టులోనే ఈ cases విచారణ జరిగేటటువం టిది లేకుండా, ఆయా జిల్లాలలోనే, జిల్లా కోర్టులు ఆ cases విచారణ జరిపేటట్లు చేస్తే బాగుంటుంది. అపీలుకు కావలసివుంటే High Court కు వస్తారు ఇప్పుడు ఇంత దూరము ఆ cases లో involve అయిన IV class emplyees, III class employees ఖర్చుపెట్టుకొని రావాలంటే చాలా కష్టంగా యుంటుంది వారికి T. A. ఒకరిద్దరికే Judge allow చేస్తారు కాని 10, 12 మందిని తీసుకురావలసి యుంటుంది. అందువల్ల అన్ని విధాలా చాల ఇబ్బంది పడుతున్నారు. అందులోను ఈ Special Branch వాళ్లు cases కోసమే కొంతమందిని పడుతున్నారు. అటువంటి cases లో Judge ఇవి వీళ్లు foister చేసిన కేసులని Judgment ఇచ్చి ఆ cases ను కొట్టివేసిన సందర్భాలుకూడా ఉన్నాయి అటువంటి సందర్భంలో, ఆ విధంగా వృథాగా కేసులు పెట్టిన వారిపై చర్య తీసుకొనడంలేదు ఆ concerned officers మీద చర్య తీసుకోకపోవడం శోచనీయంగా ఉన్నది. ఈ కేసులకు సంబంధించిన వాళ్లు సాధారణంగా IV class, III class employees ఉంటారు. ఆ కేసులు

సంత్సరాలతరబడిdelay చేస్తున్నారు. అందువల్ల చాలాఇబ్బంది కలుగుతుంది కనుక అవి dispose of చేయడంలో delay లేకుండా, త్వరత్వరగా తీర్మానంచేస్తే బాగుంటుంది. వాళ్లకు convenient గా ఉంటుందని మనవి చేస్తున్నాను తరువాత మా నెల్లూరు జిల్లా పరిషత్తువారు ఈ మధ్య మా జిల్లాకు Minor irrigation కు గాను ఒక పది లక్షలు కావాలని అభ్యర్థించారు. ప్రభుత్వ ఉద్దేశం కూడా Minor irrigation కు ప్రాముఖ్యత ఇవ్వాలనే గనుక దానిని తప్పకుండా sanction చేయవలెనని కోరుతున్నాను తరువాత, ఈ జిల్లాపరిషత్తు employees ఇదివరకు District Board లో ఉన్నటువంటి వారు ఇప్పుడు మిగతా ఉద్యోగస్తులకు additional గా ఇచ్చినటువంటిది వారికికూడా ఇవ్వాలని ఒక G O 4, 5 నెలలక్రిందట pass చేసినారు దానికోరకు మా నెల్లూరు జిల్లా పరిషత్తునుంచి మెమొరాండం పంపిండం కూడా జరిగింది. నేను Commissioner of Panchayath Raj మొదలగు వారితోటికూడా కలిసి చెప్పాను. G O. pass చేసిన తరువాతకూడా, దానిని అక్కడికి త్వరగా పంపిస్తే ఏమి పోతుందో అర్థం కావడంలేదు ఎందుకు ఆ విధంగా delay చేస్తున్నారో తెలియడం లేదు దానిని పంపిస్తామని చెప్పినారు. కాని ఇప్పటివరకు పంపలేదు ఆ విషయం గురించి చాలా complaints వస్తున్నాయి. కనుక దానిని త్వరగా పంపించే ఏర్పాటు చేస్తారని మనవి చేస్తున్నాను. అందువల్ల దానిగురించి త్వరితంగా పంపే ఏర్పాటు చేస్తారని కోరుతున్నాను.

జిల్లాపరిషత్తులు, సమితులు ఉన్నవి జిల్లాపరిషత్తులలో సిబ్బంది నియామకం గాని, ట్రాన్స్‌ఫర్స్‌గాని జిల్లాపరిషత్తు చైర్మనే చేస్తారు. కాని సమితులలో appointments అధ్యక్షుడు చేస్తాడుకాని ట్రాన్స్‌ఫర్స్ చేయటానికి అధికారం లేదు, B D O. చేస్తాడు. ట్రాన్స్‌ఫర్స్ విషయంలోకూడ జిల్లాపరిషత్తు ప్రెసిడెంటుకు అధికారం యిచ్చినట్లు సమితి అధ్యక్షునకుకూడ అధికారం యిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

దూబగాజపట్నం రేవు పురాతనంగా ఉన్నది. రేవులకు సంబంధించిన మంత్రిగారు కూడ చూశారు, దానిని అభివృద్ధిచేయాలని చెప్పినప్పుడు, అభివృద్ధి చేయాలని మంత్రిగారుకూడ వప్పుకొన్నారు. ఆ రేవును అభివృద్ధిపరిస్తే అక్కడ ఉండేవారు ఆర్థికంగా బాగుపడతారు ప్రభుత్వానికి కూడ ఆదాయం ఉంటుంది.

గూడూరు సిరమిక్స్ ఫ్యాక్టరీలో మొదట నష్టంవచ్చినా, తరువాత మంచి ఆదాయం వస్తోంది. మంత్రి లక్ష్మీనరసయ్యగారు వచ్చినప్పుడు చూశారు. అక్కడ బొగ్గు సరఫరా సరిగా లేకపోవుటవలన పనివారిని తగ్గించటం, పని సరిగా జరగక పోవటం, instruments లు పనిలేకుండా నిలిపిపెట్టటం జరుగుతోంది. బొగ్గు సప్లై సరిగా ఉంటే పని బాగా సాగుతుంది, లాభాలు ఉంటాయి కాబట్టి, బొగ్గు సప్లై బాగా చేయించాలని కోరుతున్నాను.

మన స్టేటుకు సంబంధించి మూడు రైల్వేలు ఉన్నాయి — Southern Railway, South Eastern Railway, Central Railway. దానివలన మనకు చాల ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రత్యేకం మనస్టేటుకు ఒక జోన్ ఉంటే

చాల సౌకర్యంగా ఉంటుంది. మనకు special zone వచ్చేట్లు కేంద్రప్రభుత్వంతో గట్టిగా ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. అప్పలనాయుడు (రేవడి).— అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటుతో మేము ఏకీభవించలేక పోతున్నాము వ్యవసాయం చేసే ప్రతి రైతుపైన అధికమైన పన్నులు మోపటం చాల విచారకరమైన విషయం రైతుయొక్క సౌకర్యంకొరకు ఇప్పటివరకు ఏ విధమైన సదుపాయాలు కలుగజేశారనేది చూస్తే, స్పష్టముగా ఏమీ కనిపించుటలేదు విజయనగర సంస్థానం మహారాజావారికాలములో రూ. 1600/- శిస్తుచెల్లించే గ్రామంవారు ఇవాళ మూడవేలవరకు చెల్లిస్తున్నారు. చాల అధికమైనది అయితే ఇప్పటికి రెండు ప్రణాళికలు అయినవి, ఇప్పటికికూడ విజయనగం సంస్థానంవారి పరియాలో రైతులకు ఏమైనా సదుపాయాలు చేశారా అంటే ఏమీ కనిపించుటలేదు చెరువులు బాగు చేయించలేదు, గడ్డలకు ఆనకట్టలు కట్టించలేదు, ఈ పరిస్థితులలో ఇంకా పన్ను పెంచుతున్నారు. ఇప్పుడు భూమి సారవంతమైనదని, అందువలన రేటు ఎక్కువ పెరిగిందని అంటున్నారు గ్రామాలలో ఉన్న ప్రజలకు వ్యవసాయం ప్రధానమైన వృత్తి కనుక, వ్యవసాయం చేసుకొనుటకు చాలినంత భూమి లేదుకనుక, కడపులు మాడ్చుకొనో, ఏదోవిధంగా ఎకరమో, అయిదుసెంట్లో, పదిసెంట్లో భూమిని పెచ్చు ధరలుపెట్టి కొని దానిమీద పెద్యంచేసుకు బ్రతుకుదామని బాధలు పడుతున్నారు ఆ విధంగా భూమి ధరలు పెరిగినవిగాని ప్రభుత్వంవారు భూములను సారవంతంచేసి ఫలసాయం ఎక్కువచేసినందువల్ల భూమి రేట్లు పెరగలేదు. రైతులకు ప్రభుత్వం కొన్ని సౌకర్యాలు చేస్తున్నామంటున్నారు. వ్యవసాయ శాఖవారు ఎరువులు పంచుతున్నారంటున్నారు దానికొరకు రైతులు ఎన్నిసార్లో తిరగవలసి వుంటుంది. తాలూకా హెడ్‌క్వార్టర్సులో అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ ఉంటాడు. గ్రామ కర్ణంనుంచి కార్డు తీసుకువెళ్లాలి. ఆ కర్ణం నాలుగురోజులు తిరిగితే కార్డు యిస్తాడు అది తీసుకొని 20 మైళ్లు శ్రమపడి తాలూకా హెడ్ క్వార్టర్సుకు వెళ్ళి అక్కడ అగ్రికల్చరల్ ఆఫీసరుకు యిస్తే ఆయన ఒకటిరెండు రోజులు ఉంచి తనిఖీచేసి అది సరిగా ఉన్నదో, లేదో చూచి చివరికి 6 పౌనులు యిస్తారు ఆ ఆరుపౌనులు తీసుకువెళ్ళి ఎన్ని ఎకరాలకువేసి భూమిని సారవంతంచేసి ఎన్నిబస్తాలు పండించగలడు? కనుక ఎరువులు సప్లై చేస్తున్నాము, భూమి సారవంతమైపోయి పెచ్చు రేటు వస్తోంది అని చెప్పుట భావ్యంకాదని మనవిచేస్తున్నాను. అక్కడ రైతులు గోగులు, వేరుశనగ వేసుకుంటున్నారు. స్వరాజ్యం వచ్చి 18 సంవత్సరాలయినా ఉన్న చెరువులకుకూడ మరమ్మత్తులులేక పూడిపోయాయి. వర్షంపడితే నీరు నిలవటానికి గుంటకూడ లేదు. వరిపంటకు నీరులేదు వాలుగురోజులకు, పదిరోజులకు వర్షంపడితే లాభంగాని ఎప్పుడో నెలరోజులకు పడితే ఏమాత్రం ఫలితంలేదు. అందువలన చెరువులు బాగుచేయించాలి. Rent Reduction Act వచ్చింది. ఈనాములు, అగ్రహారాలు గవర్నమెంటు స్వాధీనం చేసుకొన్నారు. అగ్రహారాలలో గ్రామం మొత్తంమీద ఎకరానికి ఎక్కువైతే పెచ్చు రేటు ఉంటుందో, ఆ పెచ్చు రేటు ప్రకారం మిగతా

భూములకు వసూలుచేయాలన్నారు సక్రమమైన రేటు అంటూలేదు రిసెటిల్ మెంటు వచ్చేవరకైనా సక్రమమైన రేటు వసూలుచేయాలనే ఆర్డర్సు లేవు. హెచ్చుగా ఉన్న రేటునుబట్టే మిగతా భూములకు వసూలుచేస్తున్నారు. 15 సంవత్సరాలనుంచి అగ్రహారాలలో చెరువుల గురించి ఎవరూ పట్టించుకొనుట లేదు, మరమ్మతులు లేవు, నీరులేదు, గాని శిస్తుమాత్రం హెచ్చురేటు వసూలు చేస్తున్నారు. గడ్డలకు ఆనకట్టలుగాని, చిన్నకట్టలుగాని లేవు ఉపయోగకరమైన పనులు లేవు, ఏవిధమైన సదుపాయాలు రైతులకు లేవు అక్కడ సర్కారు పరియాలో మెట్టప్రాంతం హెచ్చు, పల్లపుప్రాంతం చాలకొద్ది మెట్టలో వేరుశనగ, గోగులు, Commercial crops పండిస్తున్నారు. ఇప్పుడు Commercial crops కు అదనంగా ఎకరానికి రెండు, మూడు పన్ను వేస్తున్నారు. అయితే ఆ పంటలు ఎంతెంత పండిస్తున్నారు, ఎంత ఖర్చు అవుతోంది అనేది ఆలోచించకుండ Commercial crops పండిస్తున్నారు కాబట్టి పన్నులు ఎక్కువవేయాలంటున్నారు. కమర్షియల్ క్రాప్స్ ధరలు ప్రతిసంవత్సరం స్థిరంగా ఉండవు. పుట్టి యీ సంవత్సరం రు 200 ఉంటే, వచ్చే సంవత్సరం రు. 400 ఉంటుంది. ఆ పై సంవత్సరం పుట్టి రు. 50 అవుతుంది గోగునార పుట్టి 400 రు. లు ఉన్నదిగదా అని, రైతు కష్టపడి ఆ పంట వేస్తే, అది ఫలితానికి వచ్చేటప్పటికి పుట్టి 50 రూపాయలు అవుతుంది. రైతు పెట్టిన ఖర్చులేరాక, అప్పులపాలు అవుతున్నాడు కాబట్టి ప్రభుత్వం జ్యూట్, వేరుసెనగ మొదలైన కమర్షియల్ క్రాప్స్‌కు ధరలు స్థిరీకరణ చేస్తే రైతులకు కొంత సదుపాయంగా ఉంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

Sri Satyanarayana Raju (*Kosigi*) -Mr Speaker, Sir While supporting the Budget presented by the hon Minister for Finance I would like to say a few words.

The budget has improved in the sense that it is surplus by Rs 175 lakhs as against a deficit budget presented last year.

The amount ear-marked under the item 'minor irrigation' I feel, is quite inadequate and insufficient when compared to the works that are to be executed There are many minor works in Kurnool district and they need urgent repairs. In this connection, I may bring to the kind notice of the Government that ever since minor irrigation works were transferred to Samithis and Zilla Parishads the grants are not being released in time with the result that the execution of works is delayed, which ultimately hampers the interests of the ryots. Hence, Mr. Speaker, Sir, I request the hon Minister concerned to see that the funds are released in time to enable them to undertake execution of works at a quicker pace.

As regards subsidy for wells, a very small amount has been allotted. There are districts which are almost regularly hit by drought and natural calamities I would request the Government to allot some more funds for the ryots In this conection, I may also suggest that the present subsidy of Rs. 750 is quite insufficient and inadequate and I request that it may be enhanced to Rs. 1,000 per well. At

present, the subsidy is being allowed only for sinking new wells Mr. Speaker, Sir, I would request through you that the Government be pleased to extend the well-subsdies for repairing old wells also There are many old wells in my constituency which are neglected due to financial difficulties among ryots If the Government comes forward to subsidise the repair of old wells, I am sure many more thousands of acres of barren land can be brought under cultivation and this will certainly create a very good impression about the Government among the ryots, especially in view of the proposed enhancement of land revenue

As regards budget allotted for electricity for 1962-63, under this head, Rs 395 19 lakhs include capital advance There are quite a number of villages in the State yet to be electrified In some of the villages though the schemes were sanctioned, the works could not be executed, probably for want of requisite funds. For example, in my constituency in bigger villages like Kandukur, etc. although the schemes were sanctioned, the works are not taken up for want of allotment of funds. Extension of electric energy to villages will go a long way to improve well-irrigation and ultimately improve the food production and the economic progress.

The present burning topic in the State is the enhancement of land revenue. In this connection, I would like to state that the reasons adduced by the hon Minister for Revenue that the land revenue assessment was fixed some three decades back basing on the standards then in existence seem to be reasonable to a considerable extent

Mr. Speaker, Sir, I would request the Government to speed up the execution of Rajolibanda Project which is very badly neglected. I would like to bring to the notice of the Government one point regarding the comprehensive water-supply scheme at Kosigi This scheme was sanctioned some where in the year 1956 and all the formalities have been observed and necessary plans and other things have been drawn. I would request the Government to speed up this sanction and undertake the work at an early date

There has been considerable discontentment among the ryots in T.B.P. area of my constituency regarding the inclusion of wet lands in ayacut I would request the hon Minister for Irrigation to redress the grievances of the ryots there

I once again extend my support to the Budget introduced by the hon. Finance Minister.

I thank you, Mr. Speaker, for having given me this opportunity to speak on the floor of this August body.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి (రామన్నపేట)—అధ్యక్షా, ఈ బడ్జెట్ చర్చ సందర్భంలో ప్రభుత్వదృష్టికి నేను కొన్ని విషయాలు తేవాలని అనుకొంటున్నాను. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత మన ప్రభుత్వము ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఉన్న చట్టాల సమన్వయం అన్న పేరుతో ఆంధ్ర ప్రాంతంలోని చట్టాలలో ఉన్న మంచిని, తెలంగాణా ప్రాంతాల చట్టాలల్లో ఉన్న మంచిని

year 1962-63.

వదిలిపెట్టి, రెండు ప్రాంతాల చట్టములలో ఉన్న చెడును క్రోడీకరించి చట్టాలు చేసే పద్ధతి యీ ప్రభుత్వానికి అలవాటయినది. ఇదివరకు హైదరాబాదు ప్రభుత్వం పాస్‌చేసిన సీలింగ్ చట్టాన్ని మొత్తం ఆంధ్ర ప్రదేశ్‌కు వర్తింప జేయటానికి బడులు, రెండు ప్రాంతాలకు కలిపి సీలింగ్ పెంచుచేస్తూ వేరే శాసనం చేయటం జరిగింది 8,600 రు. లకు సీలింగ్ ఉన్నదానిని, 5,600 రు ల వరకు సీలింగ్ పెంచటం జరిగింది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని భూమిశిస్తులను సమన్వయం చేయాలనే పేరుతో యీనాడు భూమిశిస్తును పెంచుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో మాగాణి భూమిశిస్తు తక్కువ ఉన్నది; విశాలాంధ్ర ఏర్పడితే, ఆ శిస్తుయే తెలంగాణా ప్రాంతంలోకూడ అమలులోకి వస్తుందని తెలంగాణా ప్రజలు రైతులు ఆశించారు కాని భూమిశిస్తు వంద శాతము పెచ్చింపు చేస్తున్నారు తెలంగాణాలో ఖుష్కిభూములు చాలా బలహీనమైన భూములు. వాటికి ఎకరానికి ఒక రూపాయి, రెండు రూపాయల ధర ఉన్నది. ఇప్పుడు యీ బిల్లుప్రకారం ఆ శిస్తు 4 రు. లకు పెరుగుతుంది. దానిపై సెస్సులుకూడ కలిపితే, ఎకరం ఒక్కింటికి 5 రు.,6 రు.,శిస్తు అవుతుంది తెలంగాణాలో మాగాణి భూములపై శిస్తు 12 రూ. ల నుండి 20 రూ ల వరకు వున్నది ఇప్పుడు ఆ శిస్తు కూడ పెరుగుతున్నది. తెలంగాణాలో ప్రాజెక్టుల్వలక్రింద ఉన్న భూములకొరకు ప్రభుత్వం ఏమాత్రం ఖర్చుపెట్టటంలేదు. అక్కడి రైతులే కష్టపడి ఆ నదిలోంచి చిన్న కాలువలు త్రవ్వుకొని నీరు తెచ్చుకొని సేద్యం చేసుకొంటున్న ఆ భూములకు హైదరాబాద్ ప్రభుత్వం ఎకరానికి 12, 15 రు ల తరిధారా తీసుకొంటూ ఉండేది. తర్వాత ప్రజలు ఆందోళనచేసిన ఫలితంగా, యీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దానిని 5 రు లకు తగ్గించారు వానాకాలంలో 5 రు. ల కంటె ఎక్కువ తీసుకో కూడదని, వేసవికాలంలో రెండున్నర రూపాయలకంటె ఎక్కువ తీసుకో కూడదనేది అమలులో ఉన్నది. ఆ భూములను మాగాణీ భూములక్రింద ట్రీట్ చేయాలని ఇప్పుడు యీ బిల్లులో పేర్కొనటం జరిగింది. ఈ బిల్లు ప్రకారం ఎకరానికి 3 రు. లు ఉన్న శిస్తు ఆరు రూపాయలు అవుతుంది. దానిపైన సెస్సులుకూడ పెరుగుతాయి. ఆప్రకారం చూస్తే యీ ప్రాజెక్టుల క్రింద భూములపై శిస్తు 11, 12 రు. ల వరకు పెరుగుతుంది. అది తెలంగాణా రైతులకు అన్యాయం చేసినట్లు అవుతుంది. ఆ భూములపై ప్రభుత్వం ఏమాత్రం అదనంగా డబ్బు ఖర్చుపెట్టటంలేదు కేవలం అక్కడ ఉన్న ప్రజలే కష్టపడి, నీరుతెచ్చుకొంటూ సాగుచేసుకొంటున్న ఆ భూములపై శిస్తు పెంచు చేయటం న్యాయంకాదు. అది సెలక్ట్ కమిటీ స్టేజ్‌లో ప్రభుత్వం శ్రద్ధగా విచారించి, ఆ భూములను యీ భూమిశిస్తు పెచ్చింపు బిల్లునుండి మినహాయించాలని కోరుతున్నాను.

8 నెలలకంటె ఎక్కువ నీరు పారే sources అయితే గెజిట్‌లో ప్రకటించాలి అని కలెక్టరుకు అధికారం యిచ్చారు. అంతకంటె తక్కువ పారేవి అయితే ఏమి చేయాలో ఎవరు ప్రకటించాలో ఏమి తెలుపలేదు. ఇక్కడ చిన్న కుంటలు చెరువులు ఉంటాయి. నీరు నెల రోజులకన్న తక్కువ వస్తే సగం తీసుకోవాలని, అంతకన్న ఎక్కువ వస్తే పూర్తిగా తీసుకోవాలని, పాధం రోజులు

వచ్చినట్లయితే శిస్తు తీసుకోకూడదని, ఇలాంటి పద్ధతి తెలంగాణాలో ఉన్నది. ఈ చట్టం ప్రకారం మాగాణి భూములకు చెరువులలోకి, కుంటలలోకి నీరు నెల రోజులు రాని, ఎన్ని రోజులు రాని 15 రూపాయలు, 22, 28 రూపాయలు తీసుకునే పద్ధతి ఉన్నది. అందులోకూడ చాల అన్యాయం జరిగే అవకాశం ఉన్నది. బావులు మినహాయించాము అని చెప్పారు. చెరువుక్రింద బావులు కూడ ఉంటాయి. బావులతో నేద్యం చేసుకుంటూ ఉంటే, Register లో మాగాణి భూమిగా నమోదు అయి ఉన్నట్లయితే ఈ శిస్తు వర్తిస్తుందని ఉన్నది. అట్లా అయితే ఇంకా అన్యాయం జరిగే అవకాశం ఉన్నది, ప్రణాళికలకు డబ్బు కావలసిందే. ప్రణాళికలు అమలు పెట్టవద్దని మేము అనడం లేదు. ప్రభుత్వం గత ఆరేండ్లనుంచి మధ్యరకం రైతాంగంపైన మోయలేనంత బరువుగా పన్ను వేసినది. ఆ రైతుకు యింకా పన్ను వేయకూడదు. ఉన్న వాళ్ళమీద పన్ను వేసి తీసుకోండి. పన్ను బొత్తిగా వేయివద్దని చెప్పడం లేదు. దానిని విచారించమని మనవి చేస్తున్నాను ఎన్నికల ముందు తెలంగాణాలో fund ప్రత్యేకంగా ఉన్నది తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతం ఎక్కువగా ఉన్నదని, ఆ fund ను తెలంగాణాకొరకు ఉపయోగించాలని రీజినల్ కమిటిలో చాల తర్జన భర్జనలు జరిగినాయి. దానినిగురించి Regional Committee సభ్యులతో ఒక Sub-Committee వేశారు. ఆ సబ్ కమిటిలోని నిర్ణయాలు తీసుకొన్నారు. ఇక్కడ ఆర్థిక మంత్రిగారి ప్రసంగంలో "ఆంధ్ర ప్రదేశ్ ప్రాంతీయ సంఘ సిఫార్సులను అనుసరించి తెలంగాణా ప్రాంతానికిగాను కొన్ని ప్రత్యేక పథకాలకై 8 కోట్ల మొత్తాన్ని కేటాయించాము కాని ప్రణాళిక సమితి యిచ్చిన పలహాలనుబట్టి మనకు లభించగల వసతులను బట్టి ఈ పథకాలను కూడ 48 54 కోట్ల పరిమితికి లోబడి మొత్తం పథకాలలోనే జత చేర్చాలని నిర్ణయించడం జరిగింది." అని ఉన్నది. తెలంగాణా ప్రాంతీయ కమిటి సిఫార్సులను బుట్టదాఖలా చేసి ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఏదైతే ఖర్చు పెట్ట దలచుకొన్నదో దానిలోనే కలిపివేస్తోందనే అర్థం వస్తున్నది. ఒకసారి తెలంగాణా కమిటి సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించి,మాకు వసతి లేదని,వనరులు లేవని...

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—దాని తరువాత కూడ చదవండి.

(శ్రీ) కె. రామచంద్రారెడ్డి :— ఆ పైదికూడ చదవాలి 1961-62 లో రు. 48 కోట్లు ప్రణాళికకు నిర్ణయించారు దానిలో ఆంధ్రకు యింత' తెలంగాణాకు యింత అని ఏర్పాటు చేశారు. అయితే ఈ మధ్య మూడు కోట్లు ఎగిరిపోతోంది. ఎన్నికలముందు తెలంగాణా ప్రజానీకానికి వాగ్దానంచేశారు. రెండు కోట్ల రూపాయలు మీరు ఖర్చుపెట్టుకో వచ్చునని తెలంగాణా కమిటీ సిఫార్సులను ఒప్పుకున్నారు. చివరికి వాటికి సున్న చుట్టి మామూలు ప్రణాళికలోనే మా యొక్క ప్రత్యేకమైన అభివృద్ధి కార్యక్రమములన్నిటిని జత చేస్తామని చెప్పడం సమంజసం కాదు. దానిని పునరాలోచన చేయాలని మనవి చేస్తున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి —వారు బాగా అర్థం చేసుకోలేదు, 1961-62 లో రు. 48 కోట్లు మన plan కార్యక్రమం అనుకున్నాము Population basis

పై గాని యితరవిధాలుగా గాని అయితే ఒక particular ratio లో వస్తుంది 8 కోట్లు ప్రత్యేకంగా ఉండాలి అంటే-మనకు ఉన్న resources ను బట్టి, Centra Government యిచ్చే assistance ను బట్టి ఆ రు. 8 కోట్లు కూడ రు. 48 కోట్ల లోనే యిముడ్చుకోమన్నారు. అందుచేత తెలంగాణాలో ఖర్చు 21 కోటి నికి చిల్లర అయింది. దానికి దాదాపు రెట్టింపు ఉండవలసింది Andhra area కు రు 26 కోట్లు మాత్రమే అయింది.

శ్రీ కె. రామచంద్రారెడ్డి —కేంద్ర సలహానుబట్టి, వనరులను బట్టి వసతులనుబట్టి ప్రత్యేకంగా పద్దు అందులోనే జత చేర్చాలి అంటే దాని అర్థం అదే వస్తుంది రెవెన్యూ మంత్రి రామచంద్రారెడ్డి గారు శెలవిస్తూ జాగీర్ దారులకు జమిందారులకు యిచ్చే నష్ట పరిహారం దాదాపు తీరిపోయింది. 10 ఏళ్లల్లో మొత్తం తీరిపోతుంది అని శెలవిచ్చారు. ఈనాడు budget లో రు 1,17,06,000లు వారికోరకు ప్రత్యేకించ బడ్డది, ఇందులో నైజాము నవాబుగారికిచ్చే privey purse కూడ ఉండవచ్చు ప్రజానీకాన్ని ఎముకల్లో మూల లేకుండా పన్నులపేరుతో పీలుస్తూ వారికి యింకెంతకాలం యిస్తారు? ఇదివరకు యిచ్చినది సరిపోయిందని ముందు ముందు ఆపుచేయడానికి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. తెలంగాణా కమిటిలో ప్రభుత్వం ముందు అనేకసార్లు వచ్చింది. తెలంగాణాలో 1953-54 మధ్యన భూస్వాములు అందరు భూములు అమ్ముకున్నారు. ఆ భూములకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి రైతాంగానికి రక్షణ కల్పించాలని అనేకసార్లు చెప్పడం జరిగింది. తీసుకువస్తాము అని చెప్పారుగాని యింతవరకు అమలు పెట్టలేదు. ఆంధ్ర ప్రదేశ్ సీలింగ్ చట్టాన్ని అవకాశంగా ఉపయోగించుకొని అమ్మిన భూములన్నిటికి మరల నోటీసులు యిచ్చి బేదఖలు చేసేటందుకు పూనుకుంటున్నారు.ఇది చాల ముఖ్యమైన విషయం. ఇంతవరకు దీనిమీద ఏమి చర్యతీసుకోలేదు దీనిని ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఇక్కడ పటేల్ పట్వారీలకు వారసత్వ హక్కు ఉన్నది. Hyderabad Government ఉన్నప్పుడు ప్రభుత్వం ఒక చిత్తు బిల్లు pass చేశారు. దానిని అసెంబ్లీలో ప్రకటించారు ఈ ప్రభుత్వం వాటన్నిటిని బుట్టదాఖలు చేసినది. Supreme Court దానిని రద్దు చేసినది. ఇంకా ప్రభుత్వం దానిమీద చర్య తీసుకోకుండా ఉన్నది. తెలంగాణాలో మాలీ పటేల్ గిరి, పోలీసుపటేల్ గిరి, పట్వారీగిరి ఉన్నది. గ్రామానికి ఈనాడు పట్వారీగిరి, పోలీసు పటేల్ గిరి అవసరం, మాలిపటేల్ గిరి అవసరం లేదు. బడ్జెట్ లో 8 లక్షలు 10 లక్షల రూపాయలు వారికి యివ్వడం జరుగుతోంది. ఆపనివల్ల ప్రభుత్వానికి గాని ప్రజలకుగాని ఉపయోగపడేది ఏమిలేదు. మాలిపటేల్ గిరి పూర్తిగాలేకుండా ఆ డబ్బును మరొకరకంగా ఉపయోగించడం మంచిదని మనవిచేస్తున్నాను.తెలంగాణాలో జాగీర్ గ్రామాలు జాగీర్ ఫాయిగా గ్రామాలలో సర్వేపూర్తి కాలేదు. ఖాల్సాగ్రామాలలో తీసుకుంటున్న భూమిశిస్తు చాల ఎక్కువ.రెండు రెట్లు,3 రెట్లు ఉన్నది. అయితే హైదరాబాద్ ప్రభుత్వం 25% తక్కువ చేసి మిగతా డబ్బు వసూలు చేస్తున్నది. చట్ట ప్రకారం దానికి double అన్నప్పుడు ఎకరానికి కుష్కి భూములకు రు. 9,10,12 వరకు పోయే అవకాశం ఉన్నది. దానిని వెంటనే

settlement చేయించి ఈ additional శిస్తు దానికి వర్తింప జేయకుండా ఖాల్సా గ్రామాలతో సమానంగా తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

మద్యపాననిషేధం చాలముఖ్యమైన సమస్య.సిద్ధాంతం ప్రకారం మేము దానిని ముట్టుకోము,అమలు పెడతామని చెపుతున్నారు.ఆంధ్రలో ఉన్న వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని దీనిని రద్దు చేసినట్లయితే దేశానికి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశముంది. ఈ విధంగా విపరీతమైన పన్నులు వేసే పద్ధతి తక్కువై పోతుంది ఇది పాత సంగతే గదా అని భావించవచ్చు పాతసంగతే కావచ్చు ఎంతవరకు ప్రభుత్వం దీనిని అమలులో పెట్టరో అంతవరకు చెప్పవలసే వస్తుంది. ప్రభుత్వం ఎన్నో కమిటీలు వేసినది. ఇది ఏమి లాభంలేదు,దేశానికి నష్టం కలుగు తున్నది. దీనిని రద్దుచేయాలని ప్రభుత్వ కమిటి రిపోర్టులలో, వెల్లడించి నప్పటికీ ప్రభుత్వం పట్టించుకొన్నట్లేమి అగపడడంలేదు. తెలంగాణాలో కూడ 10 మైళ్ల దాకా దీనిని వర్తింపచేయాలని ఆలోచిస్తున్నారు. అది చేయకుండా అక్కడ ఉన్న మద్యపాన నిషేదాన్ని రద్దుచేసి దానిమీద వచ్చే ఆదాయం తీసుకోవడం మంచిదని చెపుతూ నేను ముగిస్తున్నాను.

1-30 P. M. The House then adjoured till Half past Eight of the clock on Friday, the 29th June, 1962.